

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ చట్ట వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారు. నియంతృత్వ పాలనలో రాజ్యాంగబద్ధ సంస్థలన్ని ధ్వంసం అవుతున్నాయి. పౌర హక్కులకు భంగం కలిగిస్తూ చివరకు వాక్ స్వేచ్ఛను హరిస్తున్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వమే శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవిభాగం, మీడియా సంస్థలపై ప్రత్యక్ష, పరోక్ష దాడులకు పాల్పడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు. – నారా చంద్రబాబునాయుడు

## రేపు ఢిల్లీకి చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 27న సతీసమేతంగా ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబు కేసులు వాదిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ఇంట పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆదివారం ఢిల్లీలో సిద్ధార్థ్ లూథ్రా తనయుడి వివాహం జరగనుంది. 27న రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ పెళ్లి రిసెప్షన్ కోసం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా ఈ వివాహ రిసెప్షన్ కు హాజరుకానున్నారు. చంద్రబాబు ఈ నెల 28 వరకు ఢిల్లీలోనే ఉంటారని తెలుస్తోంది.



# బీసీల పట్ల 40 ఏళ్లుగా వైఎస్ కుటుంబం కక్ష

## తెదేపాకు అండగా ఉన్నారని జగన్‌రెడ్డి దమనకాండ

- పేదలైనా బీసీలు చైతన్యవంతులు
- ఒకే నినాదంతో అరాచకాలను అడ్డుకోవాలని అచ్చెన్నాయుడు పిలుపు
- తెదేపా యుగం.. బీసీలకు స్వర్ణయుగమన్న అచ్చెన్నాయుడు
- సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలిచ్చిన తెదేపా
- బీసీ ఓట్ల కోతకు, సంక్షేమ పథకాల రద్దుకు కుల గణన చేపడుతున్న జగన్
- బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి వైనంపై పుస్తకం విడుదల

1982లో స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి వెనుకబడిన తరగతులవారికి (బీసీలు) స్వర్ణ యుగం ప్రారంభ మైందని, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు ఎన్టీఆర్ అమలు చేసిన విధానాలను తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెదేపా ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి అండగా ఉండటంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డివారి పట్ల కక్ష వహించారని, అదే వైఖరితో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీసీలపై గత నాలుగు సంవత్స రాల ఎనిమిది నెలలుగా దమనకాండ కొనసాగిస్తు న్నారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

- మిగతా 2లో..



కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ..

# ప్రజాక్షేత్రంలోకి యువగళం!

**5 కోట్ల ప్రజల ఆశీస్సులతో రేపటి నుండి మళ్లీ జనంలోకి యువనేత!**

**ఎన్ని అవాంతరాలు ఎదురైనా లక్ష్యం దిశగా అడుగు ముందుకే**

రాష్ట్రంలో 5 కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ జనగళమే యువగళంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతోంది. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన, అవినీతి బాగోతాన్ని ఎండ గడుతున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9వ తేదీన కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద యువనేత లోకేష్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు. తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పర్వంపై న్యాయపోరాటం చేస్తూనే యువనేత లోకేష్ జాతీయస్థాయి నేతల మద్దతు కూడగడుతూ జాతీయ మీడియాలో తమ గళాన్ని బలంగా విన్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్న తీరును ఆమె దృష్టికి తెచ్చారు.

- మిగతా 5,6లో..

నేటి ప్రాముఖ్యత

# తెలుసా జగన్‌రెడ్డి?

## నేడు రాజ్యాంగ దినోత్సవం

- ఉన్నత రాజ్యాంగ విలువలు, ఆశయాలను స్మరించుకునే రోజు
- రాష్ట్రంలో అపహాస్యమౌతున్న రాజ్యాంగం
- పౌరుల హక్కులు, ప్రజాస్వామ్యంపై జగన్‌రెడ్డి దాడి

నవంబరు 26.. రాజ్యాంగ దినోత్సవం. ఇదే రోజున 1949లో పవిత్రమైన రాజ్యాంగం ఆమోదించబడిన దినం. రాజ్యాంగ సభ దాదాపు మూడు సంవత్సరాలపాటు సుదీర్ఘంగా చర్చించి స్వతంత్ర భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించింది. అట్టి రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం మన దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, మతాతీత, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా పేర్కొంది. స్వతంత్ర భారతం తన విధి విధానాలను నిర్వహించుకోవటానికి అవసరమైన తాత్విక మూలాలు ఈ పదాల్లో ఇమిడి ఉన్నాయి.



- మిగతా 2లో..

వ్యవస్థలను ఇంకెంత కాలం

## మేనేజ్ చేస్తారు

- తిరిగి జైలుకు వెళ్లేందుకు జగన్ సిద్ధంగా ఉండాలన్న లోకేశ్
- ఖైదీ నెంబర్ 6093 డ్రెస్ ఉతికించి పెట్టుకోవాలంటూ వ్యంగ్యం

2

తెర వెనుక తమ్ముడిని పెట్టి

## జగన్‌రెడ్డి ఇసుక దోపిడీ

మైనింగ్‌తో సంబంధం లేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు ఎలా కట్టబెడతారు: ఆనందబాబు

3

## ప్రతిపక్షాలపై తప్పుడు కేసులే జగన్‌రెడ్డి ఎజెండా: బొండా

- టీడీపీ హయాంలో మద్యంలో ఎలాంటి అక్రమాలు జరగలేదు
- మద్యం ప్రివిలేజ్ ఫీజు రద్దు వల్ల రూ.1300 కోట్లు నష్టం అనేది అబద్ధం

4

# బీసీల పట్ల 40 ఏళ్లుగా వైఎస్ కుటుంబం కక్ష

## తెదేపాకు అండగా ఉన్నారని జగన్‌రెడ్డి దమనకాండ

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌రెడ్డి పాలనలో ఇప్పటిదాక బీసీల పట్ల జరుగుతున్న వివక్ష, దాడులు, అన్యాయాలపై తెలుగుదేశం పార్టీ ప్రచురించిన 20పేజీల పుస్తకాన్ని అచ్చెన్నాయుడు నిన్న పార్టీ కేంద్ర కార్యాలయంలో విడుదల చేసి బీసీల పట్ల ముఖ్యమంత్రి వైఖరిపై ధ్వజమెత్తారు.

**వ్యత్యాసం**

బీసీలను 'నా వారు' అని చెప్పుకునే అర్హత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఏమాత్రం లేదని నొక్కి వక్కాణిస్తూ.. జగన్‌రెడ్డి పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలను వివరించారు. ఇప్పటిదాక బీసీ వర్గాలకు చెందిన 74 మంది హత్యకు గురయ్యారని, 800మంది బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించారని, ఇప్పటిదాకా 3 వేలకు పైగా వెనుకబడిన తరగతులవారిపై దాడులు జరిగాయని అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికసంస్థల్లో బీసీలకు స్వర్గీయ ఎన్టీఆర్ 24శాతం రిజర్వేషన్ కల్పించగా.. దాన్ని చంద్రబాబు మరో 10శాతం పెంచగా బీసీల వ్యతిరేకి అయిన జగన్ రెడ్డి దాన్ని తగ్గించి 16 వేల రాజ్యాంగ పదవులకు బీసీలను దూరం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. చేతి, కుల వృత్తులవారి శ్రేయస్సు కోసం గత ప్రభుత్వ హయాంలో 'ఆదరణ' పథకం కింద రూ.400 కోట్ల విలువ కలిగిన పరికరాలను, పనిముట్లను కొనుగోలు చేసి గోడౌన్లలో నిల్వ చేస్తే వాటిని పంపిణీ చేయటానికి జగన్‌రెడ్డికి మనసు రాకపోవడంతో అవన్నీ తుప్పుపట్టిపోయాయని.. అట్టి వ్యక్తికి నా బీసీలు అని చెప్పుకునే హక్కు ఎలా ఉంటుందని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

రాష్ట్రంలో బీసీలకు కేవలం 36 రెసిడెన్షియల్ పాఠశాలలు మాత్రమే ఉంటే.. 2014-19 కాలంలో ఒక్కో శాసనసభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఒకే ఉత్తర్వుతో అటువంటి 175పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుదని అచ్చెన్నాయుడు తెలిపారు. స్టడీ సర్కిళ్లు, విదేశీ విద్య పథకాల ద్వారా భారీ సంఖ్యలో బీసీ విద్యార్థులకు గత తెదేపా ప్రభుత్వం మేలు చేస్తే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అట్టి ఒక్క మంచి పని కూడా చేయలేదని అచ్చెన్నాయుడు వివరించారు.




గత తెదేపా ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీల స్వయంఉపాధికి భారీగా దోహదం చేస్తే.. జగన్ రెడ్డి మొక్కుబడిగా 54 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి, ఏమాత్రం నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేసి ఈ కార్పొరేషన్ పదవులను కేవలం టోల్ ఫీజులు ఎగ్గొట్టటానికి మాత్రమే ఉపకరించేలా వ్యవహరించారని అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉన్నత పదవులకు బీసీలు పనికిరారా?**

సామాజిక న్యాయం చేశామంటూ నిరంతరం అసత్యాలు పలికే జగన్ రెడ్డి ఉన్నత పదవులకు బీసీలు పనికిరారు అన్నరీతిలో వ్యవహరించారని అచ్చెన్నాయుడు పలు ఉదాహరణలు చూపారు. గత తెదేపా ప్రభుత్వం టీటీడీ బోర్డు ఛైర్మన్ పదవిని బీసీలకు చెందిన యాదవ కులస్థునికి ఇవ్వగా... ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బీసీలను ఆ ప్రతిష్టాత్మకమైన పదవికి ఎందుకు దూరంగా పెట్టారని ఆయన ప్రశ్నించారు. అలాగే విశ్వవిద్యాలయ ఉప కులపతులు, ప్రభుత్వ సలహాదారుల పదవులు కూడా బీసీలకు బహుదూరంగా ఉండిపోయాయని అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తపరిచారు. బీసీలు పేదవారైనా తెలివిగలవారు, సమర్థులని, అయితే ముఖ్యమంత్రి అభిప్రాయం వేరుగా ఉన్నట్లు స్పష్టమౌతోందని ఆయన అన్నారు.

పలువురు బీసీలను మంత్రులుగా చేశామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పదేపదే చెబుతుంటారని.. కానీ వాస్తవంలో వారికి ఎట్టి అధికారాలు లేవని, బీసీల కోసం ముఖ్యమంత్రిని అడిగి పనులు చేయించే పరిస్థితుల్లో ఏమాత్రం లేరని అట్టి పదవుల వలన ప్రయోజనమేంటని అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. అధికారిక సభలు, సమావేశాల్లో కూడా బీసీ మంత్రులను మోకాళ్లపై కూర్చొనేలా వ్యవహరిస్తున్న జగన్ బృందం బీసీలకు ఏమాత్రం గౌరవిస్తుందో తెలుస్తోందని అన్నారు.

**బీసీ కుల గణన**

వెనుకబడిన తరగతుల జనాభా గణన గురించి గత తెలుగుదేశం ప్రభుత్వం తీర్మానాలు చేసిందని గుర్తుచేస్తూ..గత నాలుగేళ్ల ఎనిమిది నెలలుగా ఈ విషయంపై నిద్రావస్థలో ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికల ముందు హడావుడి చేయటంవారికి ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని స్పష్టం చేస్తోందని అచ్చెన్నాయుడు అన్నారు. తమ చెప్పుచేతల్లో ఉండే వాలంటీర్ల ద్వారా బీసీ కుల గణన చేపట్టి వారి ఓట్ల తగ్గింపుకు, సంక్షేమ పథకాలరద్దుకు జగన్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. త్వరలో తెదేపా-జనసేన ప్రభుత్వం ఏర్పాటుచేసి పూర్తి చట్టబద్ధంగా, జనాభా ఆధారంగా పూర్తి ప్రయోజనాలు లభించే విధంగా బీసీ కులగణన చేపడతామని,బీసీల సమగ్రాభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

పేదలైనా చైతన్యవంతులయిన బీసీలు ఒకేబాటపై నడిచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దమనకాండకు చరమగీతం పలకాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

నిన్న జరిగిన పుస్తకం విడుదల కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో మెంబర్లు కొల్లు రవీంద్ర మరియు కొనగళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, డాక్టర్ అరవిందబాబు, గుంటుపల్లి నాగేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

---



### వ్యవస్థలను ఇంకెంత కాలం మేనేజ్ చేస్తారు

- **తిరిగి జైలుకు వెళ్లేందుకు జగన్ సిద్ధంగా ఉండాలన్న లోకేశ్**
- **ఖైదీ నెంబర్ 6093 డ్రెస్ ఉతికించి పెట్టుకోవాలంటూ వ్యంగ్యం**

అమరావతి: వ్యవస్థలను మేనేజ్ చేస్తూ పదేళ్లుగా బెయిల్‌పై బయట ఉండి అధికారం చెలాయిస్తున్న జగన్‌రెడ్డి త్వరలోనే తిరిగి జైలుకు వెళతారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. జైలుకు వెళ్లే సమయం దగ్గర పడింది.. అవినీతి చక్రవర్తి జగన్ తనకు కేటాయించిన ఖైదీ నెంబర్ 6093 డ్రెస్ ఉతికించి పెట్టుకోవాలంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎంపీ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. జగన్‌తో పాటు సీబీఐకి రెండు రోజుల క్రితం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని గుర్తుచేస్తూ లోకేశ్ తాజాగా జగన్‌పై విమర్శలు గుప్పించారు. పదేళ్లుగా వివిధ కేసులను మేనేజ్ చేస్తూ వచ్చారని, దొంగ సొమ్ముతో వ్యవస్థలను ఇంకెంత కాలం మేనేజ్ చేస్తారని ప్రశ్నించారు.

---

# నేటి ప్రాముఖ్యత తెలుసా జగన్‌రెడ్డి?

(మొదటి పేజీ తరువాయి)

**ప్రధాన రాజ్యాంగ సూత్రాలు**

దాదాపు వెయ్యి సంవత్సరాల పరాయి పాలనలో మగ్గి సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు, నిరక్షరాస్యత, పేదరికం,లింగ వివక్ష ఇత్యాది రుగ్మతలతో పీడింపబడుతున్న స్వతంత్ర భారతాన్ని వీలైనంతత్వరగా ఆధునిక దేశంగా రూపొందించేందుకు స్వతంత్రసమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు కన్నకలలకు ప్రతిరూపమే భారత రాజ్యాంగం.

స్పష్టమైన అధికారాలతో శాసన, న్యాయ మరియు పాలనా వ్యవస్థల ఏర్పాటు, ప్రజలకు ప్రాథమిక హక్కులు, నిర్దేశ సూత్రాలు, పౌరుల విధులు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య శాసన అధికారాలు మరియు ఆదాయాల విభజన, దేశ సమగ్రతను కాపాడటానికి అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలు, పాలనా వికేంద్రీకరణ, పాలనా పద్ధతులు, దేశ వైవిధ్య సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు వంటి ప్రధాన విషయాలపై స్పష్టమైన విధి విధానాలను మన రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది.

నేటి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా గమనించాల్సిన విషయాలు..మన రాష్ట్రంలో పౌరుల ప్రాథమిక హక్కులు,ప్రజాస్వామ్య వ్యవస్థ,పరిపాలన స్థితిగతులు.

**పౌరుల ప్రాథమిక హక్కులు**

పలు రకాల దోపిడీ, వివక్ష, అణచివేతలకు తరతరాలుగా గురైన భారత ప్రజానీకం గౌరవప్రదమైన ఆధునిక జీవనం గడిపేందుకు రాజ్యాంగం కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది. వాక్ స్వాతంత్ర్యం, జీవించే హక్కు వీటిలో అత్యంత ప్రధానమైనవి. దారితప్పి నడిచే ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించే హక్కు రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యం కిందకు వస్తుంది. అటువంటి అమూల్యమైన హక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రోజు రోజుకి కనుమరుగైపోతోంది. తన అక్రమ,అరాచక, అప్రజాస్వామిక పోకడలను ప్రశ్నించేవారిని ఇబ్బందులకు గురిచేయటం,వారిపై దాడులు, అక్రమ అరెస్టులతో కూడిన నిర్బంధాలకు గురిచేయటం జగన్ హయాంలో సర్వసాధారణమయ్యాయి. వేలాదిమంది రాజకీయ కార్యకర్తలపై దాడులు, తప్పుడు కేసులు ఇదే కోవలోకి వస్తాయి.

ప్రశ్నించేవారి గొంతు నొక్కి తమ దుష్ట పాలనను కొనసాగించవచ్చని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి భావిస్తున్నారు.రాజకీయ నాయకులు,కార్యకర్తల స్వేచ్ఛను హరించి తమ రాజకీయ పబ్బం గడుపుకోవచ్చంటున్నారు ముఖ్యమంత్రి. ఇది ఎల్లకాలం సాగదని చరిత్ర చెబుతున్నా జగన్‌రెడ్డి గుర్తించటం లేదు.రాష్ట్రంలో ఈవిధంగా వాక్‌స్వాతంత్రానికి భంగం కలిగి అంధకార పరిస్థితి నెలకొంది.

**రాష్ట్రంలో ప్రజాస్వామ్యం**

ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల ద్వారా జరిగే పాలన ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన ఉద్దేశం. దీనికోసం మన రాజ్యంగా కొన్ని స్పష్టమైన విధివిధానాలను రూపొందించింది. నిర్దిష్ట కాలంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, న్యాయబద్ధమైన ఎన్నికలు ప్రధానమైనవి. చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా భారత రాజ్యాంగం ఎట్టి వివక్ష లేకుండా అర్హులైన పౌరులందరికి ఒకేసారి ఓటు హక్కు ప్రసాదించింది. ఈ హక్కు ఎంతో అమూల్యమైనది, పవిత్రమైనది.

గత కొంతకాలంగా రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీలో భారీస్థాయిలో ముఖ్యమంత్రి జగన్ మరియుఅతని అనుచరగణం కనుసన్నల్లో జరుగుతున్న అక్రమాలు ప్రజాస్వామ్య ప్రేమికులను విస్మయానికి, ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లను భారీగా తొలగించటం, తమకు అనుకూలంగా ఓట్లు వేయించేందుకు భారీస్థాయిలో దొంగఓట్లు చేర్పించటం జరుగుతోంది. అక్రమమార్గంలో మరలా అధికారం పొందటానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఈ దారుణానికి నిస్సిగ్గుగా దిగజారారు. ఈ దురాగతం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయటం మాత్రమే.

రాష్ట్రంలో ప్రతిపక్షాలు తమ రాజకీయ కార్యకలాపాలను నిర్వహించకుండా చేసేందుకు అత్యంత దారుణమైన జీవో నెంబర్ 1ను జారీ చేసింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. ప్రతిపక్షాలు ర్యాలీలు, సభలు నిర్వహించుకోకుండా పలు అడ్డంకులు సృష్టిస్తోంది. తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై జగన్‌ప్రభుత్వం వరుస అక్రమ కేసులుపెట్టి ఎన్నికల వరకు జైలులో నిర్బంధించేందుకు కుట్ర పన్నింది. ఇది ప్రజాస్వామానికి తీరని అవమానం.

స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థపై దాడి చేయటానికి కూడా జగన్ బృందం వెనుకాడటంలేదు. తాజాగా.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయటం రాజ్యాంగవిలువలకుపూర్తిగా తిలోదకాలివ్వటమే.

**చట్టవిరుద్ధ పాలన**

సుపరిపాలన కోసం రాజ్యాంగం కొన్ని నిర్దిష్ట సూత్రాలను ప్రతిపాదించింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రాహిత్యం ప్రధానమైనవి. గత నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల పాలనలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ సూత్రాలకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించారు. ప్రభుత్వ జీవోలను గోప్యంగా ఉంచటం, భారీగా చేస్తున్న అప్పులను పూర్తిస్థాయిలో వెల్లడించకపోవటం, భారీస్థాయిలో సహజ వనరుల దోపిడి, మద్యం, ఇసుక విక్రయాల్లో భారీ అవినీతి.. రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. ఇటువంటి చట్ట విరుద్ధ పాలన వలన భారీగా నష్టపోయేది సగటు పౌరుడే. ఇదేదీ జగన్ కు ఏమాత్రం పట్టదు.

**ఎందుకీ రాజ్యాంగ ఉల్లంఘన?**

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని భారీగా అవినీతికి పాల్పడి పలు సీబీఐ కేసుల్లో పీకలవరకు కూరుకుపోయి పది సంవత్సరాలకు పైగా బెయిలుపై ఉంటున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తనను తాను కాపాడుకోవడానికి పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు. అయితే.. అక్రమ మార్గాలు ఆశించిన ఫలితాలు ఇవ్వవన్న వాస్తవాన్ని ఆయన గ్రహించటంలేదు. రాజ్యాంగ విలువలను ఉల్లంఘించి చరిత్ర హీనులైన పలువురి గతం ఆయన స్ఫురణకు రావటంలేదు.

ఎంతో ప్రయాసతో, ఉన్నతాశయాలతో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి.. అరాచకాలు, అక్రమాలు, హత్యలు ఆలవాలంగా జీవించిన తన తాత రాజారెడ్డి పెంచి పోషించిన విలువల మేరకు పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పూర్తిగా నిందార్హుడు. ఇటువంటి నేరస్థుడిని శిక్షించగలిగింది కేవలం ప్రజలు మాత్రమే.

రాజ్యాంగ దినోత్సవమైన నేడైనా.. కొంత సమయం వెచ్చించి రాజ్యాంగ సూత్రాల గొప్పదనాన్ని, నేటి ప్రాముఖ్యతను అవగాహన చేసుకుంటే కొంతలో కొంతైనా ఆయనకు మేలు జరగవచ్చు. కానీ.. సైకో మానసికత కలిగిన అట్టి వ్యక్తి నుంచి అటువంటి ప్రయత్నం ఆశించటం దురాశే అవుతుంది. పోగాలం దాపురించిన వారి నుండి ఇటువంటి మార్పును ఆశించటం అడియాశే. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పలు పాపాలు పండే సమయం అతి త్వరలో రానుంది. రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు అది సుదినం అవుతుంది.

చైతన్యరథం

# తెర వెనుక తమ్ముడిని పెట్టి జగన్‌రెడ్డి ఇసుక దోపిడీ

## మైనింగ్‌తో సంబంధం లేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు ఎలా కట్టబెడతారు: ఆనందబాబు

అమరావతి: తెర వెనుక తన తమ్ముడిని పెట్టి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, మైనింగ్ తో సంబంధం లేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు ఎలా కట్టబెడతారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ... ఇసుక టెండర్లలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. దీనివెనుక ముఖ్యమంత్రి కార్యాలయ(సీఎంవో) ప్రమేయం ఉంది. ఏపీఎండీసీని కాదని కోల్‌కతాలో టెండర్లు నిర్వహించటం ఏంటి? టెండర్‌లో ఏముందో తెలుసుకోవాలంటే రూ.29.5 లక్షలు కట్టాలంట. బిడ్ సెక్యూరిటీ రూ.120 కోట్ల నుంచి రూ. 77 కోట్లకు తగ్గించారు. టెండర్ రిజర్వ్ ధర రూ. 1529 కోట్లకే పరిమితం చేశారు. దీని వెనుక సీఎంవో కుట్ర దాగి ఉందని ఆనందబాబు ఆరోపించారు.



రాష్ట్రంలో ఇసుక తవ్వకాలకు జేపీ వెంచర్స్ కి మే నెలలోనే అగ్రిమెంట్ కాలపరిమితి దాటింది. అయినా నేటికీ ఏ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. కొత్త టెండర్ పిలిచే వరకు జేపీ వెంచర్స్ కి అనుమతులు పొడుగిస్తున్నట్టు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నోటి మాటగా చెప్పారు తప్ప అందుకు ఏమైనా ఆదేశాలిచ్చారా? పొడిగించినట్టు ఆధారాలు ఏవి? అడ్డగోలుగా వైసీపీ నేతలు ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. 110 రీచ్‌లలో అనుమతుంటే 500 పైగా రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. పర్యావరణ అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నారు. రాష్ట్రంలో ఉన్న ఇసుక రీచ్ ల్లో తవ్వకాలు ఆపేయాలని వైసీపీ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) మొట్టికాయలు వేయటం వాస్తవం కాదా? వే బిల్లులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతుంటే కలెక్టర్లు ఏం చేస్తున్నారని ఆనందబాబు ప్రశ్నించారు.

సెంట్రల్ సర్వీస్ లో ఉన్న వెంకటరెడ్డిని డిప్యూటేషన్ పై తీసుకొచ్చి ఏపీఎండీసీ డైరక్టర్ గా నియమించి అక్రమ పద్ధతుల్లో ఇసుక దోపిడీ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుకలో భారీ అక్రమాలు జరుగుతున్నాయి. వందల కోట్ల రూపాయలు వెంకటరెడ్డి లాంటి వాళ్లు దోచుకుంటూ ముఖ్యమంత్రికి వేల కోట్లు పంపిస్తున్నారు. ఉచిత ఇసుక ఇచ్చి సామాన్యులకు న్యాయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే. కానీ జగన్ రెడ్డి ఉచిత ఇసుక రద్దు చేసి 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల్ని రోడ్డున పడేశారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ చేస్తూ చంద్రబాబుపై అక్రమ కేసు పెడతారా? డిప్యుటేషన్ పై వచ్చిన డైరెక్టర్ కి మాజీ ముఖ్యమంత్రి మీద కేసులు పెట్టే అధికారం ఎక్కడిది? గత ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల్ని డిప్యూటేషన్ పై వచ్చిన అధికారి తప్పు పట్టడం ఏంటి? ఆయన ఫిర్యాదు చేస్తే ఆధారాలు లేకుండా సీఐడీ కేసు నమోదు చేయటం విడ్డూరం. మేం అడిగిన ప్రశ్నలకు వెంకటరెడ్డి సమాధానం చెప్పేవరకు వదలిపెట్టం. ఇప్పుడు ఇసుకలో దోచుకుంటున్న వారి నుంచి తిన్నదంతా టీడీపీ అధికారంలోకి రాగానే కక్కిస్తామని ఆనందబాబు హెచ్చరించారు.

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం: 2852.4 కి.మీ.

210వ రోజు సోమవారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం

రాజోలు/పి.గన్నవరం/అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాలు (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా)

ఉదయం

10.19 – రాజోలు నియోజకవర్గం పొదలాడ శుభం గ్రాండ్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం.

11.20 – తాటిపాక సెంటర్‌లో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.

12.35 – పి.గన్నవరం నియోజకవర్గంలోకి ప్రవేశం, నగరంలో గెయిల్ బాధితులతో ముఖాముఖి.

2.00 – మామిడికుదురులో స్థానికులతో సమావేశం.

2.45 – పాశర్లపూడిలో భోజన విరామం.

సాయంత్రం

4.00 – పాశర్లపూడి నుంచి పాదయాత్ర కొనసాగింపు.

4.30 – అప్పనపల్లి సెంటర్ లో స్థానికులతో సమావేశం.

5.30 – అమలాపురం నియోజకవర్గంలో ప్రవేశం, స్థానికులతో మాటామంతీ.

6.30 – బోడసకుర్రులో మత్స్యకారులతో ముఖాముఖీ.

7.30 – పేరూరులో రజక సామాజికవర్గీయులతో భేటీ.

7.45 – పేరూరు శివారు విడిది కేంద్రంలో బస.

# సంగం డెయిరీని దెబ్బతీసే కుట్ర: ధూళిపాళ్ల

- సజ్జల డైరెక్షన్ లోనే అన్ని పన్నాగాలు
- పోలీసులు వైసీపీ ప్రైవేటు సైన్యంగా పనిచేస్తున్నారు
- సంగం డెయిరీకి నష్టం కలిగించేలా వ్యవహరించిన పోలీసులపై చట్టపరంగా సివిల్, క్రిమినల్ కేసులు
- అమూల్ కోసమే సంగం డెయిరీ వ్యాపారాన్ని దెబ్బ తీసేందుకు ముఖ్యమంత్రి జగన్ కుయుక్తులు
- ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు.. చట్ట ప్రకారం ఎదుర్కొంటాం

గుంటూరు: పోలీసులు వైసీపీ ప్రైవేటు సైన్యంగా పనిచేస్తున్నారని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. ముఖ్యమంత్రి కార్యాలయం వేదికగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి డైరెక్షన్‌లో సంగం డెయిరీ ప్రతిష్టను దెబ్బతీసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. గుంటూరులో శనివారం నరేంద్ర విలేకరులతో మాట్లాడుతూ రైతుల చేత, రైతుల కొరకు, రైతుల భాగస్వామ్యంతో నడిచే సంస్థ సంగం డెయిరీ అన్నారు. అలాంటి సంగం డెయిరీ పాడి రైతుల ఆత్మ గౌరవానికి ప్రతీక. జగన్ ముఖ్యమంత్రి అయిననాటి నుండి ఈ రోజు వరకు రాక్షస ప్రభుత్వంతో యుద్ధం చేస్తున్నాం. సూట్ కేసు కంపెనీల్లా, అవినీతిలో పుట్టిన సాక్షిలా సంగం డెయిరీ ఉంటుందని జగన్ భావిస్తున్నాడు. సంగం డెయిరీ పుట్టుక పాడి రైతుల ఆత్మగౌరవం నుండి వచ్చిందన్న విషయం గుర్తించాలి. నాలుగున్నర సంవత్సరాల కాలంలో సంగం డెయిరీ వ్యాపారాన్ని దెబ్బతీయాలని ఎక్కడో గుజరాత్ రాష్ట్రం నుండి అమూల్ ను తీసుకువచ్చి ఈ ప్రభుత్వం 3వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజల సొమ్మును అమూల్ కోసం ఖర్చు పెడుతోంది. అయినా సంగం డెయిరీ తట్టుకుని నిలబడింది. అది సహించలేని ప్రభుత్వం సంగం డెయిరీపై, పాలక వర్గంపై తప్పుడు కేసులు పెట్టింది. సంబంధంలేని ఏసీబీని ప్రయోగించి నెలరోజులు డెయిరీలో సోదాలు చేశారు. అక్రమంగా అరెస్ట్ లు చేసినప్పటికీ సంగం డెయిరీ ఎక్కడా వెనక్కి తగ్గలేదన్న విషయం గుర్తుంచుకోవాలని నరేంద్ర అన్నారు.

దీంతో మళ్ళీ తప్పుడు కేసులు పెట్టే కుట్రకు తెరలేపారు. కేసుతో సంబంధం లేకుండానే ఛైర్మన్ గా ఉన్న నన్ను, సీనియర్ జీఎం గా ఉన్న ప్రసాద్‌ని, సంగం డెయిరీలో పనిచేస్తున్న ఉద్యోగులను, కాంట్రాక్టర్లను ఉద్దేశపూర్వకంగా అక్రమంగా అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. సంగం డెయిరీ ప్రతిష్టను దెబ్బతీయాలన్న లక్ష్యంలో భాగంగానే కుట్ర చేస్తున్నారు. సంగం డెయిరీ అనేది ఒక వ్యవస్థ. రోజుకు 2 లక్షల మంది పాల రైతులు, వందల సొసైటీలు ద్వారా పాలు సేకరిస్తున్నాం. పాడి రైతులను గౌరవించే సంస్థ సంగం డెయిరీ. పాడి రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. పాడి రైతుల ముసుగులో సంగం డెయిరీ ముందు విధ్వంసం చేసేందుకు కొంత మంది పక్కజిల్లా నుండి వస్తే వారికి ఎవరు వత్తాసు పలికారో స్పష్టంగా కనిపిస్తోందని నరేంద్ర అన్నారు.

ఈ నెల 15వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నుండి కొందరు వస్తున్నారని సాక్షి ఛానల్ ప్రతినిధులకు ముందుగానే ఎలా తెలిసింది. అక్కడ నుండి బయలుదేరిన వెంటనే సాక్షి ప్రతినిదులకు ఫోన్ చేసి ముందుగానే చెప్పారు. దీనిని బట్టి చూస్తే సీఎం కార్యాలయం డైరెక్షన్ లోనే ముందస్తు వ్యూహంలో భాగంగానే ఇదంతా జరిగిందని స్పష్టమౌతోంది. ఒక వేళ మాట్లాడటానికి వస్తే నలుగురు వస్తారా, నలభైమంది కిరాయి మూకలను వెంటేసుకు వస్తారా అంటూ నరేంద్ర ప్రశ్నించారు. వచ్చిన నలభైమందిలో ఒక్కరు కూడా డెయిరీకి పాలుపోసే రైతు లేడన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం వేదికగా, సజ్జల డైరెక్షన్ లో కిరాయి మనుషులతో డెయిరీ ముందు గొడవ చేయాలన్న దురుద్దేశం ఇందులో కనిపిస్తోంది. కొంత మంది ఉద్ధేశ పూర్వకంగా రైతులు వస్తే సంగం డెయిరీ ప్రతినిధులు దాడి చేశారని దుష్ప్రచారం చేస్తున్నారు. ఏ దురుద్దేశం లేకపోతే 5 కారుల్లో నలభైమంది ఎందుకు వచ్చారని నరేంద్ర నిలదీశారు. ప్లకార్డులతోపాటు, రైతుల ముసుగులో దాడిచేసేందుకు ఇనుప రాడ్లు కూడా తీసుకుని వచ్చినా పోలీసులు వాటిని బహిర్గతం చేయలేదన్నారు. సంగం డెయిరీ ముందు ఎలాంటి సంఘటనలు జరగకపోయిన తమపై కేసులు ఎలా పెడతారని నరేంద్ర ప్రశ్నించారు. వారు తెచ్చిన ప్లకార్డులు ఎందుకు చూపించలేదని పోలీసులను నిలదీశారు. మాకున్న సమాచారం మేరకు.. పథకం ప్రకారం డెయిరీపై దాడి చేయాలన్న ఉద్దేశంతోనే వారు వచ్చారు. ఇంత జరిగినా పోలీసులు వారిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. పాడి రైతుల మీద సంగం డెయిరీ దాడి చేయటం అన్నది జరగదన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తిని చేబ్రోలు పోలీసులు ఇంటి అల్లుడిని చూసినట్లు ఎస్కార్ట్ ఇచ్చి



మరీ రాచమర్యాదలు చేస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారు టీడీపీ వారైతే వైసీపీ ఎమ్మెల్యేను వారు ఎందుకు కలిశారని ప్రశ్నించారు. సంగం డెయిరీలో రాజకీయాలు ఉండవు. పాడి రైతులంతా మాకు సమానమే. రైతుల ముసుగులో కిరాయి మూకలు సంగం డెయిరీలో విధ్వంసం సృష్టించాలనే ప్రయత్నం చేశారు. మేం లేకపోయినా మా పేర్లు కేసులో పెట్టాలంటూ సజ్జల అదేశాల మేరకు ఐజీని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, కలిసిన మాట వాస్తవమా..కాదా అని నరేంద్ర ప్రశ్నించారు. ద్వారకామాయి డెయిరీతో జరిగిన అగ్రిమెంట్ లో ప్రస్తుతం ఫిర్యాదుదారుగా ఉన్న రాము లేడని కోర్టులో కూడా స్పష్టం చేశామన్నారు.

సంగం డెయిరీ లో ధర నిర్ణయించినా, బోనస్ ఇచ్చినా విధాన పరమైన నిర్ణయాలతో నడుస్తుంది. సంగం డెయిరీకి వ్యక్తులతో అగ్రిమెంట్లు ఉండబోవనన్నారు. అగ్రిమెంట్లు విషయంపై అక్కడున్న పోలీసు అధికారులకు వివరించామన్నారు. చెల్లించాల్సిన దాని ప్రకారం సంగం డెయిరీ చెల్లిస్తుంది తప్ప వాళ్ళ ఇష్ట ప్రకారం చెల్లించదని పోలీసులకు అప్పుడే స్పష్టం చేశామన్నారు.

ఇది ఒక ఆర్థిక పరమైన సమస్య అని, చట్టపరంగా పరిష్కరించుకోవాలని సంగం డెయిరీ తో అగ్రిమెంట్ చేసుకుని ఉంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని కోర్టు సూచించింది. అలా కాకుండా ప్రభుత్వ సహకారంతో కుట్ర ప్రకారం సంగం డెయిరీ పై దాడి చేయాలని వచ్చారు. పోలీసు వెబ్ సైట్ లో ఎఫ్ఐఆర్ , కోర్టుకు ఇచ్చిన ఎఫ్ఐఆర్ లో తేడాలు ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఒత్తిడి మేరకు తనతోపాటు, డెయిరీ అసిస్టెంట్ మేనేజర్ పేర్లను 14, 15వ ముద్దాయిలుగా చేర్చారన్నారు. సీఎం కార్యాలయం వేదికగా కుట్ర జరగకపోతే ఇదెలా సాధ్యమవుతుందన్నారు.

సీసీ టీవీ ఫుటేజ్ గురించి పోలీసులు పెద్ద సీన్ క్రియేట్ చేశారు. సీసీ టీవీ ఫుటేజ్ ను కోర్టులో అందజేశాం. డెయిరీ ముందు ఎలాంటి సంఘటన జరగలేదని దీంతో స్పష్టమైంది. ఈ నెల 24వ తేదీన సంగం డెయిరీ వద్ద నానా హంగామా చేసి పాలవాహనాలను డెయిరీలోకి రాకుండా అడ్డుకుని పోలీసులు నష్టం కలిగించారు. పోలీసులు చట్టానికి జవాబుదారీగా కాకుండా వైకాపా నేతలకు ఊడిగం చేయలన్న దృక్పథంతో ఉన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదన్నారు. సంగం డెయిరీ ప్రతిష్టను దెబ్బతీయాలన్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు.

ప్రజల తరుపున పోరాడేవారు, గొంతు వినిపించే వారు, టీడీపీ తరుపున క్రియాశీలకంగా పనిచేసేవారిని టార్గెట్‌గా చేసుకునే ఈ కేసులు పెట్టారు. పాడి రైతుల ముసుగులో సంగం డెయిరీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాన్ని చట్టపరంగా ఎదుర్కొంటాం. దీనిపై సివిల్, క్రిమినల్ కేసులు వేస్తాం. డైరీలోకి పాలు రాకుండా, బయటకు పాలు వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు చేపడతాం. సంగం డెయిరీ ప్రతిష్టను దెబ్బతీయలనుకునే ఎవరిపైనైనా చట్టపరమైన చర్యలు చేపడతామని నరేంద్ర స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సంగం డెయిరీ డైరెక్టర్లు కంచర్ల శివరామయ్య, వలివేటి ధర్మారావు, గొల్లపూడి శ్రీనివాసరావు, బొర్రు రామారావు, కట్టా జగన్మోహన్‌రావు, పులుకూరి శ్రీనివాసరావు, శేషకుమారి, మరీదు వెంకటేశ్వరరావు, దేవిరెడ్డి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై తప్పుడు కేసులే జగన్‌రెడ్డి ఎజెండా: బొండా

## టీడీపీ హయాంలో మద్యం విధానంలో ఎలాంటి అక్రమాలు జరగలేదు

**ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో తప్పు జరిగితే అధికారులను వదిలేసి సీఎంపై కేసు ఎలా పెడతారు?**

అమరావతి: సీఎం జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల నుంచి అభివృద్ధి, సంక్షేమం గాలికొదిలేసి, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరావు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....టీడీపీ హయాంలో అమలు జరిగిన మద్యం పాలసీపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. కోర్టులు ఎన్ని సార్లు చివాట్లు పెట్టినా సిగ్గులేకుండా అక్రమ కేసులు పెడుతూనే ఉన్నారు. మద్యం దుకాణాలకు ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయటం వలన ప్రభుత్వానికి రూ. 1300 కోట్లు నష్టం వచ్చిందని విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, జే గ్యాంగ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. 2015- 16 సంవత్సరానికి సంబంధించి మద్యం పాలసీని రూపొందించేటపుడు మూడు సార్లు క్యాబినెట్ మీటింగులు నిర్వహించి క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతే పాలసీని రూపొందించారు. 2015-16 సంవత్సరానికి మద్యం విధానంపై నిర్ణయం కోసం అప్పటి కమిషనర్ శ్రీనరేష్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ కల్లం కలిసి ప్రభుత్వానికి నోట్ పంపించారు. అందులో వారు చెప్పిన విషయాలు 1. తెలంగాణలో షాపుల సంఖ్యను పెంచుతున్నారు. 10వేల జనాభాకు ఒక షాపు పెడుతున్నారు. 2. ఆ రాష్ట్రంలో మద్యం ధరలను క్వార్టర్ రూ.30 నుండి రూ.40 వరకు తగ్గించారు. 3. గత మూడు సంవత్సరాలుగా వినియోగం తగ్గుముఖంలో ఉంది. 4. ఆంధ్రప్రదేశ్‌కు 6 పొరుగు రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణా జరిగే అవకాశం ఉంది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని పాలసీ నిర్ణయం చేయవలసినదిగా వారు సూచించారు. మద్యం విధానంపై కేబినెట్ మూడు సమావేశాల్లో (22.05.2015, 01.06.2015, 08.06.2015) చర్చించింది. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నాలుగో సమావేశం (17.06.2015) లో విధివిధానాలను రూపొందించారు. ప్రస్తుతం డెప్యుటేషన్‌లో హోదాకు మించిన ఉద్యోగాన్ని చేస్తున్న వాసుదేవ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదులో కేబినెట్లో చర్చించకుండా మద్యం షాపులకు ప్రివిలేజ్ ఫీజును రద్దు చేశారని ఆరోపించారు. వాసుదేవ రెడ్డి స్థాయికి కేబినెట్ సమావేశాల మీద ఎనిమిది సంవత్సరాల తర్వాత ఫిర్యాదు చేయటం ఏమిటనేది ప్రజలు గమనించాలి. ఆయన పేర్కొన్న విధంగానే కేబినెట్ తీర్మానంలో స్థూల విషయాలను మాత్రమే ప్రస్తావించారు. షాపులను ఫిక్స్‌డ్ ఫీజు విధానంలో, లాటరీ పద్ధతిలో కేటాయించాలని, పొరుగు రాష్ట్రాల నుండి మద్యం రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యాన్ని అరికట్టాలని విధాన నిర్ణయాలపై చర్చించారు. ఈ కేబినెట్ తీర్మానంపై అప్పటి ప్రధాన కార్యదర్శి 2015, జూన్ 22వ తేదీన సంతకం చేశారు. విశేషం ఏమిటంటే అదే రోజు ఎక్సైజ్ శాఖ కార్యదర్శిగా ఉన్న అజేయ కల్లం రెడ్డి తానే సంతకం చేసి జీవో నెం.216 (22.06.2015), జీవో నెం.217 (22.06.2015)లను విడుదల చేశారు. ఈ జీవోల ద్వారా ఆయన ఎక్సైజ్ రూల్స్ కు సవరణలు చేసి అనేక నిర్ణయాలను ప్రకటించారు. అందులో ముఖ్యమైనవి.. షాపులకు సంబంధించి అప్పటి వరకు అమలులో ఉన్న ప్రివిలేజ్ ఫీజు విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ఆదేశాలిచ్చారు. ప్రివిలేజ్ ఫీజు విధానం అమల్లో ఉన్నప్పుడు ఏదైనా ఒక షాపు నిర్దేశించిన లైసెన్సు ఫీజుపై ఆరు రెట్లకు మించి వ్యాపారం చేస్తే అదనపు అమ్మకాలపై 8 శాతం పన్ను, వ్యాట్ చెల్లించాలి. దీంతో కొన్ని షాపుల వారు ఎం.ఆర్.పిని మించి అమ్మడం, వేరే షాపుల పేరు మీద ఆర్డరు పెట్టి ఇక్కడ అమ్ముకోవడం లాంటి అవకతవకలకు పాల్పడేవారు. ఈ అక్రమాలను అరికట్టడం కోసమే ప్రివిలేజ్ ఫీజు విధానాన్ని రద్దు చేశారు. ఈ జీవోలపై అప్పటి మంత్రి కొల్లు రవీంద్ర గానీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు గానీ సంతకమే చేయలేదు. కేవలం ముఖ్యకార్యదర్శి అజేయ కల్లం మాత్రమే నిర్ణయం తీసుకుని ఆ జీవోను విడుదల చేశారు. కానీ చంద్రబాబు, కొల్లు రవీంద్ర దానిపై సంతకాలు చేశారని విజయసాయిరెడ్డి, సజ్జల మాట్లాడటం సిగ్గుచేటు. నాడు అజేయ కల్లం ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానిపై సంతకాలు చేశారు. విధాన పరమైన నిర్ణయాలను తప్పు పడుతూ అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని బొండా మండిపడ్డారు.

తర్వాత బార్ పాలసీని నిర్ణయించడం కోసం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ కల్లంకి కొన్ని



సూచనలు చేస్తూ అప్పటి కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా నోట్ పంపించారు. దానిపై ఇప్పటికే ఈ విషయాలను మంత్రి, ముఖ్యమంత్రితో చర్చించానని, కేవలం లాంఛనంగా మాత్రమే వారి సంతకాలకు పంపుతున్నానని ఆ ఫైలుపై అజేయ కల్లం స్పష్టంగా రాశారు. ఆ తర్వాత ఆ ఫైలుపై అజేయ కల్లాం సూచించిన విధంగా మంత్రి, ముఖ్యమంత్రి సంతకాలు చేశారు. వాసుదేవ రెడ్డికి ఇందులో ఏదో కుంభకోణం ఉందని అర్ధమైపోయిందట. ఆయన దీనిపై సీఐడీకి ఫిర్యాదు చేయడం, వారు షరామామూలుగా కేసు నమోదు చేసి భయంకరమైన వాదనలు చేయడం హాస్యాస్పదమని బొండా విమర్శించారు.

### రాజకీయ ప్రయోజనాల కోసం హైకోర్టు వరకు వ్యాజ్యాలు

ప్రివిలేజ్ ఫీజు రద్దు వల్ల రూ.1299 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వచ్చిందన్నది పచ్చి అబద్ధం. ఈ కేసు సందర్భంగా సీఐడీ వారే స్వయంగా ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన ఒక పత్రాన్ని మీడియాకు విడుదల చేస్తున్నాం. దీని ప్రకారం ప్రివిలేజ్ ఫీజు రద్దు వలన 9 నెలలకు గాను వాటిల్లిన నష్టం కేవలం రూ.11.32 కోట్లు. అంటే సుమారుగా సంవత్సరానికి రూ.15 కోట్లు. అదే సమయంలో నాన్ రిఫండబుల్ దరఖాస్తు ఫీజును రూ.5000 నుండి రూ.2 లక్షలకు పెంచటం వల్ల వచ్చిన ఆదాయం రూ.40 కోట్లు. ఇది ఎందుకు సీఐడీకి కనిపించటం లేదు? ఒక విధాన నిర్ణయానికి వక్రభాష్యం చెప్పడమంటే ఇలానే ఉంటుంది. ఈ విషయాన్ని 2016 కాగ్ నివేదికలో ప్రస్తావించి ప్రివిలేజ్ ఫీజు రద్దు వలన మద్యం అమ్మకాలు బాగా పెరిగాయని, అక్రమ మద్యం, పొరుగు రాష్ట్రాల నుండి మద్యం రవాణా అరికట్టబడ్డాయని, ఈ చర్య సమర్ధనీయమని పేర్కొన్నారు. కానీ, 2014-15 నుండి 2018-19 వరకు ఐదు సంవత్సరాల లెక్కలు ఆడిట్ చేస్తున్నప్పుడు డ్రాఫ్ట్ రిపోర్టులో ప్రివిలేజ్ ఫీజు గురించి ప్రస్తావించి, ప్రివిలేజ్ ఫీజును అన్ని షాపుల నుండి వసూల్ చేస్తే రూ.1299 కోట్లు వచ్చి ఉండేదని కాగ్ వారు తప్పుగా వ్యాఖ్యానించారు. ఇది కేవలం డ్రాఫ్ట్ నివేదిక మాత్రమే. అదే అధికారులు దీనిని మళ్లీ పరిశీలించి తుది నివేదికలో ఈ విషయాన్ని పూర్తిగా తొలగించారు. ఆడిట్‌లో సంతృప్తి చెందిన తర్వాత విషయాన్ని తొలగించడం అనేది సాధారణమైన విషయం. ఈ డ్రాఫ్ట్ నివేదికలోని అంశాన్ని పట్టుకుని ప్రజల సొమ్ముతో రాజకీయ ప్రయోజనాల కోసం హైకోర్టు వరకు వ్యాజ్యాలను నడుపుతున్నారని బొండా తప్పుబట్టారు.

### భవిష్యత్‌లో మూల్యం చెల్లించక తప్పదు

మంత్రి, ముఖ్యమంత్రి సంతకం లేకుండా జీవోలు విడుదల చేసి షాపులపై ప్రివిలేజ్ ఫీజు రద్దు చేసిన అజేయ కల్లాంపై కేసు నమోదు చేసి రూ.1299 కోట్లు ఆయన నుండి వసూలు చేస్తారా అనే విషయంలో సీఐడీ సమాధానం చెప్పాల్సి ఉంది. లేదా అది తప్పుడు అంచనా అని అజేయ కల్లం తన అధికారాల మేరకు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఆ నిర్ణయం తీసుకున్నారని భావించి వాసుదేవ రెడ్డిపై చర్యలు తీసుకుని, తప్పుడు కేసులు పెట్టినందుకు అరెస్టు చేస్తారా అని ప్రభుత్వానికి సవాల్ చేస్తున్నాం. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టిన అధికారులు, వారికి ఆదేశాలిచ్చిన వారు భవిష్యత్ లో మూల్యం చెల్లించక తప్పదు. నేడు జగన్ రెడ్డి నాసికరం మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. టీడీపీ హయాం కంటే నేడు 400 శాతం రేట్లు పెంచి నాసిరకం మద్యం అమ్ముతున్నారు. మద్యం షాపుల్లో ఎక్కడా డిజిటల్ చెల్లింపులు లేవు. ఈ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్ కి వెళ్తోంది. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో మద్యంలో రూ. లక్ష కోట్లు దోచేశారని, టీడీపీ హయాంలో మద్యంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొన్ని పత్రాలను మీడియాకు విడుదల చేశారు.

---

ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద బాధితులకు

## టీడీపీ ఆర్థిక సాయం

**- అచ్చెన్నాయుడు వెల్లడి**

- **బోట్లు కోల్పోయిన వారికి రూ.లక్ష చొప్పున సాయం**
- **పాక్షికంగా పాడైన బోటుకు రూ.50 వేలు**
- **బోటు కలాశీలకు రూ.5 వేల చొప్పున సాయం**



అమరావతి: విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్ లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సాయం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు పూర్తిగా బోట్లు కోల్పోయిన వారికి రూ.లక్ష చొప్పున అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా పాక్షికంగా బోట్లు పాడైపోయిన వారికి రూ.50 వేలు, బోటు కలాశీలకు రూ.5 వేల చొప్పున పార్టీ ఆర్థికసాయం అందించనుంది. ఫిషింగ్ హార్బర్ లో బోట్లు కోల్పోయిన బాధితులను పూర్తిగా ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. చేసే సాయానికి కూడా అంతశాతం..ఇంతశాతం అంటూ అంటూ కొర్రీలు విధించింది. బాధితులకు బాసటగా నిలబడేందుకే ఆర్థిక సాయం అందించేందుకు టీడీపీ ముందుకు వచ్చింది. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధితులకు కొత్తబోట్లు అందించడంతో పాటు అన్ని విధాలా ఆదుకుంటామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

---

## ఇంకెన్నాళ్లీ మాయ మాటలు జగన్ రెడ్డి?

**సామాజిక న్యాయం పేరుతో బీసీల గొంతు కోస్తున్నారు**

**చంద్రబాబు సొంత కాళ్లపై నిలబెడితే.. జగన్ రెడ్డి బిచ్చగాళ్లుగా మారుస్తున్నాడు**

**శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): చంద్రబాబు సొంత కాళ్లపై నిలబెట్టే సంక్షేమ పథకాలు అమలు చేస్తే, జగన్ రెడ్డి కాళ్లు విరిచి కట్టుకట్టి తనను మించిన మంచోడు లేడు అన్నట్లు వ్యవహరిస్తున్నాడని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు అన్నారు. ఈ మేరకు శ్రీకాకుళంలో ఎంపీ కార్యాలయంలో 'బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి' పుస్తకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి , బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర, నగరాలు సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ మరుపిల్ల తిరుమలేశ్, నగరాలు నాయకుడు మజ్జి సింహాద్రి నాయుడు ఇతర బీసీ నేతలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

### ప్రశ్నిస్తే అక్రమ కేసులు: పురందేశ్వరి

అనకాపల్లి: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. అనకాపల్లి జిల్లాలో పురందేశ్వరి శనివారం మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం 100 మండలాలనే కరువు ప్రాంతాలుగా గుర్తించడం అన్యాయం. మిగిలిన కరువు మండలాలపై కనీసం మంత్రివర్గ సమావేశం కూడా నిర్వహించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజావేదిక కూల్చడంతో ప్రారంభించి.. గుళ్ళు, గోపురాలు, మూల విగ్రహాలు కూలదీసి పరిపాలన సాగిస్తున్నారు.

విశాఖకు రైల్వే జోన్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు స్థలాన్ని కేటాయించకపోవడం దారుణం. రాష్ట్రంలోని నిరుపేదల కోసం 25 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే ఇప్పటివరకు 20 శాతం పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రంలో విధ్వంసకర పాలన నడుస్తోంది. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ విధి విధానాలు అవినీతిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పటం మానేసి నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ నాయకుల ఆరోపణలు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని పురందేశ్వరి పేర్కొన్నారు.

# కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ ప్రజాక్షేత్రంలోకి యువగళం!



(మొదటి పేజీ తరువాయి)

అధినేతను అక్రమంగా నిర్బంధించి రాబోయే ఎన్నికల్లో లబ్ధిపొందాలనుకున్న జగన్ అండ్ కో కుట్రలను పటాపంచలు చేస్తూ న్యాయదేవత ఆశీస్సులతో చంద్రన్న త్వరలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారు. తాజా పరిణామాలను పార్టీ పెద్దలతో చర్చించిన యువనేత లోకేష్... అన్ని అడ్డంకులను అధిగమించి ఈ నెల 27వ తేదీ నుంచి గతంలో పాదయాత్ర నిలుపుదల చేసిన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి యువగళాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఉమ్మడి తూర్పుగోదావరిలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కొనసాగనున్న యువగళం పాదయాత్ర... తుని మీదుగా ఉమ్మడి విశాఖ జిల్లాలోకి ప్రవేశించనుంది.

కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి ఈ ఏడాది జనవరి 27వ తేదీన ప్రారంభమైన యువగళం 209 రోజులపాటు అప్రతిహతంగా కొనసాగి... 2852.4 కి.మీ.ల మేర పూర్తయింది. ఇప్పటి వరకు 9 ఉమ్మడి జిల్లాల్లో 84 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర కొనసాగింది. అనివార్యమైన సందర్భాల్లో మినహా యువగళం పాదయాత్రకు ఏనాడు విరామం ప్రకటించలేదు. అధికార పార్టీ వైఫల్యాలు, అవినీతిని యువనేత లోకేష్ మాటల తూటాలతో ప్రజాక్షేత్రంలో ఎండగట్టిన తీరు వైసీపీ నేతలకు కంటిమీద కునుకులేకుండా చేసింది. 209 రోజులపాటు సాగిన పాదయాత్రలో యువనేత లోకేష్ కు 4 వేలకు పైగా వినతిపత్రాలు అందగా, లక్షలాది ప్రజలు నేరుగా కలుసుకొని తమ సమస్యలు చెప్పుకున్నారు. యువగళం పాదయాత్రలో కోటిమంది ప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు.

చిత్తూరు జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లా వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినప్పటికీ ఉక్కుసంకల్పంతో సాగుతున్న యువగళం జైత్రయాత్రను అడ్డుకోవడం వారి తరం కాలేదు. దారి పొడవునా జనం యువనేతకు నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి తెల్లవారుజాము 3.30 వరకు యువనేత కోసం రోడ్లపై ఎదురుచూడటం ఆయనపై నెలకొన్న అభిమానం, నమ్మకానికి అద్దం పట్టింది. అన్నివర్గాల ప్రజలు యువనేతను కలుస్తున్నప్పటికీ ప్రత్యేకించి యువత, మహిళల్లో లోకేష్ సినీనటులను మించి స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. యువనేతతో ఫోటోలు దిగేందుకు ప్రతి రోజూ ఉదయం 8గంటలకే 2వేలమంది వరకు అభిమానులు క్యాంప్ సైట్ల వద్ద క్యూకట్టడమే ఇందుకు నిదర్శనం.

యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు పుట్టాయి. లోకేష్ పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణంగా విజయం సాధించింది. యువగళం పాదయాత్ర రాయలసీమలో చరిత్ర సృష్టించింది. గతంలో మరే నాయకుడు చేయని విధంగా రాయలసీమలో 124 రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకర్గాల మీదుగా 1587 కి.మీ. పాదయాత్ర చేసి రికార్డు సృష్టించారు.

### యువగళం గొంతునొక్కేందుకు విఫలయత్నాలు!

యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. భీమవరం, ఉంగుటూరు, గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో వైసీపీ ముష్కరమూకలు, పోలీసులు కలిసి పసుపు సైనికులను రెచ్చగొట్టి తిరిగే వారిపైనే తప్పుడు కేసులు బనాయించారు. 40 మంది యువగళం వాలంటీర్లను నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి రాజమండ్రి జైలుకు పంపారు. గన్నవరం నియోజకవర్గంలో విదేశాల్లో ఉన్నవారితో సహా 46 మంది కీలక నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం అధికార పార్టీలో నెలకొన్న భయానికి అద్దం పడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం మొదలు నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తన గళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్లపల్లె నియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తంగా 25 పోలీసు కేసులు నమోదయ్యాయి. ఇందులో యువనేత లోకేష్ పై 3 కేసులు నమోదు చేశారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు. ఎంతలా వేధించినా, ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా క్రమశిక్షణకు మారుపేరైన లోకేష్ నేతృత్వంలో యువగళం బృందాలు మొక్కవోని పట్టుదలతో ముందుకు సాగాయి. యువగళాన్ని స్వాగతిస్తూ గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు చించడం, రాళ్లు రువ్వడం, పసుపు సైనికులు తిరగబడితే పారిపోవడం వైసీపీ పేటీఎం బ్యాచ్ కి అలవాటుగా మారింది.

### పదునైన ప్రసంగాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకచోట బహిరంగసభ నిర్వహించి మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర సాగిన 84 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 66 చోట్ల యువనేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేశారు. ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేసి అధికార పార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏం చేస్తామనేది స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. మరోవైపు లోకేష్ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పలేని వైసీపీ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత విమర్శలతో ఎదురుదాడికి దిగారు.

### ముఖాముఖి సమావేశాలతో లోతైన అధ్యయనం

పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో ప్రతి నియోజకవర్గంలో వివిధ వర్గాలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యలపై యువనేత లోకేష్ లోతైన అధ్యయనం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆయావర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారంలోకి వచ్చాక తాము ఏం చేయబోతున్నారో స్పష్టం చేస్తున్నారు. రైతులు, యువత, మహిళలు, ముస్లింలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, వ్యాపారులు, ఐటీ ప్రొఫెషనల్స్, భవన నిర్మాణకార్మికులు, న్యాయవాదులు, రవాణారంగ ప్రతినిధులు తదితర వర్గాలతో యువనేత సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా జగన్ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో వివిధ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విషయాన్ని గమనించిన లోకేష్... అధికారంలోకి వచ్చిన వెంటనే వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో జాబ్ నోటిఫికేషన్, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, పరిశ్రమల ఏర్పాటుద్వారా యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీలతో యువతకు భరోసా ఇస్తున్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్లు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా మొబైల్ ఫోన్లకే శాశ్వత కులధృవీకరణ పత్రాలు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం తరహాలో బీసీల రక్షణకు ఒక చట్టం, ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్, వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు, చేనేతలు, రజక వృత్తి పనివారికి ఉచిత విద్యుత్ వంటి హామీలపై ఆయా వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

### ఆకట్టుకున్న ప్రత్యేక కార్యక్రమాలు

యువగళం సందర్భంగా ప్రతిజిల్లాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు అనూహ్యస్పందన లభించింది. ఇప్పటివరకు మరే ఇతర జిల్లాల్లో లేనివిధంగా గుంటూరు జిల్లాలో 3 చోట్ల యువనేత లోకేష్ ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొత్తం ఇప్పటివరకు నిర్వహించిన 11 ప్రత్యేక కార్యక్రమాలకు ప్రజలనుంచి పెద్దఎత్తున స్పందన లభించింది.

- యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకున్న సందర్భంగా 31-8-2023న పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెంలో యువనేత లోకేష్ గిరిజనులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి మూడేళ్లలో ప్రతి గిరిజన తాండాకు సురక్షితమైన తాగునీరు అందించడంతోపాటు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక రాయితీలు ఇచ్చి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని తెలిపారు.
- హలో లోకేష్ పేరుతో 16-8-2023న మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంలో యువతతో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున యువతీయువకులు హాజరై భవిష్యత్తుపై తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తాయని, మొదటి వందరోజుల్లోనే విశాఖకు ఐటీ పరిశ్రమలు తెస్తామని యువనేత చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాబట్టేందుకు తమ వద్ద చంద్రబాబు అనే బ్రాండ్ ఉందని అన్నారు.
- పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరులో 10-8-2023న వైసీపీ బాధితులతో సమావేశమై వారికి భరోసా ఇచ్చారు. జిల్లా నలుమూలల నుంచి వందలాది బాధితులు ఈ సమావేశానికి హాజరై యువనేతకు తమ కష్టాలు చెప్పుకున్నారు. కేసులకు కార్యకర్తలెవరూ భయపడాల్సిన పనిలేదు. అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ కేడర్ పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. పసుపు సైనికులు ధైర్యంగా ఉండండి... ఈ లోకేష్ మీకు అండగా నిలచి గుండెల్లో పెట్టుకొని కాపాడతాడని ధైర్యం చెప్పారు.
- అమరావతి ఆవేదన పేరుతో 13-8-2023న తాడికొండ నియోజకవర్గం రావెలలో నిర్వహించిన కార్యక్రమానికి రాజధాని గ్రామాలనుంచి పెద్దఎత్తున రైతులు హాజరయ్యారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతి నిర్మాణం చేపడతాం. రైతులకు చెల్లించాల్సిన కౌలు బకాయిలన్నీ చెల్లిస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం, అది చేసి చూపిస్తాం. అమరావతి రైతులను వేధించిన ఏ ఒక్కరినీ వదలం. వారిపై జ్యుడీషియల్ విచారణ జరిపించి ఉద్యోగాలనుంచి తొలగిస్తాం, అవసరమైతే కటకటాల వెనక్కి కూడా పంపిస్తాం. అమరావతి రైతులకు టీడీపీ అండగా ఉంటుంది. నిలిపేసిన పనులు పూర్తి చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని చెప్పిన లోకేష్ అమరావతి రైతుల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపారు.
- ఒంగోలు రవిప్రియ ఫంక్షన్ ఎదుట 27-7-2023న నిర్వహించిన జయహో బీసీ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున బీసీలు తరలివచ్చారు. ఈ సదస్సులో వైసీపీ పాలనలో బాధితులైన పలువురు బీసీ మహిళలు వ్యక్తం చేసిన ఆవేదన అందరినీ కంటతడి పెట్టించింది. సైకో పాలనలో సమాజం మొత్తం భయాందోళనలతో బతుకుతోంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో బీసీల రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తాం. అధికార మదంతో బీసీలను వేధించిన కామాంధులను రోడ్లపై వెంటాడి కటకటాల్లో పెడతామని యువనేత భరోసా ఇచ్చారు.
- నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో 3-7-2023న మహాశక్తితో లోకేష్ పేరుతో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుంచి మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. మహిళల వంక కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తామని, తన తల్లికి జరిగిన అవమానాన్ని మరో చెల్లికి జరగనీయబోనని, నిర్భయ చట్టాన్ని కఠినంగా అమలుచేసి రక్షణ కల్పిస్తామని యువనేత ప్రకటించారు.
- తిరుపతిలో 2-2-2023న యువతతో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున యువతీ యువకులు తరలివచ్చారు. యువత భవిష్యత్ కోసమే తాను యువగళం ప్రారంభించినట్లు చెప్పారు. యువత విషయంలో తెలుగుదేశం పార్టీ విధానాన్ని యువనేత వ్యక్తీకరించారు.

- (మిగతా వివరాలు 6లో)

### ఉమ్మడి జిల్లాల వారీగా యువగళం పాదయాత్ర వివరాలు:

| జిల్లాలు | నియోజకవర్గాలు | రోజులు | కి.మీ |
|---|---|---|---|
| చిత్తూరు | 14 | 45 | 577 |
| అనంతపురం | 9 | 23 | 303 |
| కర్నూలు | 14 | 40 | 507 |
| కడప | 7 | 16 | 200 |
| నెల్లూరు | 10 | 31 | 459 |
| ప్రకాశం | 8 | 17 | 220 |
| గుంటూరు | 7 | 16 | 236 |
| కృష్ణా జిల్లా | 6 | 8 | 113 |
| పశ్చిమగోదావరి | 8 | 11 | 225.5 |
| తూర్పుగోదావరి | రాజోలు | 2 | 11.9 |
| మొత్తం | 84 | 209 | 2852.4 |

(సెప్టెంబర్ 9వ తేదీన పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించే నాటికి)

# కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ ప్రజాక్షేత్రంలోకి యువగళం!



(5వ పేజీ తరువాయి)

- అనంతపురం జిల్లా శింగనమలలో 8-4-2023న నిర్వహించిన రైతన్నతో లోకేష్ కార్యక్రమానికి భారీఎత్తున రైతులు తరలివచ్చి తమ అభిప్రాయాలను యువనేతకు తెలియజేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని పూర్తిచేసి, గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తెస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. రైతుల మోములో ఆనందం చూసినపుడే తన యాత్ర విజయవంతమైనట్లు అని లోకేష్ తెలిపారు.
- పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా 24-4-2023న కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం తుంబళం క్రాస్ వద్ద పల్లెప్రగతి కోసం మీ లోకేష్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీరహితంగా సర్పంచులు తరలివచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే పంచాయితీలకు నిధులు, విధులు కల్పిస్తామని, వాటర్ గ్రిడ్ ఏర్పాటుతో గ్రామాల్లో 24/7 సురక్షితమైన తాగునీరు అందిస్తామని, సర్పంచ్‌లకు గౌరవ వేతనంతోపాటు గౌరవం పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సచివాలయ వ్యవస్థను పంచాయితీలకు అనుసంధానిస్తామని తెలిపారు.
- కర్నూలులో 7-5-2023న ముస్లిం మైనారిటీలతో నిర్వహించిన లోకేష్ తో గుప్తగు కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ముస్లిం సోదరులు తరలివచ్చి వైసీపీ ప్రభుత్వం వచ్చాక తాము పడుతున్న కష్టాలు చెప్పుకున్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థత వల్లే మైనారిటీలపై దాడులు పెరిగాయని, అధికారంలోకి వచ్చాక ముస్లింలకు రక్షణ కల్పిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, మైనారిటీల ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తామని చెప్పారు.
- రాయలసీమలో చివరిగా కడపలో 7-6-2023న మిషన్ రాయలసీమ పేరుతో రాయలసీమ మేధావులు, ప్రముఖులతో నిర్వహించిన కార్యక్రమంలో సీమ అభివృద్ధి విషయంలో టీడీపీ విధానాన్ని యువనేత ప్రకటించారు.

## ప్రతి వంద కిలోమీటర్లకు ఒక వరం!

యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వందకిలోమీటర్ల మజిలీలో ఒక హామీ ఇస్తూ, దానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ... తాము అధికారంలోకి వచ్చాక ఆ హామీ నెరవేర్చే కార్యక్రమాలు చేపడతామని ప్రకటిస్తున్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా

- యువనేత పాదయాత్ర 8వరోజు (3-2-2023) పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలో 100కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా బంగారుపాళ్యంలో కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు శిలఫలకాన్ని ఆవిష్కరించారు.
- 16వరోజు (11-2-2023) జీడీనెల్లూరు నియోజకవర్గం కత్తెరపల్లిలో 200 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జీడీ నెల్లూరులో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని ప్రకటించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- 23వరోజు (21-2-2023) శ్రీకాళహస్తి నియోజకవర్గం తొండమానుపురం వద్ద యాత్ర 300 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అక్కడ 13 గ్రామాలకు తాగునీరందించే రక్షిత మంచినీటి పథకాన్ని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో చేపడతామని ప్రకటించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- యువగళం పాదయాత్ర 31వరోజు (1-3-2023) 400 కి.మీ చేరుకున్న సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నరేంద్రకుంట మజిలీలో ఆధునిక వసతులతో 10 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు శిలాఫలకం వేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నరేంద్రకుంటలో పీహెచ్ సీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.
- 39వరోజు (9-3-2023)న మదనపల్లి శివారు చినతిప్పసముద్రంలో పాదయాత్ర 500వ రోజుకు చేరుకున్న సందర్భంగా మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా

- 47వరోజు (19-3-2023) కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కి.మీ. చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.
- 55వరోజు (30-3-2023) పెనుగొండ నియోజకవర్గం గుట్టూరు వద్ద 700 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాల తాగు,సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి హంద్రీనీవా కాల్వ నుంచి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- యువగళం పాదయాత్ర 63వరోజు (7-4-2023) 800 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద చీనీ ప్రాసెసింగ్ యూనిట్‌కు యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లా

- యువగళం పాదయాత్ర 70వరోజు (14-4-2023) నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో 900 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగు నీరందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించారు.
- ఆదోని సిరిగుప్ప క్రాస్ వద్ద 77వరోజు (21-4-2023) యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 1000 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆదోని టౌన్ వార్డ్ 21 ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 21వ వార్డులో తాగునీరు, డ్రైనేజ్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు.
- ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగుడ్లలో 86వరోజు (1-5-2023)న యువగళం పాదయాత్ర 1100 కి.మీ. మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 10వేలమందికి ఉపాధి కల్పించే టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేస్తామని హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- యువగళం పాదయాత్ర 95వరోజు (10-5-2023)న నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరులో 1200 కి.మీ మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా హంద్రీనీవా నుంచి మిడుతూరు ఎత్తిపోతల పథకానికి హామీ ఇచ్చి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మిడుతూరు, కలమండలపాడు, మాదిగుండం, పారమంచాల చెరువులకు నీరు చేరుతుంది. తద్వారా 22వేల ఎకరాల్లో సాగునీరు, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల్లో 60వేలమంది ప్రజలకు సాగునీరు అందుతుంది.
- యువగళం పాదయాత్ర 103వరోజు (18-5-2023) 1300 కి.మీ. మైలురాయి చేరుకున్న సందర్భంగా నంద్యాల యాతం ఫంక్షన్ హాలు వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు. నంద్యాల రూరల్ కానాలలో టీడీపీ అధికారంలోకి వచ్చాక పసుపు మార్కెట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

## ఉమ్మడి కడప జిల్లా

- యువగళం పాదయాత్ర 109వరోజు (24-5-2023) జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండలం నెమళ్లదిన్నె వద్ద యువగళం పాదయాత్ర 1400 కి.మీ. మజిలీని చేరుకుంది. ఈ సందర్భంగా గండికోట నిర్వాసితులకు ఉపాధి కల్పించే చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు లోకేష్ శిలాఫలకం ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చాక పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఇక్కడి రైతులు, యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పారు.
- యువగళం పాదయాత్ర 117వరోజు (5-6-2023) కడప అసెంబ్లీ నియోజకవర్గం ఆలంఖాన్ పల్లె వద్ద 1500 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా కడప నగరానికి మెరుగైన డ్రైనేజి వ్యవస్థ నిర్మాణానికి యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనిద్వారా కడప నగరంలో మురుగునీటి తీరుతుందని చెప్పారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా

- 126వరోజు(14-6-2023) యువగళం పాదయాత్ర ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం మర్రిపాడు మండలం చుంచులూరు వద్ద 1600 కి.మీ మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా చుంచులూరులో హార్టికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుకి యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనిద్వారా ఉద్యానవన పంటలు సాగుచేసే రైతులకి అన్నివిధాలా మేలు జరుగుతుంది.
- యువగళం పాదయాత్ర 132వ రోజు (20-6-2023) తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం డక్కిలిలో 1700 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా డక్కిలిలో ఆప్కో హ్యాండ్లూమ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఈ ప్రాంత చేనేతలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
- యువగళం పాదయాత్ర 138వ రోజు(26-6-2023) గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలం అరవపాలెం వద్ద 1800 కి.మీ. మజిలీకి చేరుకుంది. ఈ సందర్భంగా లోకేష్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో ఆక్వా రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని హామీ ఇస్తూ, శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. వైసీపీ పాలనలో కుదేలైన ఆక్వారంగానికి తాము అందించబోయే ప్రోత్సాహకాలు ఊతమిస్తాయని తెలిపారు.
- యువగళం పాదయాత్ర 147వరోజు (5-7-2023) కోవూరు నియోజకవర్గం సాలుచింతలలో 1900 కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చాక రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టు కోవడానికి కోవూరు నియోజక వర్గవ్యాప్తంగా ప్లాట్ ఫారాలు నిర్మిస్తానని హామీ ఇస్తూ, శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల ఈ ప్రాంత వరి రైతాంగం పండిం చిన ధాన్యం నాణ్యత మెరుగుపడి మార్కెట్‌లో మంచి ధరకు విక్రయించు కోవడానికి అవకాశం కలుగుతుంది.
- యువగళం పాదయాత్ర 153వరోజు (11-7-2023) కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2000 కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా కొత్తపల్లిలో ఆక్వారైతులకు చేయూతనిచ్చే ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటుకు హామీ ఇస్తూ, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా

- యువగళం పాదయాత్ర 159వరోజు (19-7-2023) కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అజీస్ పురం వద్ద 2100 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా అజీస్ పురంలో సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మాణం చేపట్టి, ఇంటింటికీ కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తానని హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- యువగళం పాదయాత్ర 168వరోజు(28-7-2023)న ఒంగోలు నియోజకవర్గం త్రోవగుంట వద్ద 2200కి.మీ. మైలురాయి చేరుకుంది. ఒంగోలులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లా

- యువగళం పాదయాత్ర 174వరోజు (3-8-2023) వినుకొండ నియోజకవర్గం కొండ్రముట్ల వద్ద 2300 కి.మీ. మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా వరికపూడిశెల ప్రాజెక్టుకు హామీ ఇస్తూ యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అంది పల్నాడు ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది. బొల్లాపల్లి మండలంలో ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.
- యువగళం పాదయాత్ర 180వ రోజు (10-8-2023) పెదకూరపాడు నియోజకవర్గం దొడ్లేరులో 2400కి.మీ. మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా ఎత్తిపోతల పథకానికి లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనివల్ల పెదకూరపాడు నియోజకవర్గంలో సాగు,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.
- యువగళం పాదయాత్ర 188వ రోజు (19-8-2023)న మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 2500కి.మీ.ల మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గంలో నివసించే పేదలకు 20వేల ఇళ్లు నిర్మిస్తానని హామీ ఇస్తూ శిలఫలకాన్ని ఆవిష్కరించారు. అసైన్డ్, ఇతర ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరణ చేసి పట్టాలు అందజేస్తానని మాటఇచ్చారు.

## ఉమ్మడి కృష్ణాజిల్లా

- యువగళం పాదయాత్ర 195వరోజు (26-8-2023) నూజివీడు నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామంవద్ద 2600కి.మీ.ల మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి హామీఇస్తూ యువనేత లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో దీనిని పూర్తిచేసి ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మెట్ట ప్రాంతాలకు సాగునీరందిస్తానని యువనేత హామీ ఇచ్చారు.

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా

- రాష్ట్రంలో సైకో పాలనపై సమరభేరి మోగిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ప్రారంభించిన యువగళం పాదయాత్ర పోలవరం నియోజకవర్గం సీతంపేట వద్ద(31-8-2023)న 200వ రోజు 2700 కి.మీ.ల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా వైసీపీ సర్కారు వివిధవర్గాల ప్రజలపై బనాయించిన తప్పుడు కేసులను అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా ఎత్తేస్తానని హామీఇచ్చిన లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించారు. దీనివల్ల జగనాసురుడి పాలనలో బాధితులైన ప్రజలకు విముక్తి లభిస్తుందని చెప్పారు.
- భీమవరం అసెంబ్లీ నియోకవర్గం వెంప గ్రామంలో (6-9-2023)న 206వరోజు 2800కి.మీ.ల మైలురాయి చేరుకున్న సందర్భంగా లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆక్వారైతులకు మేలు కలిగించేలా జోన్లతో సంబంధం లేకుండా యూనిట్ రూ.1.50 పైసలకే అందిస్తానని హామీ ఇచ్చారు. దీనివల్ల ఆక్వారంగంపై ఆధారపడిన 18 లక్షల మందికి మేలు కలుగుతుందని అన్నారు.



చైతన్యరథం

## తిరుమల నడక దారిలో గుండెపోటుతో ఇంటెలిజెన్స్ డీఎస్పీ మృతి

**1,805 వ మెట్టు వద్ద కుప్పకూలిన కృపాకర్**

**ఆసుపత్రికి తరలించే లోపే తుదిశ్వాస**

తిరుమల: తిరుమలలో ఇంటెలిజెన్స్ డీఎస్పీ కృపాకర్ హఠాన్మరణం చెందారు. మెట్ల దారిలో వెళుతుండగా గుండెపోటుకు గురై కుప్ప కూలారు. ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే కన్నుమూశారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు కృపాకర్ తిరుమల చేరుకున్నారు. మెట్లదారిలో సెక్యూరిటీ ఏర్పాట్లు పర్యవేక్షించడంతోపాటు శ్రీవారిని దర్శించుకోవాలని భావించారు. మెట్ల దారి గుండా పైకి వెళుతుండగా 1,805మెట్టు దగ్గర అస్వస్థతకు గురయ్యారు. గుండెలో నొప్పితో కుప్పకూలారు. డీఎస్పీ కృపాకర్ వయస్సు 59సంవత్సరాలు.. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ దగ్గర్లోని పోరంకి అని పోలీసులు తెలిపారు. కృపాకర్ మరణ వార్తను ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు వివరించారు.

## కోర్టులంటే జగన్‌కు లెక్క లేదా: సీపీఐ రామకృష్ణ

అమరావతి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కోర్టులన్నా లెక్క లేదా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా... మరోవైపు హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ ప్రభుత్వ శాఖలను దొడ్డిదారిన విశాఖకు తరలించేందుకు సిద్ధమవడం దేనికి సంకేతమని నిలదీశారు. మరో మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్నందున జగన్ మరోసారి మూడు రాజధానుల కుట్రకు తెర లేపారని విమర్శించారు. దేశ చరిత్రలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని చేసిన ఘనత జగన్‌రెడ్డిదేనని విమర్శించారు. ఆర్టీసీలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపును ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులంటే జగన్ సర్కార్‌కు వణుకెందుకు?

అమరావతి: ఉపాధ్యాయులంటే జగన్ సర్కార్‌కు వణుకెందుకు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రశ్నించారు. ఏపీలో ఉపాధ్యాయులకు ఛార్జ్‌మెమోలు జారీచేయటం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు వెళ్లకుండా చేసే కుట్రకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెరతీసిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల కోసం ఉపాధ్యాయుల వివరాలు అడిగినందుకే జగన్మోహన్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. చార్జ్ మెమోల పేరుతో ఉపాధ్యాయుల మెడపై పెట్టిన కత్తి, రాబోయే ఎన్నికల్లో జగన్ సర్కారుకే గుచ్చుకోవడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యలు చేశారు.

## బీటెక్ రవి అరెస్ట్ తీరుపై మా దగ్గర అన్ని ఆధారాలున్నాయి: సీఎం రమేష్

కడప: పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి అరెస్ట్ తీరుపై మా దగ్గర అన్ని ఆధారాలున్నాయని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... బీటెక్ రవి అరెస్ట్‌పై తాను అవాస్తవాలు చెప్పానని కడప ఎస్పీ ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పడం దారుణమన్నారు. సీఐ అశోక్‌రెడ్డి తన శక్తి సామర్థ్యాలు ఉపయోగించి ఎస్పీతో ప్రెస్‌మీట్ పెట్టించారని సీఎం రమేష్ ఆరోపించారు. కడపలో సీఐ అశోక్‌రెడ్డి.. ఐజీ స్థాయిలో అధికారాలు చూపిస్తున్నాడని తాను గతంలోనే చెప్పానన్నారు. బీటెక్ రవి అరెస్ట్‌తీరుపై తమ దగ్గర అన్ని ఆధారాలూ ఉన్నాయన్నారు. ఆ ఆధారాలతో కేంద్రహోమ్ శాఖకు ఫిర్యాదు చేశానన్నారు. తనకు లీగల్ నోటీసిస్తే సరైన సమాధానం చెబుతానన్నారు. 10 నెలల నాటి ఓ చిన్న కేసును నాన్ బెయిలబుల్‌గా మార్చి ఇప్పుడు అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బీటెక్ రవి అందుబాటులో లేడని పోలీసులు చెప్పటం అవాస్తవమని, రవి అప్పటి నుంచి కడప జిల్లాలోనే ఉన్నాడన్నారు. కడప ఎస్పీ యువ ఐపీఎస్ అధికారి.. మంచి భవిష్యత్ ఉంది. వివాదాలు వద్దు అని సీఎం రమేష్ సూచించారు.

## ప్రత్తిపాడులో వైకాపాకు షాక్

**ఇద్దరు ఎంపీపీలు రాజీనామా**

ప్రత్తిపాడు: కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో వైకాపాకు షాక్ తగిలింది. ఇద్దరు ఎంపీపీలు సహా నలుగురు ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. వైకాపా ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ తీరుతో గత ఏడాదికాలంగా అసంతృప్తితో ఉన్న వర్గం... తాజాగా పార్టీని వీడింది.

వైకాపాకు రాజీనామా చేసిన వారిలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల బాబ్జీ, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ వీరంరెడ్డి నాగభార్గవి ఉన్నారు. వారంతా వైకాపా క్రియాశీల సభ్యత్వాలకు రాజీనామా చేశారు. పార్టీపై గౌరవంతో ఇప్పటి వరకు కొనసాగినా... ఎమ్మెల్యే వైఖరి, ఇటీవల నిర్వహించిన బస్సు యాత్రలో పార్టీపరంగా కనీస గౌరవం కూడా ఇవ్వలేదని నేతలు విమర్శించారు. బస్సు యాత్రకు తమకు ఆహ్వానం కూడా అందించలేదన్నారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతోనే రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.

# జగన్‌రెడ్డి పాలనకు మరో 3 నెలల్లో ఎక్స్పైరీ డేట్

- **విశాఖ వచ్చి ఏమి సాదిద్దాం అనుకుంటున్నారు?**
- **హైకోర్టు తీర్పును లెక్కచేయకుండా అడ్డదారిన తరలింపు ఎవరికోసం?**
- **ట్విట్టర్ వేదికగా జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం,(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరోసారి మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా విరుచుకుపడ్డారు. "అయ్యా జగన్‌గారు...విశాఖ ఎందుకొస్తున్నారు... దేనికోసం వస్తున్నారు. ఇలా అడ్డదారిలో రావాల్సిన అవసరం ఏమొచ్చిందో సమాధానం చెప్పండి....? ప్రశాంత నగరంగా పేరున్న విశాఖ మీ రాజధాని ప్రకటనతో అరాచకాలకు అడ్డాగా మారింది. పులివెందుల పంచాయితీలు నడుస్తున్నాయి. ఎప్పుడు మీ స్వార్థం, మీ రాజకీయ లబ్ధి తప్పా.. మా విశాఖ ప్రజల మనోవేదన మీకు పట్టడంలేదు. ఈ మూడు నెలల ముచ్చట కోసం వేలకోట్ల ప్రజా ధనాన్ని తగలేస్తున్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే విశాఖ రాజధానిపై ప్రజాభిప్రాయ సేకరణచేపట్టండి నూటికి 99% మంది ప్రజలు రాజధాని వద్దనే చెబుతారు. ఎన్నికలకు మూడునెలల ముందు విశాఖ వచ్చి ఏమి సాదిద్దాం అనుకుంటున్నారు. రాజధాని అమరావతేనని, అక్కడి నుంచి ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించవద్దని హైకోర్టు స్పష్టంగా తీర్పు చెప్పినా జగన్‌మోహన్‌రెడ్డి వక్రబుద్ధితో అడ్డదారిన ఈ తరలింపు ఎవరికోసం. ఆ ఆదేశాలు అమల్లో ఉండగానే దొడ్డిదారిన జీవో ఇవ్వడం కోర్టుధిక్కారం కాదా....? మీ పాలనకు ఇక 3 నెలలు ఎక్స్పైరీ డేట్ మాత్రమే మిగిలి ఉందని గుర్తుంచుకోండి" అంటూ గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.



# తిరుపతి హథీరాంజీ ట్రస్టు భూములపై వైకాపా డేగల కన్ను

- **బంజారాల ఆరాధ్య దైవమైన హథీరాంజీ ట్రస్టు పవిత్రను దెబ్బతీస్తున్న వైకాపా నాయకులు**
- **ట్రస్టు భూముల్లో ప్లాట్లు వేసి అమ్మకానికి పెడుతున్న వైనం**
- **టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్**



అమరావతి, చైతన్యరథం: తిరుపతికి చెందిన బంజారాల ఆరాధ్యదైవం హథీరాంజీ ట్రస్టును నిర్వీర్యం చేసే పనిలో వైకాపా నాయకత్వం తలమునలైందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్ ఆరోపించారు. ట్రస్టుకు చెందిన వందలాది ఎకరాల భూములపై వైకాపా నాయకుల డేగ కళ్లు పడ్డాయని, వైకాపాకు చెందిన ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి,చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే మరియు టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డిలు కలిసి ట్రస్టు భూములను దోచుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఈమేరకు శనివారం ధారునాయక్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "1843 నుంచి ఎంతో ప్రసిద్ది చెందిన హథీరాంజీ మఠాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బంజారా/ లంబాడీ/ సుగాలీలు దర్శనం చేసుకుంటారు. అంతటి చరిత్ర కలిగిన ట్రస్టుపై వైసీపీ నాయకుల కన్ను పడటం దురదృష్టకరం. ట్రస్టుకు తెలుగురాష్ట్రాలలోనే కాకుండా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఆస్తులు ఉన్నాయి. ట్రస్టు మహంతు అర్జున్‌దాసుపై లేని పోని ఆరోపణలు చేసి ఆయనను అన్యాయంగా తొలగించి ట్రస్టు ఆస్తులను వైకాపా నాయకులు దోచుకుంటున్నారు.

2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని దాదాపు 350 ఎకరాలు మఠం భూములను నారాయణ స్వామీ, కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు కబ్జా చేసి ఆ భూముల్లో ప్లాట్లు వేసి వాటిని అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవిలాల పంచాయతీలోని సర్వేనం. 135.139.253.238, 12.321 17/2 17/5 148/2లోని 45ఎకరాలు కబ్జా చేశారు. చంద్రగిరి మండలం, అగరాల గ్రామంలోని సర్వేనెంబర్ 140.71, 134.110/1లో గల 40 ఎకరాలు,మంగళంలోని సర్వే నెం.216, 86.109 లలోని రెండు ఎకరాలు, పేరూరులోని సర్వేనెంబర్ 173, 171లలోని 10 ఎకరాలు, పుదీపట్ల గ్రామ పంచాయతీలోని సర్వేనెంబర్ 51/1 377.382 లలో 40 ఎకరాలను ఇప్పటికే కబ్జా చేశారు. వైకాపా ప్రభుత్వం మఠం అభివృద్ధిని గాలికి వదిలేసి భూములను దోచుకోవాలని చూడటం దుర్మార్గం. వైకాపా నాయకుల భూ కబ్జాలకు సహకరిస్తూ చట్ట వ్యతిరేకంగా పనులకు పాల్పడుతున్న అధికారులు కూడా శిక్షార్హులేనని గమనించాలి. అధికారులు వైకాపా నాయకుల ప్రలోభాలకు తలొగ్గకుండా మఠం ఆస్తులను కాపాడాలని" ధారునాయక్ హెచ్చరించారు.

## జగన్‌ను ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్: కొలికపూడి

హైదరాబాద్: గత నాలుగున్నరేళ్లగా అమరావతిని ధ్వంసం చేశారని ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాలుగు దశాబ్దాలు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమరావతి నుంచి అమెరికా దాకా ప్రతి ఆంధ్రుడు అమరావతి రైతులకు అండగా నిలిచారని, ఇంకో నాలుగు నెలలు ఓపిక పడితే కలలుగన్న అమరావతి నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. రైతులకు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి ద్రోహం చేశారని విమర్శించారు.

అమరావతి నిర్మాణం మొదలు పెట్టిన వ్యక్తే పూర్తి చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వం ఇక్కడ పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ సంస్థలను మూసేసి వెళ్లిపొమ్మని చెబుతోంది. సీఎం రుషికొండ వెళ్లేందుకు... ఐటీ సంస్థల కోసం అప్పట్లో చంద్రబాబు కట్టిన మిలీనియం టవర్స్‌లోని ఆఫీసులను ఖాళీ చేయిస్తున్నారు. ఐటీ హబ్‌గా ఉండాల్సిన మిలీనియం భవనాన్ని సాధారణ పరిపాలనా భవనంగా మారుస్తున్నారు. అమరావతి నిర్మాణం, ఏపీ పునర్నిర్మాణం జరగాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని శ్రీనివాసరావు అన్నారు.

మన బలహీనతే విదేశీయులు మనల్ని పాలించడానికి కారణం. జగన్ కూడా ఆయన బలం వల్ల గెలవలేదు... మన బలహీనత వల్ల గెలిచారు. జగన్ ప్రతి సభలోనూ నా ఎస్సీలు, నా ఎస్టీలు అని అంటున్నారు. కేవలం చెప్పుకోవడానికే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చారు. జగన్‌ని ఓడించడంలో బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలు ముందుండాలి.

చంద్రబాబు పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యనందిస్తే... జగన్ వాళ్లను చదువులకు దూరం చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఏపీ స్టడీ సర్కిల్‌లో చదివి 400 మంది వెనుకబడిన వారు ఐఏఎస్ , ఐపీఎస్ ఉద్యోగాలు సాధించారు. దానిని కూడా జగన్ నాలుగేళ్లు మూసేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరిగితే పోరాడొద్దా? మరో ఐదేళ్లు జగన్ పాలన కొనసాగితే... ఆయా వర్గాలు పూర్తిగా వెనకబడతారు. జగన్‌ను ఓడించేందుకు ఇంకా నాలుగు నెలలే సమయముంది. అన్ని వర్గాలు మేల్కొని జగన్‌ను ఓటమికి కంకణబద్ధులు కావాలని శ్రీనివాసరావు అన్నారు.

## మద్యం మత్తులో సిగరెట్లు విసిరేశారు

**అవి బోటు ఇంజన్‌పై పడి మంటలు రేగాయి**

**విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం కారణాలు వెల్లడించిన పోలీసులు**

విశాఖపట్నం: మద్యం మత్తులో సిగరెట్లు ఆర్పకుండా విసిరేయడంతో అవి బోటు ఇంజన్‌పై పడి మంటలు చెలరేగాయని విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ తెలిపారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పదుల సంఖ్యలో బోట్లు కాలిపోయిన ఘటనపై రవిశంకర్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఘటనకు కారణాలను వివరించారు.

ఈ అగ్నిప్రమాదంతో యూట్యూబర్ నాని (లోకల్ బాయ్ నాని)కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వాసుపల్లి నాని, అతని మామ సత్యం ఈ కేసులో నిందితులు అని వెల్లడించారు. వాసుపల్లి నాని ఫిషింగ్ బోట్లలో కుక్ గా పనిచేస్తుంటాడని, సత్యం వాచ్ మన్ గా పనిచేస్తుంటాడని తెలిపారు. ఘటన జరిగిన రోజున వాసుపల్లి నాని, సత్యం సాయంత్రం 6 గంటల సమయంలో మద్యం తాగేందుకు ఫిషింగ్ హార్బర్ వద్దకు వచ్చారని, అల్లిపల్లి వెంకటేశ్ అనే వ్యక్తికి చెందిన బోటులో మద్యం తాగుతూ, చేపల వేపుడు చేసుకుని తిన్నారని వివరించారు. అయితే, మద్యం మత్తులో సిగరెట్లు తాగుతూ, వాటిని ఆర్పకుండానే పక్కనున్న బోటుపై విసిరారని, ఆ సిగరెట్లు బోటు ఇంజిన్ పై పడడంతో మంటలు చెలరేగాయని వెల్లడించారు. ఆ మంటలు నైలాన్ వలలకు అంటుకోవడంతో త్వరితంగా వ్యాపించాయని సీపీ వివరించారు. మంటలు ఉద్ధృతం అవుతుండడంతో వాసుపల్లి నాని, సత్యం అక్కడ్నించి వెళ్లిపోయారని తెలిపారు.

ఈ కేసులో చాలామంది అనుమానితులను విచారించామని, యూట్యూబర్ లోకల్ బాయ్ నానిని కూడా విచారించామని తెలిపారు. లోకల్ బాయ్ నానికి ఈ వ్యవహారంతో సంబంధం లేదని తెలియడంతో అతడ్ని విడిచిపెట్టామని సీపీ రవిశంకర్ పేర్కొన్నారు. ఈ కేసులో అసలు నిందితులైన వాసుపల్లి నాని, సత్యం పరారీలో ఉన్నారని, వారి కోసం పోలీసులు గాలిస్తున్నారని వెల్లడించారు.

కాగా, ఈ కేసుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజి కీలకంగా మారింది. ఇద్దరు వ్యక్తులు బోట్లలోంచి బయటికి రావడం సీసీ కెమెరాల్లో రికార్డయింది. వారిద్దరూ వాసుపల్లి నాని, సత్యం అని పోలీసులు గుర్తించారు.

# జగన్ సాగిస్తున్న దమనకాండకు చరమగీతం పాడాలి

**- ఏలూరు దళిత శంఖారావం సభలో ఎమ్.ఎస్ రాజు పిలుపు**

**- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రులు పీతల సుజాత, కే.ఎస్ జవహర్**

ఏలూరు (చైతన్యరథం): జగన్ పాలనలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు దమనకాండకు దళితులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చరమగీతం పాడాలని టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.ఎస్ రాజు పిలుపునిచ్చారు. ఓ వైపు నా ఎస్సీలు అంటూనే, మరోవైపు రాష్ట్రంలోని దళితులపై దాడులు, దౌర్జన్యాలు, దాష్టీకాలతో జగన్‌రెడ్డి అండ్ కో దమనకాండకు పాల్పడుతున్నారని ఎమ్.ఎస్ రాజు ధ్వజమెత్తారు. దళిత శంఖారావం పేరిట పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశాలు శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.ఎస్.రాజు మాట్లాడుతూ... మళ్లీ జగన్ సీఎం అయితే దళితులు రాష్ట్రం వదిలిపారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైసీపీకి ఎందుకు ఓటేయాలో ఎస్సీలంతా ఆలోచించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దమనకాండ జాతీయ ఎస్సీ కమిషన్‌కు కనిపించడం లేదా అని నిలదీశారు. ఎస్సీలను ఊచకోత కోయిస్తున్న జగన్ రెడ్డి సిగ్గులేకుండా నా ఎస్సీలు అంటున్నాడని, దళితులకు న్యాయం చేసే టీడీపీ... వారికి ఏకష్టమొచ్చినా ముందుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 29 రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానాలు టీడీపీకి దక్కేలా దళిత నేతలు కృషి చేయాలని ఎమ్.ఎస్ రాజు పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతోనే దళితులపై వరుస దాడులు : మాజీ మంత్రి పీతల సుజాత**

ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతోనే దళితులపై వరుస దాడులు కొనసాగుతున్నాయని మాజీ మంత్రి పీతల సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం దళితుల్ని ఘోరంగా మోసం చేసిందని, దళితులకు గత ప్రభుత్వాలలో అమలు చేసిన సంక్షేమ పథకాలను టోకుగా రద్దు చేసి వారిని నట్టేట ముంచిందన్నారు. వైసీపీది సాధికార బస్సు యాత్ర కాదని, మోసపు యాత్ర అని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దళితులకు సంక్షేమ పథకాలను పెంచాయే తప్ప అమల్లో ఉన్న ఏ పథకాన్నీ తీసివేసిన సందర్భాలు లేవన్నారు. 2014-19 మధ్య కాలంలో మన రాష్ట్రం దళితులకు సంక్షేమ పథకాలను అమలు చేయటంలో స్వర్గధామంగా పరిఢవిల్లిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, రాయితీ కింద వాహనాలు, వ్యవసాయ పనిముట్లు తదితర కొత్త కొత్త పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తే ఒక్క



చాన్సు పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి పథకాలన్నింటినీ రద్దు చేసి రాక్షసానందం పొందుతున్నాడని మండిపడ్డారు. దళితులను వైసీపీ ఓటు బ్యాంకుగా చూస్తోందే తప్ప నాలుగున్నరేళ్లల్లో దళితులకు చేసిన మేలు ఏమీ లేదని, ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, వైసీపీ పునాదులు కదిలేల చేయాలని పీతల సుజాత కోరారు.

**దళితులపై దాడుల సంస్కృతి పెచ్చుమీరిపోయింది : కే.ఎస్ జవహర్**

వైసీపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో దళితులపై దాడుల సంస్కృతి పెచ్చుమీరిపోయిందని మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా దళితుడ్ని హతమార్చి డోర్‌డెలివరీ చేసిన ఎమ్మెల్సీని కనీసం ముఖ్యమంత్రి కూడా ఏమీ అనకపోవడం అత్యంత దారుణమన్నారు. జగన్ దళితద్రోహి అన్నది ప్రతిఒక్కరు గుర్తించాలని దళితులంతా వైసీపీని వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు, ఏలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి రాధాకృష్ణయ్య, ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవరావు, నర్సాపురం ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముఖ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బాంధవుడు చంద్రబాబే



**జగన్ రెడ్డి చేస్తున్న ద్రోహంపై మూకుమ్మడి పోరాటం చేద్దాం**

**బీసీల హక్కుల సాధనే లక్ష్యంగా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి**

**బీసీల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్దాం**

**అనకాపల్లిలో బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య సమావేశంలో నేతలు**

అనకాపల్లి (చైతన్యరథం): ప్రజాస్వామ్య దేశంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీలు ఇంకా రెండో శ్రేణి ప్రజలుగా మాత్రమే ఉండడం అత్యంత బాధాకరమని అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బీసీలకు ప్రభుత్వ నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు పేర్కొన్నారు. అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్దా నాగజగదీశ్వరరావు అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. జగన్‌రెడ్డి హయంలో బీసీలు అన్ని విధాలుగా దగాకు గురయ్యారని, నిధులు లాక్కొని, అధికారాలు లాక్కొని బస్సు యాత్రలు అంటూ మభ్యబెట్టే ప్రయత్నం చేస్తున్నాడని జగదీశ్వరరావు మండిపడ్డారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన **బండారు సత్యన్నారాయణ** మాట్లాడుతూ... బీసీలను ఎన్టీఆర్, చంద్రబాబు కుటుంబ సభ్యులుగా చూస్తే... జగన్ రెడ్డి బానిసలుగా చూస్తున్నాడు అని ధ్వజమెత్తారు. బీసీలు అంటే ఓటు వేసే యంత్రాలు మాత్రమేనని, వారికి హక్కులతో సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు అని మండిపడ్డారు. బీసీలు ఎదిగితే తన మాట చెల్లుబాటు కాదని కుట్రతో పాలన సాగిస్తున్న జగన్ కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. జనాభాలో సగం ఉన్న బీసీలు ఇంకా ఎంతకాలం ఈ దోపిడీ, అణచివేతను భరించాలని ప్రశ్నించారు. ఎదిరించడం.. ప్రశ్నించడం మొదలెట్టిన రోజే తమకు భవిష్యత్తు ఉంటుందని బీసీలంతా గుర్తించాలన్నారు. దశాబ్దాలుగా అమలైన రిజర్వేషన్లు రద్దు చేసినప్పుడే బీసీల పట్ల జగన్ రెడ్డి ఎంత పగబట్టి ఉన్నాడో అర్ధమౌతుందని బండారు సత్యనారాయణ అన్నారు.

**శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు** మాట్లాడుతూ.. బీసీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ తోడుగా నిలిచిందని, కానీ జగన్ రెడ్డి బీసీలను బద్ధ శత్రువులుగా చూస్తున్నాడని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆది నుండి అండగా నిలిచే బీసీలను అణగదొక్కడమే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాడన్నారు.

**మాజీ శాసన మండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్** మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కుల్ని గౌరవించకుండా నియంతలా నడుచుకునే ప్రభుత్వం ఉండబోదని, జగన్ రెడ్డి ప్రజల అభిప్రాయం కంటే తన అధికారం, డబ్బు మదానికే అధిక ప్రాధానమిస్తున్నాడని, ఇలాంటి నియంతని ప్రజలు సహిస్తే రాష్ట్రం రావణ కాష్టం అవుతుందని, జగన్ రెడ్డిని గద్దె దించి మన బతుకులను కాపాడుకుందామని అన్నారు.

**మాడుగుల ఇంఛార్జి పి.వి.జి.కుమార్** మాట్లాడుతూ.. జగన్ రెడ్డి హయాంలో బీసీలపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు నిత్యకృత్యమయ్యాయని, కాళ్లు విరిచి ముందుకు కదలండి, నేను కర్ర సాయంగా అందిస్తా అన్నట్లు జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. బీసీల కులగణన చేయాలని గతంలో తీర్మానం చేస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు రాజకీయ ప్రయోజనం కోసం ఎలాంటి చట్టబద్ధత లేని వాలంటీర్లతో కులగణనకు సిద్ధమై కుటిల రాజకీయానికి తెరలేపాడని ధ్వజమెత్తారు. నాలుగున్నరేళ్ల పాటు ఎందుకు నోరెత్తలేదో సమాధానం చెప్పడం లేదని, జనాభాకు తగ్గ బడ్జెట్, జనాభాకు తగ్గ అవకాశాలు, జనాభాకు తగ్గ ప్రభుత్వ సాయం దక్కించుకునేలా మన బీసీలంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

**శాసనమండలి సభ్యులు చిరంజీవిరావు** మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందని, అందుకు ప్రత్యక్ష ఉదాహరణ తానేనని, పేదల్ని ధనికుల్ని చేయడమే ధ్యేయంగా రాబోయే మేనిఫెస్టోలో బీసీలకు పెద్దపీట వేస్తామని అన్నారు. చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కచ్చితంగా ఉండాలన్నారు. బీసీలు బాగుపడాలన్నా, బతికి బట్ట కట్టాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు ప్రభుత్వాలపై ఆధారపడకుండా సొంతంగా ఎదిగేందుకు గతంలో చర్యలు తీసుకుంటే, ఇప్పుడు ఆధారపడితే తప్ప బతికే పరిస్థితి లేకుండా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పించినపుడు మాత్రమే మనం ఎదగగలమని అన్నారు.

**తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి** మాట్లాడుతూ.. ప్రజల బతుకుల్ని శాసించేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని, మన హక్కుల్ని సైతం కాలరాస్తున్నాడని, నిధులు విధులు లేని కార్పొరేషన్లు మన మొహాన కొట్టి.. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, ఆర్థిక ప్రయోజనాలు దక్కే కాంట్రాక్టులు జగన్ రెడ్డి సొంత వర్గానికి కట్టబెడుతున్నాడని, ఇలాంటి ప్రభుత్వాన్ని సాగనంపడమే లక్ష్యంగా రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. బీసీలంతా ఏకమైతే.. జగన్ రెడ్డి నియంతృత్వాన్ని నేలకూల్చడం ఏమంత కష్టమైన పనికాదన్నారు.

**జనసేన నాయకులు ఉమ** మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు బీసీలను గుర్తిస్తున్నాయని, బీసీలకు బడ్జెట్ కేటాయింపులు, ఖర్చుల్లో తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, రిజర్వేషన్ల రద్దు అత్యంత దుర్మార్గమైన పని అని అన్నారు. బీసీ సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని, 56 కార్పొరేషన్లు పెట్టినా, ఒక్క కార్పొరేషన్ ద్వారా కూడా రూపాయి రుణం ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు.

**లోక్ సత్తా నాయకులు బీశెట్టి బాబ్జి** మాట్లాడుతూ.. సామాజిక వర్గాల గొంతు కోస్తూ, సామాజిక బస్సు యాత్ర అంటూ దగా చేస్తున్నారని, రాష్ట్రంలో వ్యవస్థల్ని గాడిన పెట్టే ప్రభుత్వాలు ఏర్పాటైతేనే ప్రజాస్వామ్యబద్ధంగా బీసీల హక్కుల సాకారమవుతాయని అన్నారు.

**సీపీఐ నాయకులు భద్రం** మాట్లాడుతూ.. ఆర్థిక అసమానతలకు జగన్ రెడ్డి ప్రభుత్వమే ప్రధాన కారణమని, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెంచడం గానీ, ప్రజల ఆదాయ వనరులు పెంచడం గానీ చేయకుండా కేవలం ఓట్లు దండుకునే ప్రయత్నం మాత్రమే చేస్తున్నాడని, కుల గణన విషయంలోనూ రాజకీయం చేస్తున్నాడని, చట్టబద్ధంగా జరగాల్సిన కుల గణనను వైసీపీ నాయకులైన వాలంటీర్లతో చేయించడం దుర్మార్గమని అన్నారు.

బీసీలను జగన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నాడని, బీసీ ఓటర్లు తలచుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో చూపించాల్సిన అవసరం ఉందని యాదవ సంఘం నాయకులు సాయినాథ్ పేర్కొన్నారు. గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్, మందుల సదుపాయం కల్పించాలన్నారు.

సగరాలకు కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు ప్రశ్నార్థకంగా తయారైందని సగరాల సంఘం నాయకులు ఎన్.వి.రమణ పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు వారికి స్వయం ఉపాధి కల్పించాలని, బీసీ డీ నుండి బిసి ఎలో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశాన్ని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, నగరాలు సాధికార సమితి కన్వీనర్ తిరుమలేశ్, జోన్ 1 కో ఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు సమన్వయం చేశారు. కార్యక్రమంలో గవర సంఘం నాయకులు భూలోక నాయుడు, ముదిరాజ్ సంఘం నాయకులు సత్యన్నారాయణ, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు సత్యన్నారాయణ, విశ్వ బ్రామ్మణ సంఘం నాయకులు మహేశ్, బీసీ సంఘం నాయకులు పైడారావు, రజక సంఘం నాయకులు శంకరరావు, శాలివామన నాయకులు రెడ్డప్ప, యాత సంఘం నాయకులు పాండురంగరావు, పద్మశాలి సంఘం నాయకులు చెన్నురావు, మేదర సంఘం నాయకులు పిల్లి అప్పారావు, జంగం సంఘం నాయకులు సూర్యనారాయణ, శెట్టిబలిజ నాయకులు రాజు, శిష్టకరణం వర్గానికి చెందిన మహేంద్ర, అయ్యారక సొండి వర్గానికి చెందిన స్వామి, బీఎస్పీ నేత రామచంద్ర సహా పలువురు కుల సంఘ నాయకులు, అఖిలపక్ష నేతలు పాల్గొన్నారు.

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఉపాధ్యాయులే కీలకం

**- ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు**



2019లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజాస్వామ్య విలువలు పోయి నియంతృత్వ ధోరణలే కనిపిస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేయడం, వారిపై కేసులు పెట్టడంలాంటివి చేయడం పరిపాటుగా మారాయి. వైసీపీ పాలనలో తమకు జరిగిన అన్యాయాన్ని మొదటిసారిగా రోడ్డుపైకి వచ్చి తమ నిరసన గళాన్ని తెలియజేసింది ఉపాధ్యాయులే. పీఆర్సీ, సీపీఎస్ రద్దు విషయమై ఉపాధ్యాయులు రాష్ట్ర ఇంటిలిజెన్స్ విభాగం కూడా ఊహించనంతగా భారీ ర్యాలీ విజయవాడలో చేపట్టారు. దీంతో ఒక్కసారిగా వైసీపీ ప్రభుత్వం ఖంగుతిని రాష్ట్ర డీజీపీనే మార్చేసింది.

అప్పటి నుండి ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టి టీచర్లు ఏ పనులు చేస్తున్నప్పటికీ వాళ్లపై నిఘా పెట్టడం, వారిని మానసిక వేధింపులకు గురిచేయడం లాంటి పనులు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రవీణ్ ప్రకాశ్‌ని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఉపాధ్యాయలు బోధనేతర కార్యక్రమాల నుండి మినహాయింపు ఇవ్వమని ఇంతకు పూర్వమే ప్రభుత్వాన్ని కోరి ఉండడంతో, దాన్ని సాకుగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి, ఉపాధ్యాయుల్ని బోధనేతర కార్యక్రమాలలో ఉపయోగించకూడదని చెబుతూనే, రోజు రోజుకి వారిపై ఒత్తిడి పెంచడం మొదలుపెట్టారు. నాడు-నేడు పనులు చూసే బాధ్యత హెచ్‌ఎంలకు అప్పగించడం, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఫోటోలు అప్డేట్ చేయడం, అటెండెన్స్‌ను అప్లోడ్ చేయడం, డేటా ఎంట్రీ చేయడం, బాత్రూం ఫోటోలు అప్లోడ్ చేయడం వారికి అప్పగించారు. ఇలా రోజు రోజుకి ఉపాధ్యాయుల పని భారం పెరగడం వలన విద్యార్థులకు పాఠాలు చెప్పే పనిగంటల తగ్గిపోయాయి.

### సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో తప్పులు జరిగే అవకాశం

2024 సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సంబంధించిన వివరాలు సేకరించడం ఎన్నికల కమీషన్ ప్రారంభించింది. రాష్ట్రంలో ముఖేష్ కుమార్ మీనా ప్రతీ జిల్లాలోనూ వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగుల పూర్తి వివరాలను ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లను కోరారు. విద్యాశాఖకు సంబంధించినంత వరకూ జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖాధికారులను, పాఠశాలల్లో గల హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎసీటీ టీచర్ల వివరాలను ఈ నెల 25వ తేదీలోగా అందించాలని కోరారు. దశాబ్దాలుగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ వచ్చిన ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొనుట వలన పారదర్శకంగా, ఎక్కువ విశ్వశనీయతగా నిర్వహించబడతాయనే నమ్మకం ఉంది. కానీ వైసీపీ ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో ఎన్నికల కార్యక్రమం నిర్వహించాలని కోరుకుంటోంది. ఈ మధ్యకాలంలో నిర్వహించబడుతున్న "వై.ఏపీ. నీడ్స్ జగన్" అనే కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లతో సహా ఈ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లోనూ పాల్గొనకూడదు. రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని పెట్టి ఎన్నికలు నిర్వహిస్తే వారికి అనుభవం లేకపోవడంతో వారిపై ఒత్తిడి పెరిగి ఎన్నికల ప్రక్రియలో ఏదైనా తప్పు జరగడానికి అవకాశం ఉంది. అదే ఉపాధ్యాయులు ఎన్నికల విధులలో పాల్గొంటే ట్రైనింగ్ పొందిన వారితో పాటు అనుభవం ఉన్నవారు ఉంటారు కాబట్టి ఎన్నికల ప్రక్రియలో తప్పులు జరగడానికి అవకాశం ఉండదు. సదరు ఎన్నికల ప్రక్రియలో వారికి గల అనుభవం బాగా ఉపయోగపడుతుంది. కావున 2024 సార్వత్రిక ఎన్నికలకు పూర్తి అనుభవం ఉన్న ఉపాధ్యాయులను తీసుకోవడం అనేది శుభపరిణామం. ప్రజాస్వామ్యం కాపాడబడ్డానికి ఒక సోపానంగా దోహదపడుతుంది.

### ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు దూరం చేసే కుట్ర

ఎన్నికల కమీషన్ చర్య ప్రభుత్వానికి మింగుడు పడటలేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉపాధ్యాయులని టార్గెట్ చేస్తుంది. రాష్ట్రంలో అందరికి జీతాలు ఇచ్చి ఉపాధ్యాయులకు చివరిలో జీతాలు ఇవ్వడం, ఉపాధ్యాయులు లోన్ పెట్టుకుంటే మంజూరు చేయకపోవడం, ప్రశ్నించినా, నిరసన తెలిపినా కేసులు పెట్టడం చేస్తోంది. ఉపాధ్యాయులకు ఛార్జ్ మెమోలు జారీ చేయడం ద్వారా వారిని ఎన్నికల విధులకు వెళ్లకుండా చేసే కుట్రకు వైసీపీ ప్రభుత్వం తెరతీసింది. దొంగ ఓట్లు చేర్చడం, ప్రతిపక్షాలకు చెందిన సానుభూతి పరుల ఓట్లను తీసివెయ్యడం, ఎన్నికల్లో వారికి అనుకూలురైన పోలింగ్ సిబ్బందినే నియమించుకోవడంతోపాటు వాలంటీర్ల సహాయంతో అక్రమ పూరిత చర్యలు చేపట్టి ఎన్నికల్లో 175కి 175 సీట్లు గెలవాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ప్రతిపక్షాలు ఇప్పటికే వీటిని తిప్పికొడుతున్నాయి. దొంగ ఓట్లు వ్యవహారం పై కేంద్ర ఎలక్షన్ కమీషన్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో సీఈవోలను, ఎస్ఐలను, సీఐని మరియు బూత్ లెవల్ అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సానభూతిపరుల ఓట్లు ఎక్కడైతే తొలగించబడుతున్నాయో వారిలో కొందరు నేరుగా జిల్లా కలెక్టర్‌కి కంప్లైంట్ చేస్తున్నారు. ఇన్ని రకాలుగా ప్రజలు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న సమయంలో ఉపాధ్యాయుల్ని ఎన్నికల విధులకు తీసుకోవడం అనేది ప్రభుత్వానికి ప్రతికూలంగా ఉన్నా ప్రజాస్వామ్య రక్షణకు దోహదపడుతుంది.

### "ఆంధ్రుల్లారా ఆలోచించండి నిర్ణయం మీచేతుల్లోనే ఉంది"

నియంతృత్వ పోకడలను ప్రత్యక్షంగా ఎదుర్కోలేనప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణకు రోడ్డుమీదకు వచ్చి పోరాటం చేయలేనప్పుడు చాటుగానైనా సరే మీ ఓటును ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్రంలో ఉన్న విద్యావంతులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సామాన్య మానవుల పైనా ఉంది. ఈ సత్యమెరిగి ప్రతి ఒక్క పౌరుడు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలి. నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది.

# పెనుమార్పులకు సంకేతంగా 27న యువగళం బహిరంగ సభ

**తాటిపాకలో లోకేశ్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ప్రత్తిపాటి**

రాజోలు (చైతన్యరథం): రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు సంకేతంగా మలివిడత యువగళం తొలి భారీ బహిరంగ సభ ఉండబోతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ నెల 27 నుంచి పున:ప్రారంభం కానున్న యువగళం చరిత్రలో నిలిచిపోయేలా ఈ సభ ఉండనుందని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జులు సహా ముఖ్య నేతలంతా హాజరుకానుండటం ఈ కార్యక్రమం మరో ప్రత్యేకత అని ప్రత్తిపాటి వెల్లడించారు. యువగళం ప్రారంభమైన కుప్పంలో ఎలాగైతే హాజరయ్యారో అలానే 27నాటి సభకు కూడా పార్టీ నేతలు, శ్రేణులంతా తరలివస్తారని చెప్పారు. రాజోలు మండలం పొదలాడ నుంచి 27న యువగళం తిరిగి ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లలో నేతలు నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగా పాదయాత్ర ఏర్పాట్లపై పొదలాడలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నేతలతో పాటు రాజోలు, అమలాపురం నియోజకవర్గాల టీడీపీ, జనసేన నేతలతో మాజీమంత్రి, జోన్-2 ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పుల్లారావు సమావేశమయ్యారు. రేపు తాటిపాకలో జరగనున్న లోకేశ్ బహిరంగ సభకు జనసమీకరణపై నియోజకవర్గాల ఇన్‌ఛార్జులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం చేశారు. రూట్‌మ్యాప్, సభ నిర్వహణకు సంబంధించి అంశాలపై లోకేశ్‌తో ఫోన్‌లో యువగళం కార్యక్రమం ఏర్పట్లు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి జగన్ పాపాలకు బలి కాబోతున్న వైసీపీ ప్రజాప్రతినిధుల్ని చూస్తే జాలేస్తోందన్నారు. జగన్ పాపాలు, అరాచకాలే వారి రాజకీయ జీవితాలే సమాధి కాబోతున్నాయన్నారు. బుర్ర ఉన్నవాళ్లెవరైనా ఇసుక ఉచితంగా ఇచ్చినందుకు కూడా కేసు పెడతారా అని ప్రశ్నించారు. అలానే చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేకపోయినా మద్యం కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఇలానే కేసులు పెడితే సీఎం జగన్‌రెడ్డి, చేసిన తప్పుడు పనులు, నిర్ణయాలకు జగన్ జీవితకాలంలో జైలు నుంచి బయటకు రాలేరని ఎద్దేవా చేశారు. సీఎం జగన్‌రెడ్డి పాలన ఎక్స్‌పైరీ డేట్ దగ్గరకు వచ్చిందని.. 4 నెలలు టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉంటే 175 నియోజకవర్గాల్లో ఎక్కడా జగన్ పార్టీ గెలిచే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లొచ్చిన తర్వాత టీడీపీ 160 సీట్లు గెలవడం ఖాయమని.. మిగిలిన 15 సీట్లు కూడా వైసీపీకి పోయే పరిస్థితి లేదని.. అవి కూడా టీడీపీనే గెలిచే అవకాశం ఉందన్నారు. జగన్ రెడ్డి దెబ్బతో ప్రజలంతా రాష్ట్ర భవిష్యత్తు ఏమైపోతుందనే భయాందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, మహిళలు, రైతులు... అందర్నీ జగన్ దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. ఒక అవకాశం ఇద్దామని ఓటేస్తే జగన్ తన అవినీతి, అరాచక విశ్వరూపం మొత్తం చూపించారనే ప్రతినోటా వినబడుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కావడంతో యువగళం తొలిరోజు కార్యక్రమాన్ని సభను సువర్ణావకాశంగా, ప్రతిష్ఠాత్మకమంగా తీసుకున్నామని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, టీడీపీ నేత జ్యోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ఓట్లు తొలగింపు

**ఎన్ని అక్రమాలు చేసినా టీడీపీ గెలుపును ఆపలేరు**

**నంబూరు శంకరరావు ఓటమి ఖాయం: టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్**



పెదకూరపాడు (చైతన్యరథం): 2024లో జరిగే ఎన్నికల్లో తాము ఓడిపోతామన్న భయంతోనే జగన్ అండ్ కో రాష్ట్ర వ్యాప్తంగా దొంగఓట్ల సృష్టించడం, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించడం వంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. వాలంటీర్ల సాయంతో ఎన్నికల్లో గెలిచేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు టీడీపీ ఓట్లు తొలగించాలంటూ బీఎల్ వోలకు ఆదేశాలు ఇస్తున్న ఫోన్ రికార్డ్ వాయిస్‌లు బయటకు వచ్చాయని, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఓట్ల తొలగింపుకు పాల్పడుతున్నారని అన్నారు. అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాల్లో ఓట్లు తొలగిస్తున్నారని కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "టీడీపీ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్లిన వారి ఓట్లు తీసేస్తున్నారు. ఎవరికైనా స్వగ్రామంలో ఓటు ఉండటం సహజం. ఎన్నికలు జరిగినప్పుడు స్వగ్రామానికి వచ్చి చాలా మంది ఓటు వేస్తారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతో ఎమ్మెల్యే శంకరరావు పెదకూరపాడు నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారు. బీఎల్‌వోలను ఎమ్మెల్యే బెదిరిస్తున్నారు. కులాలవారీగా ఓట్ల వివరాలను అడుగుతున్నారు. గ్రామాల్లో లేనివారికి నోటీసులు ఇవ్వాలని కోరుతున్నారు. కోర్టు తీర్పులను కూడా వైసీపీ నేతలు పట్టించుకోవడం లేదు. ఎన్ని అక్రమాలు చేసినా టీడీపీ గెలుపును ఆపలేరు." అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

# గుంటూరు నగరాన్ని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసింది



**- టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం : దేగల ప్రభాకర్**

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరాన్ని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ చేతగానీ పాలనతో రాష్ట్రం మరో 30 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. గుంటూరు నగరంలో అభివృద్ధి శున్యమని, నమ్మి ఓట్లు వేసిన వారిని రోడ్డుపై వదిలేశారని అన్నారు. వైసీపీ నాలుగున్నరేళ్లలో గుంటూరు నగరంలో కొత్తగా చేపట్టిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా లేదన్నారు. వైసీపీ పాలనలో సామాన్యులు, రైతులు బతికే పరిస్థితులు లేవన్నారు. అన్ని వర్గాల ప్రజల్ని జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని, జగన్ దిగిపోతేనే రాష్ట్రాన్ని మంచి రోజులు వస్తాయన్నారు.

సంపాదకీయం

చైతన్యరథం

# మకాం మారిస్తే ఉత్తరాంధ్ర మారిపోతుందా? పిచ్చితుగ్లక్

విశాఖకు మకాం మారిస్తే ఉత్తరాంధ్ర మారిపోతుందా పిచ్చితుగ్లక్? మూడు రాజధానుల ముచ్చట తీర్చేందుకు జగన్ విశాఖలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను రాష్ట్ర కార్యాలయాలుగా మారుస్తూ జీవోలు విడుదల చేసి రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేశారు. విభజన హామీల్లో అనేకం ఉత్తరాంధ్రకు దక్కకపోయినా నాలుగున్నరేళ్లుగా నోరు మెదపని ముఖ్యమంత్రి... ఇప్పుడు ఉత్తరాంధ్ర ఉద్ధరణ పేరుతో రాజధాని నాటకం ఆడుతున్నారు. రాష్ట్రంలో ఐటీకి చిరునామాగా ఉన్న విశాఖలో సాఫ్ట్‌వేర్ కంపెనీల కోసం నెలకొల్పిన భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడం దారుణమని ఐటీ ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థల కోసం నిర్మించిన మిలీనియం టవర్‌లో మంత్రుల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం ఐటీ రంగాన్ని నిర్వీర్యం చేయడమే. విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలకు 2,27,287 చదరపు అడుగుల భవన స్థలాలు గుర్తించినట్లు, అందులో మిలీనియం టవర్‌లోనే 1,75,516 చదరపు అడుగుల విస్తీర్ణంలో వివిధ శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు జీవోలో వెల్లడించారు. ఇప్పటికే జిల్లాల విభజన తర్వాత విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాల కొరత తీవ్రంగా ఉంది. రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగిన జిల్లాగా, విస్తీర్ణంలో అతి చిన్న జిల్లాగా ఉన్న విశాఖలో అడుగు జాగా దొరకడం కూడా కష్టంగానే మారింది. గడచిన నాలుగున్నర ఏళ్లలో విశాఖ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన ప్రభుత్వ భూములను అనేక మందికి కట్టబెట్టి, విశాఖ అవసరాలను గాలికి వదిలేశారు. విశాఖలో ఉన్న ఐటీ, టూరిజం, వైద్య ఆరోగ్యశాఖ భవనాలే రాష్ట్ర కార్యాలయాలుగా మార్చారు. ఇప్పటికే రూ.433 కోట్లతో అత్యంత విలాసవంతమైన భవనాలను రుషికొండపై ముఖ్యమంత్రి కోసం నిర్మించుకొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లు, కళ్యాణ మండపాలు సైతం రాజధాని అవసరాల పేరుతో రిజర్వ్ చేయడం ఏమిటని, ప్రశాంత విశాఖలో రాజధాని అలజడి మాకొద్దంటూ విశాఖ వాసులు వేడుకుంటున్నారు.

నాలుగున్నరేళ్ళలో ఉత్తరాంధ్రను ఏం ఉద్దరించారో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పాలి. ఇప్పటి వరకు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేయకుండా, నేడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏదో చేసేస్తాం, విశాఖ నుండి పాలన చేసి ఉత్తరాంధ్రను ఉద్దరిస్తామని చెప్పడం ఆ ప్రాంత ప్రజలను మోసగించడమే అవుతుంది. మూడు నెలల ముచ్చట కోసం ప్రజాధనాన్ని తగలేస్తున్నారు. అడ్డదారిలో విశాఖకు రావాల్సిన అవసరం ఏమిటి? గ్రామీణ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం అభివృద్ధితో పాటు నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి. కానీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ళలో ఉత్తరాంధ్రలోని కనీసం ఒక్కటంటే ఒక్క నీటి ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. ఈ పోస్కోలు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న విజయనగరం జిల్లా తారక రామా తీర్థసాగర్, శ్రీకాకుళంలోని ఆఫ్‌షోర్ ప్రాజెక్టు, వంశధార రెండవ దశ నిర్మాణాలు అడుగు కూడా ముందుకు పడలేదు. ఉత్తరాంధ్రకు జీవనాడిగా ఉన్న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించి, త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపట్టలేదు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు మరింత క్షీణించి వలసలు పెరిగాయి. ఉత్తరాంధ్రలో గతం నుండి సాంప్రదాయంగా వస్తున్న వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన జ్యూట్, షుగర్ ఫ్యాక్టరీలు వరసుగా మూతపడుతున్నాయి. విజయనగరం జిల్లాలో ఉన్న అన్ని జ్యూట్ మిల్లులు మూతబడి ఉన్నాయి. ఉత్తరాంధ్రకే గాక రాష్ట్రానికే తలమానికంగా ఉన్న విశాఖ పట్నం స్టీల్‌ప్లాంట్‌ను మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే దానిని ప్రతిఘటించి కాపాడుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చేయకపోగా తిరిగి కేంద్ర ప్రభుత్వానికి సహకరించేలా వ్యవహరిస్తోంది. స్టీల్‌ప్లాంట్‌ను ఎలా తన్నుకు పోవాలా అని చూస్తున్న అదానీ సంస్థకు సహకరించేలా గంగవరం పోర్టులోని రాష్ట్ర ప్రభుత్వ 10.39 శాతం వాటాను కూడా మొత్తంగా ప్రభుత్వం అమ్మేసింది. దీని ఫలితంగా 2852.26 ఎకరాల మొత్తం భూమితో సహా సర్వహక్కులు రాష్ట్ర ప్రభుత్వం వదిలేసుకుని అదానీకి ధారాదత్తం చేసింది. నేడు ఉత్తరాంధ్రలో పారిశ్రామికీకరణ ఏమీ జరగకపోగా ఉన్న పరిశ్రమలే మూతబడి ఉన్నాయి. ఆర్భాటంగా విశాఖపట్నంలో సదస్సులు నిర్వహించినా, కొత్తగా వచ్చిన పరిశ్రమలు ఏమి లేవు. ఈ విధంగా ఉత్తరాంధ్రలో విద్య, వైద్యం, ఉపాధి వంటి అన్ని రంగాలలోనూ మరింత వెనుకబాటులోకే నెట్టబడింది ఈ పిచ్చి తుగ్లక్ పరిపాలనలో.

నాలుగున్నరేళ్లలో అక్షరాస్యతను పెంచడానికి పిచ్చి తుగ్లక్ చేసిన కృషి ఏంలేదు. ఉన్న ప్రాథమిక పాఠశాలలనే అనేకం మూసివేశారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న ఎయిడెడ్ విద్యా సంస్థలకు ఎయిడెడ్ ను ఎత్తేశారు. ఫలితంగా ప్రాథమిక, ఉన్నత విద్యలు రెండూ ప్రజలకు మరింత దూరమైయ్యాయి. ఇక్కడ నిరక్షరాస్యత మరింత అధికంగా ఉంది. మహిళా అక్షరాస్యత మరింత ఘోరం. అల్లూరి జిల్లాలోని పెదబయలు మండలంలో అక్షరాస్యత కేవలం 33 శాతం మాత్రమే. అందులోను మహిళా అక్షరాస్యత కేవలం 24 శాతంగానే ఉంది. అంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో తెలుస్తుంది. నాడు-నేడుతో విద్యాభివృద్ధి అంటూ గొప్పలు చెబుతున్న పిచ్చి తుగ్లక్ నిర్వాకం వల్ల అనేక పాఠశాలలు మూతబడ్డాయి. పాఠశాలల మూసివేతతో విద్యార్థులకు పాఠశాల మరింత దూరమై, వారు చదువు నుండి డ్రాప్ అవుట్ అయ్యారు. దీనివల్ల నిరక్షరాస్యత మరింత పెరిగింది. అక్షరాస్యత పెంచడానికి ఏజెన్సీ ప్రాంతంలో మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేయాల్సిందిపోయి ఉన్నవాటినే మూసివేయడం ఉత్తరాంధ్రను ఉద్దరించడమా? ఇక వైద్య రంగం పరిస్థితి అంతే విషమంగా ఉంది. మొత్తం ఉత్తరాంధ్రలోని ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలోనూ పూర్తి స్థాయి సిబ్బంది లేరు.ఇక ఏజెన్సీ ప్రాంతాల్లోని పాడేరు, అరకు ఆసుపత్రులలో సిబ్బందితో సహా కనీస సదుపాయాలు కూడా లేవు. శ్రీకాకుళం రిమ్స్, విజయనగరం జనరల్ హాస్పిటల్, టెక్కలి జిల్లా ఆసుపత్రులతో సహా ఏ ఒక్క వైద్య సంస్థలోనూ, ఆస్పత్రులలోనూ కనీసమైన సిబ్బంది కూడా లేరు. ఉద్దానం ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న కిడ్నీ వ్యాధితో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగింది. ముఖ్యమంత్రి జగన్ స్వయంగా శంకుస్థాపన చేసిన పలాసలోని ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ కమ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐదేళ్లు పూర్తి కావస్తున్నా ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు.

పదేళ్లుగా రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్నీ కేంద్ర ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని ఒక ప్రహసనంలా మార్చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీ కూడా వెనక్కి తీసుకెళ్ళింది. ఉత్తరాంధ్ర సాధించిన అభివృద్ధి అంతకంటే లేదు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వ పదేళ్లుగా ప్రకటనలే గానీ, నేటికీ ఆచరణ రూపం దాల్చలేదు. పెట్రో యూనివర్సిటీ నిర్మాణం ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. గిరిజన యూనివర్సిటీకైతే రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల అతీగతీ లేదు. ఇక ఎప్పటికి పూర్తవుతుందో తెలియదు. విశాఖలో చట్ట ప్రకారం ఏర్పాటు చేయాల్సిన విశాఖ మెట్రో రైల్ నిర్మాణం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం చెప్పేసింది. దీనిని వ్యతిరేకించి, మనకు హక్కుగా రావలసిన మెట్రో రైల్‌ను సాధించుకోలేకపోయింది. నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేసింది ఏమీ లేకపోగా, స్టీల్ ప్లాంట్ అమ్మకంతో సహా ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సహకరించడం దారుణం. కావునా ముఖ్యమంత్రి విశాఖకు మకాం మార్చే ముందు ఉత్తరాంధ్రకు నాలుగున్నరేళ్లలో ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి. ఉత్తరాంధ్ర ప్రజలకు తాగునీరు, సాగునీరు కోసం చేపట్టే సుజల స్రవంతి ప్రాజెక్టు పనుల కోసం ఎంత నిధులు కేటాయించారో, రైతులకు ఏం మేలు చేశారో వెల్లడించాలి. ఉత్తరాంధ్రలో కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు, ఫెర్రో అలాయిస్, జూట్ కంపెనీలు తెరిపించడానికి ఏం చేశారు? అప్పటికే మూతపడిన చిన్న,మధ్యతరహా పరిశ్రమలు తెరిపించడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారో పిచ్చి తుగ్లక్ చెప్పాలి.

స్టీల్‌ప్లాంట్ ఉత్తరాంధ్రకే కాకుండా రాష్ట్రానికే తలమానికం. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత 1000 రోజులకుపైగా పోరాటం చేస్తున్నారు. లక్ష కుటుంబాలకు పైగా ఉపాధి కల్పిస్తున్న స్టీల్‌ప్లాంట్‌ను రక్షించడానికి పిచ్చి తుగ్లక్ తీసుకొన్న చర్యలేమిటి? గంగవరం పోర్టు ను అదానీకి ధారాదత్తం చేయ్యడంతోపాటు, స్టీల్‌ప్లాంట్ కు రావాల్సిన ముడిసరుకును ఎందుకు ఆపేసారో పిచ్చి తుగ్లక్ చెప్పగలరా? గిరిజన ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవటమే కాకుండా అదివాసులైన గిరిజనులకు అంత్యోదయ కార్డుల ద్వారా ఇచ్చే ఉచిత రేషన్ ఎందుకు సక్రమంగా పంపిణీ చేయడంలేదు? గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎంతమందికి కల్పించారో చెప్పగలరా ? గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకై ఏం చర్యలు చేపట్టారు? 1/70 చట్టానికి భిన్నంగా హైడ్రో ప్రాజక్టు పేరున గిరిజనుల భూమిని కార్పొరేట్లకు ఎందుకు ధారాదత్తం చేశారు? ల్యాండ్ పూలింగ్ ద్వారా 6,116 ఎకరాల భూమిని రైతుల నుండి బలవంతంగా ఎందుకు లాక్కున్నారు? రైల్వే జోన్, వాల్తేరు డివిజన్, మెట్రో రైలు, గిరిజన యూనివర్శిటీ వంటి విభజన హామీలు, వెనుకుబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు కేంద్ర నుండి రావాల్సిన నిధులు కోసం చేసిన ప్రయత్నం ఏమిటో పిచ్చి తుగ్లక్ చెప్పగలరా? విశాఖపట్నం మకాం మార్చి ఉత్తరాంధ్రలో కోట్ల రూపాయల విలువ చేసే భూములను దోచుకోవడానికి తప్ప ఉత్తరాంధ్రను ఉద్ధరించడానికి మాత్రం కాదు అంటున్నారు ప్రజలు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వచ్చినంత మాత్రాన ఉత్తరాంధ్రా అభివృద్ధి జరగదు. అభివృద్ధి జరగాలంటే అధికార వికేంద్రీకరణ చేయాలి. నిధులు మంజూరు చేయాలి. పిచ్చి తుగ్లక్ జగన్‌రెడ్డికి నిజంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే, నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలి. స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వాలి, గిరిజన ప్రాంతంలో సహా విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వరంగ సంస్థలను రక్షించడంతో పాటు, ఉత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా**




మదనపల్లి చైతన్యరథం: ముస్లిం, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమంటూ మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మదనపల్లె పట్టణంలోని ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో శనివారం షాజహాన్ బాషా ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మైనార్టీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మైనార్టీ నేతలు హాజరై తమ సమస్యలు, హక్కులు, పదవులు, రిజర్వేషన్లు, ఇతర అంశాలపై చర్చించారు. అలాగే జగన్ పాలనలో జరిగిన దాడులు, నమోదైన కేసులపై వివరించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ టీడీపీ పాలనలోనే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యంగా దర్గా, మసీదుల అభివృద్ధి, మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం పెంపు, విదేశీ విద్య, రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలను ప్రవేశపెట్టి మైనార్టీలను ఆర్థికంగా ఆదుకున్న ఘనత మాజీ సీఎం చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. జగన్ పాలనలో మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి శూన్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే మైనార్టీలకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాంచినబాబు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, తుడా మాజీ చైర్మన్ నరసింహయాదవ్, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్, నేతలు పర్వీన్ తాజ్, ఎస్ఎ మస్తాన్, పఠాన్ ఖాదర్ ఖాన్, షంషీర్, నాగూర్ వలీ, నాదెళ్ల విద్యాసాగర్, నవీన్ చౌదరి, బాలుస్వామి, రాజేష్, జనసేన నేత జంగాల శివరాం, దొరస్వామినాయుడు, ఎస్ఎం రఫీ, మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో బాబు ష్యూరిటీ - భవిషత్‌కి గ్యారెంటీ : పాశం సునీల్



గూడూరు చైతన్యరథం: చిట్టమూరు మండలం - కోగిలి గ్రామం నందు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిషత్‌కి గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్యతిదిగా గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న రాక్షస, కక్ష పూరిత పాలనను వివరించి, టీడీపీ - జనసేన ఉమ్మడి అధికార ప్రభుత్వంలో బాబు చేయబోయే అభివృద్ధి - సంక్షేమాల గురించి వారికి వెల్లడించారు.

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

**- యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గన్నవరం నియజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అనంతరం గ్రామాల్లో వీధుల గుండా, ఇంటింటికి తిరుగుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మెనిఫోస్ట్ కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు "సూపర్ సిక్స్ పథకాలు" ద్వారా ప్రయోజనాలను బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లలో వారికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు నమోదు చేసి ఆ బాండ్‌ను కుటుంబ పెద్దకి అందజేశారు. ఈ ప్రయోజనాలు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన వెంటనే అమలవుతాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయి కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య, బొమ్మరెడ్డి సీతారామిరెడ్డి, వెన్నుతుల గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గ్రామ నాయకులు నాగవరప్పుడు వెంకయ్యా, వెల్దిపాడు గ్రామ అధ్యక్షులు పరిటాల విష్ణు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పాతూరి రాజ్ కుమార్, షణ్ముక్, కొలూసు రవీంద్ర, ఆరికట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయం

చైతన్యరథం

# ప్రజల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం!

**- తెలుగుదేశం పార్టీని గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత నాది..**

**- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి**



**మంత్రాలయం (చైతన్యరథం):** రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు అవసరమని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత నాది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. కోసిగి మండలం తుంబిగనూరు, సాతునూరు, అగసునూరు, కందుకూరు గ్రామలలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిపాలన చేయడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యాడని అన్నారు. వారు కోసిగి మండలం తుంబిగనూరు, సాతునూరు, అగసునూరు, కందుకూరు గ్రామలలో మండల కన్వీనర్, క్లస్టర్ ఇంచార్జ్ జ్ఞానేష్ అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలయంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మంత్రాలయం నియోజకవర్గం లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మూడుసార్లు గెలిచి మాయమాటలు చెప్పడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోలేదని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని ఆరు పథకాలు ప్రజల కోసమే అమలు చేయడానికి రానున్న రోజుల్లో చంద్రబాబు సిద్ధంగా ఉన్నాడని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పునఃప్రారంభమవుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

**- టీడీపీ ఇంచార్జి బండారు సత్యానందరావు**

**కొత్తపేట (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాజోలు నియోజకవర్గం పొదలాడ నుండి పునఃప్రారంభం కాబోతుందని, యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ ఎస్‌జే ఆర్ ఫంక్షన్ హాలు నందు జరిగిన సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ జగన్ పాలనలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తూ, దగాపడ్డ ప్రజలకు అండగా నిలిచిన యువగళం పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ కుట్రల వల్ల పాదయాత్ర వాయిదా పడిన విషయం తెలిసిందేనని అన్నారు. యువతను మేల్కొలుపుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానన్న లోకేష్ ఆవిధం గా యువగళం తో పోరాటం చేస్తున్నారని ఆయనకు మనందరం అండగా వుండాల్సిన అవసరం వుందని సత్యానందరావు తెలిపారు.



## పూలగుట్టపల్లిలో వైసీపీకి షాక్

**- వైసీపీ నుంచి టీడీపీలోకి మరో 6 దళిత కుటుంబాలు చేరిక**



**గుంతకల్లు (చైతన్యరథం):** మండలం పూల గుట్టపల్లి గ్రామానికి చెందిన 6 దళిత కుటుంబాలు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ సమక్షంలో దళిత నాయకుడు బండారు వన్నూరప్ప ఆధ్వర్యంలో 6 దళిత కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. జితేంద్ర గౌడ్ వారికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగ ఆహ్వానించారు. గ్రామంలో 40 దళిత కుటుంబాలకు గాను గత వారం రోజుల క్రితం 24 కుటుంబాలు చేరాయని.. ఈ రోజు మరో 6 కుటుంబాలు చేరడం చూస్తే వైసీపీ భారీ షాకే తగిలిందని, దళితులు టీడీపీతోనేనని జితేంద్ర అన్నారు. దళిత సోదరులు మాట్లాడుతూ.. దళితులకు ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో సరైన గౌరవం, న్యాయం జరగలేదని, దళితుల పట్ల అధికార పార్టీ నాయకులు దాడులు, మహిళలు పైన అత్యాచారాలు రాష్ట్రంలో ఎక్కువైపోతున్న ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో విసిగిపోయామని, దళితులకు న్యాయం, అభివృద్ధి, సంక్షేమ పథకాలు టీడీపీతోనే సాధ్యమని పార్టీలో చేరమన్నారు...పార్టీ లో చేరిన వారికీ తగిన న్యాయం చేస్తామని జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. పార్టీ లో చేరిన వారు: నెట్టికల్లు, ఉసేనప్ప, ఓబిలేసు, లక్ష్మన్న, రాము, రమేష్, నాగరాజు..ఈ కార్యక్రమం లో పాల మల్లికార్జున, రాయల్ రామయ్య, గుమ్మనూరు వెంకటేష్,రంజాన్, గోపాల్, కేశప్ప, జింకల జగన్నాద్, ఫజులు, చంద్రయ్య, దశరథ రామ్, చికెన్ జగన్, మల్లేష్,నెలగొండ సుంకన్న, గుంతకల్లు మండలం, పట్టణం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరులో గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ చేపట్టాలి

**- టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి**



**కోవూరు (చైతన్యరథం):** వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకూ నెల్లూరు జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నెల్లూరు జిల్లాలో, గృహనిర్మాణ శాఖ అధికారులు మరియు వైసిపి నాయకులు కుమ్మక్కు అయ్యి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. జగనన్న కాలనీల కోసం జరిగిన భూసేకరణలోనే వందల కోట్ల అవినీతి జరిగిందని, ఇండ్ల స్థలాలు కోసం తీసుకొన్న భూములకు అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం నుండి ఎక్కువ ధర తీసుకొని రైతులకు తక్కువ ఇచ్చారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా జగనన్న కాలనీల లెవెలింగ్ కోసం ఉపాధి హామీ పథకం క్రింద పెద్ద ఎత్తున నిధులు కేటాయిం చారు. ఈ పనులలో కూడా అధికార పార్టీ నాయకులు, అధికారులు కలసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆగ్రహాం వ్యక్తం చేశారు. అదే విధంగా లబ్ధిదారులు ఎంపికలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, అర్హత లేక పోయినా వైసీపీ నాయకులు సిపార్సు చేసిన వారికి ఇవ్వటమే కాకుండా ఒక్కో వైసీపీ నాయకుడు, బినామీ పేర్లతో 10 నుండి 20 ఇండ్ల స్థలాలు తీసుకున్నారన్నారు. అదేవిధంగా మీరు, మా పార్టీలో చేరితే మీకు కోరినన్ని ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్యకర్తలను ప్రలోభ పెడుతున్నారని ఆయన అన్నారు. లబ్ధిదారులు ఎంపికలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి... కాబట్టి లబ్ధిదారులు జాబితాలను ఇవ్వమని తహశీల్దార్లను అడిగినా ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన పాత ఇళ్లకు రంగులు వేసి అధికారులు, వైసీపీ నాయకులు కలసి బిల్లులు చేసుకొన్నారని చేజర్ల పేర్కొన్నారు.

జగనన్న కాలనీలలో ఇండ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మూడు ఆప్షన్లు ఇచ్చింది. అందులో మొదటి ఆప్షన్ ప్రకారం నిర్మాణ సామాగ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి, మిగిలిన డబ్బును లబ్ధిదారులకు ఇవ్వడం, రెండో ఆప్షన్ ప్రకారం లబ్ధిదారుడే ఇంటిని నిర్మించుకుంటే మొత్తం రూ.1.80 లక్షలు నగదు వారికి ఇవ్వడం. ఇక మూడో ఆప్షన్ లబ్ధిదారులకు ప్రభుత్వమే ఇండ్లను నిర్మించి నేరుగా గృహ ప్రవేశం చేయించడం. అయితే తాడేపల్లిలో గృహ నిర్మాణ శాఖ వారు ఒక మోడల్ ఇంటిని నిర్మించి, దీనిని రూ.1.80 లక్షలతో కట్టామని చెప్పారు. రూ.1.80 లక్షలతో ఇటువంటి ఇంటిని ప్రభుత్వమే కట్టించి ఇస్తుందని ఆశపడి లబ్ధిదారులు ఎక్కువ మంది మూడో ఆప్షన్ ఎంచుకున్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైసీపీ నాయకులు కలసి లబ్ధిదారులకు ఇళ్ళు కట్టిస్తున్నారు. అయితే ఇవి అత్యంత నాసిరకంగా నిర్మిస్తున్నారని, ఇండ్ల నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని ప్రతిరోజూ పత్రికలలో చూస్తున్నాం. కొద్దిపాటి వర్షానికే అవి కూలి పోతున్నాయి. అవి ఎంత మాత్రం నివాసయోగ్యంగా లేవు. పేదల పై ప్రేమతో జగనన్న ఇండ్లు నిర్మించడం లేదు. అధికార్లు, అధికార పార్టీ నాయకులు కలసి దొరికిన కాడికి దోచుకునేందుకే ఈ ఇళ్ళ నిర్మాణం చేపట్టారు. నెల్లూరు జిల్లాలో జగనన్న కాలనీల కోసం చేసిన భూసేకరణ, లెవెలింగ్, లబ్ధి దారులు ఎంపిక, ఇండ్ల నిర్మాణ ల గురించి జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని చేజర్ల డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులుజొన్నాదుల రవికుమార్,ఇంటురి విజయ్, కుక్కంటీ గోపాల్, చిల్లకూరు నిరంజన్ రెడ్డి, ఉక్కెం మల్లికార్జున, గుంజి శ్రీహరి, మహ్మద్, తాళ్ళపాక లక్ష్మయ్య, తిరువాయిపాటి వేణుగోపాల్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు

**- 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం**

**- పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఇంటింటి ప్రచారం**



**పిఠాపురం (చైతన్యరథం):** ”టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు రోజరోజుకు ఆకర్షితులవుతున్నారు. ఇతర పార్టీల నుంచి టీడీపీలోకి చేరికలు పెరగడం ఇందుకు నిదర్శనం. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం.“ అని మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ వ్యాఖ్యానించారు. శనివారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ... మన ఇంటికి మన వర్మ – ఆశీర్వదిద్దాం అనే ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలు పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇతర పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు వర్మ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల భవిష్యత్తును మార్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఆరు పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడం దాచుకోవడం తప్ప గడిచిన నాలుగున్నరేళ్లగా ఎక్కడ అభివృద్ధి జరగలేదన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే ప్రజా సమస్యలు గాలికొదిలేయడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రోడ్లు దెబ్బతిన్నాయని, అయినా ఒక్క తట్ట మట్టి కూడా వేసి రోడ్ల మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. అభివృద్ధి, సంక్షేమం చేపట్టలేని అధికార పార్టీ ఎమ్మెల్యే... వచ్చే ఎన్నికల్లో ఏం మోహం పెట్టుకుని ఓట్లు అడుగుతారో చెప్పాలన్నారు. నాడు టీడీపీ హయాంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామని, కానీ ఈ ప్రభుత్వంలో టీడీపీకి చెందిన కుటుంబాలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో ఊరికి దూరంగా ఎందుకు పనికిరాని భూముల్లో స్థలాలు కేటాయించారని, అవి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయన్నారు. టీడీపీ హయాంలో కట్టిన టీడ్కో ఇళ్లను ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకుండా వాటిని పాడుపెడుతున్నారని, వెంటనే లబ్ధిదారులకు టీడ్కో ఇళ్లును కేటాయించాలని వర్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘విద్యార్థి మేలుకో-భవిష్యత్తు కాపాడుకో’ కరపత్రం ఆవిష్కరణ

**- మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కూన రవికుమార్**




**శ్రీకాకుళం (చైతన్యరథం) :** టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి మేలుకో-భవిష్యత్తు కాపాడుకో కరపత్రాన్ని మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంతో తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యార్థులకు చేసిన మేలు, వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు చేసిన దగా కరపత్రాలదో అన్ని కళాశాల వద్ద అందజేసి టీఎన్ఎస్ఎఫ్ ద్వారా వివరించడం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు మేనమామగా ఉంటానని హామీలు ఇచ్చిన జగన్ రెడ్డి కంసమమగా మారి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని. అస్తవ్యస్తమైన విద్యావ్యవస్థ, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో దాదాపు 23 వేల మంది నిరుద్యోగులు, 120 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇవి జగన్ రెడ్డి హత్యలు కాదా? అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే కేంద్రం మెడలో ఉంచి ప్రత్యేక హెూదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానని రెచ్చగొట్టి నేడు కేంద్రానికి దాసోహమై యువత విద్యార్థుల జీవితాలను బలిపీఠం పైకి నెట్టారు.

**అమ్మ ఒడి-నాన్న బుడ్డి:** ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి అమ్మఒడి కింద ఏటా 15000 ఇస్తానని హామీ ఇచ్చి నేడు 82 లక్షల మంది విద్యార్థులు ఉంటే దాదాపు 40 లక్షల మంది విద్యార్థులకు ఎగ్గొట్టారు. 15 వేలను కాస్త 13 వేల కుదించారు. అమ్మఒడి కింద 25 వేల కోట్లు ఇచ్చి లక్ష కోట్లు‘ నాన్నబుడ్డి’ తో దోచేశారు.

**ఫీజు రియంబర్స్మెంట్:** టీడీపీ ప్రభుత్వం ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు 5 ఏళ్లలో ఇచ్చింది, కానీ జగన్ రెడ్డి తొమ్మిది లక్షలు మంది విద్యార్థులకు మాత్రమే ఇస్తున్నారు.

దెందులూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వాలు అడుగులు వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇక్కడ ఉన్నటువంటి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వట్లూరు, పెదవేగిలో ఉన్నటు వంటి గురుకులాలలో మరో వెయ్యి మందికి పైగా విద్యార్థులు అక్కడ చదువుకునే వారని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు పాలిట కంస మామగా మారేడు అని ఎల్కేజీ టు పీజీ వరకు ప్రతి విద్యార్థిని దగా చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు.

విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో ప్రోగ్రాం ద్వారా ప్రతి విద్యార్థిని కలుసుకొని కరపత్రం అందజేసి వారి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.

డిసెంబర్ 1 నుంచి కార్యక్రమం మొదలు పెడతారని అలాగే డిసెంబర్ 7వ తారీఖున ఏలూరు జిల్లాలో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్లో యువత, విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైనటువంటి జగన్మోహన్ రెడ్డి మీద పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసిన శ్రీకాకుళం పార్లమెంటు అధ్యక్షులు కూన రవికుమార్, రాష్ట్ర పార్టీ వజ్జా బాబురావు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు. గోర అనిల్ ఈ కార్యక్రమంలో పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, రెడ్డి శంకర్ , యాల వరుణ్ ,శ్యామలరావు, సాదు అజయ్ , ఎన్ని శ్రీకాంత్ , అనిల్ కోల సింహాచలం ,ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబే దిక్సూచి!

**- వెలగలేరులో భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు పంపిణీ**

**- పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**మైలవరం (చైతన్యరథం):** రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబే దిక్సూచి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామం 5వ క్లస్టర్ 27వ యూనిట్ పోలింగ్ బూత్ 146లో పార్టీ నేతల నేతృత్వంలో కార్యకర్తలతో కలిసి ఓటర్ లిస్టుల వెరిఫికేషన్‌తో పాటు భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టో గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలు సమీపిస్తుండడంతో వైసీపీ నాయకులు సామాజిక యాత్ర అంటూ ప్రజలు మోసం చేయాలని చూస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు వైసీపీకి అన్యాయం చేసిందని ఆరోపించారు. ఏడాదిలోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం జగన్... వాటిని పూర్తి చేయక రైతులకు అన్యాయం చేశారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పోలవరం వంటి ప్రాజెక్టులను పరుగులు పెట్టించారన్నారు. సీఎం జగన్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని దేవినేని ఉమా స్పష్టం చేశారు.



# టీడీపీని గెలిపించడానికి బూత్ కన్వీనర్లు కష్టపడి పనిచేయాలి



**- గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**పిడుగురాళ్ల (చైతన్య రథం) :** బూత్ కన్వీనర్లు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించడానికి కీలకపాత్ర వహించాలని యరపతినేని అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన మాచవరం మండలంలోని క్లస్టర్ ఇన్చార్జీలకు, యూనిట్ ఇన్చార్జీలకు, బూత్ కన్వీనర్లకు ఐటిడిపి కో-ఆర్డినేటర్లకు, నాయకులకు “బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ” కార్యక్రమం పనితీరుపై, ఓటర్ వెరిఫికేషన్ పనితీరుపై సమీక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని 15 రోజుల్లో అన్ని బూతుల్లో 80% త్వరితగతిన పూర్తయ్యే విధంగా చెయ్యాలని, గ్యారెంటీ కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి, 2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ఒక్కో కుటుంబానికి ఎన్ని పథకాలు వర్తిస్తాయో అందరికీ అర్థమయ్యే విధంగా వివరించి, ప్రతీ కుటుంబానికి గ్యారెంటీ కార్డు ఇవ్వాలని, బూత్ కన్వీనర్లు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించడానికి కీలకపాత్ర వహించాలని యరపతినేని అన్నారు. మాచవరం మండలం లోని క్లస్టర్ ఇంచార్జీలకు, యూనిట్ ఇన్చార్జీలకు, బూత్ కన్వీనర్లకు, నాయకులకు పలు సూచనలు చెయ్యడం జరిగింది. అలాగే ఓటర్ వెరిఫికేషన్ లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి కొత్త ఓట్ల నమోదులో గానీ, డిలీషన్స్ లో గానీ జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా పార్టీ బలోపేతానికి అవసరమైన వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.

# టీడీపీకి పెరిగిన ప్రజాదరణ : కాలవ ప్రకటన



**రాయదుర్గం (చైతన్యరథం):** ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం పట్టణంలోని 5వ వార్డులో ఆయన విస్తృతంగా పర్యటించారు. తెలుగుదేశం పార్టీ మినీ మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ రెడ్డి ఆరాచకపాలనతో అన్నివర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. నాలుగున్నరేళ్లలో జగన్ సర్కార్ ఆరుసార్లు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచడంతో సామాన్య ప్రజల జీవనాలు దుర్భరంగా మారాయన్నారు.

నిత్యావసర ధరల పెంపుతో బడుగు, బలహీన వర్గాలపై మోయలేని భారాన్ని వైసిపి ప్రభుత్వం మోపిందన్నారు. నవరత్నాల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి, గెలిచిన జగన్ అరకొర సంక్షేమ పథకాలతో దారుణంగా మోసం చేస్తున్నాడన్నారు. అమాయక ప్రజల్ని మరోసారి మోసగించడానికి ఈ రాష్ట్రానికి మళ్లీ జగన్ కావాలా? అని ప్రశ్నించారు. వైసిపి అరాచకాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడానికే మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్ కావాలా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు,మండల కన్వీనర్ హనుమంత రెడ్డి,5వ వార్డు ఇంఛార్జి కడ్డిపుడి మహబూబ్ బాషా, 5 వ వార్డు బి.ఎల్.ఎ పాండు, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, మైనార్టీ సెల్ జమీల్ ఖాన్, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ బాషా,మాజీ కౌన్సిలర్ కెడిమి సుమలత, పొరాళ్ళ దనార్జున, వై. వెంకటేశులు, ఎస్సీ సెల్ మల్లీ ,పైతోట అంజి, కేడిమి తిప్పేస్వామి, కావలి రవి,అన్నే బసవరాజు, పూజారి శివ, ఆటో వెంకటేశులు, ఏల్లప్ప ప్రహ్లాద,తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు ముస్లిం మైనార్టిలను సన్నద్ధం చేస్తాం

**- గుంటూరులో జరగబోయే ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశం**

**- ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అమీర్ అలీ**

**పల్నాడు (చైతన్యరథం):** గుంటూరులో నేడు జరగబోయే ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమావేశంకు పల్నాడు జిల్లాలో ఉన్న టీడీపీ ముస్లిం, మైనార్టీలు సోదరులు అందరూ వేలాదిగా పాల్గొనాలని ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అమీర్ అలీ పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అమీర్ అలీ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ అలీ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు జరుగుతున్న అన్యాయం పై ప్రధాన చర్చ జరిపి, రాబోయే ఎన్నికలకి ముస్లిం మైనారిటీలను సన్నద్ధం చేస్తామన్నారు. తెలుగుదేశం హయాంలో ముస్లింలకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందనీ, ముస్లింలకు న్యాయం జరగాలంటే మరోసారి టీడీపీని గెలిపించుకోవాలన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు అన్ని రకాలుగా అన్యాయం జరిగిందనీ, ఎన్నో మాయ మాటలు చెప్పి జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు వచ్చే అన్ని పథకాలను రద్దు చేశారనీ, ప్రస్తుతం ఇచ్చే పథకాలు కూడా ఏమాత్రం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలలో ఎన్నో అబద్దాలు ఉంటున్నాయనీ, ఒక కంకణం కట్టుకుని మరీ ముస్లిం మైనారిటీలకు జగన్ అన్యాయం చేస్తున్నారన్నారు. ముస్లింలను ఇంత దారుణంగా మోసం చేసిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనని అన్నారు.




టీడీపీ హయాంలో ఇస్తున్న పథకాల ఫోటోలు చూపించి వైసీపీ నేతలు డప్పు కొట్టుకుంటున్నారనీ విమర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధిలు మన్నాన్ షరీఫ్, షేక్ మిరావలి, మైనారిటీ నాయకులు మొహమ్మద్ రఫీ, మాబు, సైదావలి, బడే బాబు, ఖలీల్, నాగుర్, భాషా , బుల్లెట్ భాషా తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో ప్రజలకు అష్ట కష్టాలే..!

- రాష్ట్రంలో ఉన్న రాక్షస పాలనను అంతమొందించేకు ఐక్య పోరాటం సాగిద్దాం
- రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమండ్రి (చైతన్యరథం):** వైసీపీ నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు కష్టాలే మిగిలాయి తప్ప అభివృద్ధి ఎక్కడా కానరాలేదని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు టీడీపీ – జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా నేడు కడియం మండలం కడియపులంక గ్రామంలో ఒడ్డు కింద రామాలయం నుండి ఇంటింటికి భవిష్యత్ కు గ్యారెంటి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్ ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టోలోని అంశాలు ప్రజలకు వివరించారు.

**ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ..** టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదప్రజలకు అన్ని విధాలా ఆదుకున్నామని, గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని,ప్రజలను గాలికి వదిలేసి అరాచకాలు అక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా చేశారని వైసీపీ ప్రభుత్వం ధరలు పెంచి సామాన్యులకు బతుకు తెరువు లేకుండా చేశారని పథకాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే వైసిపి నాయకులు నెలకు ఎంత ఇస్తున్నారు,దొడ్డిదారిన ఎంత లాగేస్తున్నారో ప్రజలు తెలుసుకోవాలి అని గోరంట్ల అన్నారు.

చంద్రబాబు నాయుడు పేద, బడుగు,బలహీన వర్గాల వారి కోసమే మినీ మేనిఫెస్టోను ప్రకటించారని నేడు చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలయిక రాష్ట్ర అభివృద్ధికి,రాష్ట్ర భవిష్యత్తుకు మేలు చేస్తుంది అని గోరంట్ల అన్నారు.

**ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ..** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక అక్రమాలపై పోరాటం చేసేందుకు టీడీపీతో జనసేన పార్టీ సమన్వయం చేసుకుంటుందని మినీ మేనిఫెస్టోలోని పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నామని రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పరిశీలకులు అంగర రామ్మోహన్ రావు, కడియం మండలం ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్,



కడియం మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అన్నందేవుల చంటి,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్,వైస్ ఎంపీపీ పంతం గణపతి,ప్రత్తిపాటి రామారావు చౌదరి,బోడపాటి గోపి, కడియం మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ జిమ్మి, మార్గాని ఏడుకొండలు,ముమ్మిడి దేవి నాగేశ్వరావు,గుర్రపు సత్యనారాయణ,జాలిది కృపా రావు, బోరుసు వెంకటేశ్వరావు,తలారి మూర్తి, ముత్తా బత్తుల విజయ,వరగోగుల వెంకటేశ్వరరావు తమ్మ నాగేంద్ర,వరగోగుల సత్యనారాయణ,షేక్ సిద్దయ్య మర్రెడీ రమేష్,సత్తి గిరి,దొంతం శెట్టి శ్రీనివాస్, పడమట ప్రసాద్,కోరాడ వెంకటేష్,కోమలి రామకృష్ణ, బొండాడ హేమలత, బండి నాగమణి,బోడపాటి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి

- జిల్లాలో 65 మండలాలు తీవ్రమైన దుర్భిక్షం నెలకొంది
- కరువు నివారణ చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు (చైతన్యరథం):** చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, ఉమ్మడి చిత్తూరు జిల్లా తీవ్రమైన కరువు కోరల్లో చిక్కుకుందని, 65 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం నెలకొందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. కరువు కారణంగా జిల్లాలోని రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ కు సప్తగిరి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిత్తూరు జిల్లా రైతులు కరువు కారణంగా ఆర్థికంగా చితికిపోయారని, పండించిన పంట ఎండిపోవడంతో పాటు గిట్టుబాటు ధరలు లేకపోవడం రైతులను తీవ్రంగా వేధిస్తుందన్నారు. చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు మంచి గుర్తింపు ఉందని... కానీ కరువు కారణంగా పాడి రైతులు విలవిలలాడుతున్నారని అన్నారు. ప్రైవేట్ డైరీల దోపిడీ, మరొవైపు పాడి రైతులకి సరైన ప్రోత్సాహం అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సబ్సిడీ ధరలకే పాడి రైతులకు, పశువులకి మేత అందించడంతో పాటు లీటర్ పాలకు రూ.4 బోనస్ ప్రకటించాలని కోరారు. ప్రస్తుతం పౌల్ట్రీ రైతాంగం కుదులైందని పౌల్ట్రీ రైతులను ఆదుకోవడం కోసం, గిట్టుబాటు ధరలతో పాటు సబ్సిడీ ధరకు విద్యుత్



అందించాలన్నారు. చిన్న, సన్నకారు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడానికి అన్ని రకాల రాయితీలు కల్పించాలన్నారు. పంటలకు, పశువులకు భీమ సౌకర్యం కల్పించడంతో పాటు... కరువు కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఫీజులు మాఫీ చేయాలన్నారు. ఉపాధి కూలీలకు అండగా నిలిచి ప్రోత్సహాకాలు అందించాలన్నారు. నిత్యవసరాల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంచి ఆదుకోవాలన్నారు. చిత్తూరు జిల్లాను పూర్తిగా కరువు జిల్లాగా అధ్యయనం చేయడం కోసం ఒక ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేసి.... ప్రతి మండలాన్ని ప్రతి గ్రామాన్ని పరిశీలించి కేంద్రానికి నివేదిక అందించాలని సప్తగిరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, చిత్తూరు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు

## నిధులు దారి మళ్లింపుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని మోదీ ప్రశ్నించాలి

- ఉపాధి హామీ, 14,15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లించిన జగన్ సర్కార్
- పంచాయతీల నిధుల కోసం రెండో దశ ఉద్యమం చేపడతాం
- వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వెల్లడి



**తిరుపతి (చైతన్యరథం):** రాష్ట్రంలో సర్పంచుల రెండో దశ ఉద్యమం చేపట్టనున్నట్లు పంచా యతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర వ్యవసా ్థపక అధ్యక్షుడు బాబు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, పంచాయితీరాజ్ చాంబర్ ఆధ్వర్యం లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశాలలో ఆయన పాల్గొన్నా రు. రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్రమోదీ.. కేంద్రం నిధుల మళ్లింపుపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించాలన్నారు. ఉపాధి హామీ నిధులు, 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, జలజీవన్ తదితర కేంద్రం నిధులను ముఖ్యమంత్రి జగన్?దారి మళ్లించారని మండిపడ్డారు. కేంద్రం నిధులను మళ్లించి సర్పంచ్‌ల ఖాతాలను ఖాళీ చేశారన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు లేక గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారన్నారు. కేంద్ర బృందం పర్యటించి రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను గుర్తించింద న్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థనుస్థ చిన్నాభిన్నం చేశారని రాజేంద్రప్రసాద్ నిప్పులు చెరిగారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని జగన్మోహన్‌రెడ్డి పాలనలో వాలంటీర్లకు దారాదత్తం చేశారన్నారు. మూడేళ్లుగా రాజీలేని పోరాటం చేసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మి మండిపడ్డారు. ఉద్యమాలపై సమీక్ష చేసి రెండో విడత పోరాటాలు ఉద్ధృతం చేస్తామని లక్ష్మి వెల్లడించారు.

## ప్యాపిలిలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్ (చైతన్యరథం):** ప్యాపిలి పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమం..టీడీపీ అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్,డోన్ నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కమతం కాటమయ్య, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర హాజరయ్యారు. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అప్పుల మంత్రి బుగ్గన కలిసి రాష్ట్రా ప్రజలపై అప్పుల భారం మోపుతు నిత్యావసర వస్తువుల పై ధరలు పెంపు, కరెంట్ బిల్లులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు చేస్తూ సామాన్యుని జీవితంతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి అధిక ధరలు పెంచారని అంతేకాకుండా రాష్ట్ర ప్రజాధనాన్ని దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. కాబట్టీ ప్రతి ఒక్కరు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి డోన్ నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగురవేసి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగం కుదేలు

- ఈనెల 27,28 విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి
- రంగన్నగూడెంలో జరిగిన సన్నాహక సమావేశంలో వెల్లడించిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

**గన్నవరం (చైతన్యరథం):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఈనెల 27,28 తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగే మహా ధర్నాకు రైతులు తరలి రావాలని... కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో రైతుల ఇంటింటి తిరిగి మహా ధర్నా ప్రచార కరపత్రాలు పంపిణీ చేసి, మహాధర్నా, మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అంశమైన వ్యవసాయాన్ని, విద్యుత్ శక్తిని ఆధీనంలోకి



తీసుకుని భారతదేశ వ్యాప్తంగా 24 కోట్ల విద్యుత్ సర్వీసులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టాలని నిర్ణయించిందని దానిలో భాగంగా కేవలం అదనపు రుణాలు తెచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సాగిలపడి ఉమ్మడి 13 జిల్లాల్లో మొత్తం 20 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మెటర్ లు బిగించడానికి టెండర్లు పిలవడం చాలా దారుణం అని ఈ విధానాన్ని కొనసాగిస్తే గొట్టపు బావుల కింద రైతులు వ్యవసాయం చేసుకోలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ విధానాన్ని రద్దుచేసి పాత వ్యవసాయ విద్యుత్ విధానాన్నే కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్తకి మన్నవ ఆర్థిక సాయం



**- పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ**

**గుంటూరు (చైతన్యరథం):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్తకి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీనేత మన్నవ మోహనకృష్ణ ఆర్థిక సాయం అందజేశారు. పశ్చిమ నియోజకవర్గంలోని 52వ డివిజన్ కు చెందిన టీడీపీ సెక్రటరీ రాజేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. విషయం తెలుసుకున్న మన్నవ మోహనకృష్ణ స్వయం గా బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబసభ్యులను అడిగి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసు కున్నారు. మెరుగైన చికిత్స తీసుకోవాలని రాజేశ్వర రావుకు సూచిం చిన ఆయన... పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. టిడిపి అభ్యున్నతికి పాటుపడుతున్న రాజేశ్వరరావు త్వరగా కోలుకోవాలని, తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని మోహనకృష్ణ ఆకాంక్షించారు. టిడిపి కార్యకర్తల సంక్షే మానికి చంద్రబాబు, లోకేష్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారన్నారు. కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు.

## ఎవరు హత్యలు చేశారో..

# కేసుల్లో ఉన్నారో అందరికీ తెలుసు!

- నువ్వు, నీ సోదరులు కోర్టు కేసుల నుంచి తప్పించుకుంటున్నారు
- నువ్వా.. పరిటాల కుటుంబం గురించి మాట్లాడేది
- రోడ్లు వేయమంటే.. పక్కదారి పట్టించే మాటలెందుకు
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



**రాప్తాడు (చైతన్యరథం):** నియోజకవర్గంలో ఎవరు హత్యలు చేశారో.. ఎవరు హత్య కేసుల్లో ఉన్నారో.. ఇప్పటికీ కోర్టులకు హాజరుకాకుండా తిరుగుతున్నది ఎవరో జిల్లా ప్రజలందరికీ తెలుసునని.. మాజీ మంత్రి పరిటాల సునీత.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేటలో 5వరోజు బాబు ష్యూరిటీ– భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యారణ్య నగర్‌లో స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో ఉమ్మడి మ్యానిఫె స్టోపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. కొందరు కాలనీ వాసులు స్థానికంగా ఉన్న సమస్యలను సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలనీల్లో రోడ్లు, ఇతర సౌకర్యాలు లేవని మేము మాట్లాడితే.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి హత్యలు, కేసుల గురించి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. నువ్వు నాలుగు కోట్ల సంక్షేమం అందించామని చెబుతున్నావ్.. మరి నాలుగు లక్షలు ఖర్చుతో రోడ్డు వేయించలేవా అంటూ నిలదీశారు. గతుకుల రోడ్లు ఉన్నాయంటూ స్వయంగా ఎమ్మెల్యేనే చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సమస్యల గురించి మాట్లడకుండా పరిటాల కుటుంబాన్ని విమర్శించేందుకే సమయం కేటాయిస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన హత్య కేసులు ఇంకా కోర్టుల్లో నడుస్తున్నాయని.. వాయిదాలకు కూడా సరిగా వెళ్లకుండా తప్పించుకుంటున్న మీరా మా కుటుంబం గురించి మాట్లాడేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఎన్ని రోజులు పరిటాల కుటుంబం గురించి మాట్లాడుతూ కాలం గడుపుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా రాప్తాడులో సెటిల్మెంట్లు, దందాలు చేస్తున్నారనేది అందరికీ తెలుసన్నారు. మీరు మీ సోదరులు చేస్తున్న దౌర్జన్యాలు ఏ గ్రామంలో అడిగినా చెబుతారని.. మరీ ముఖ్యంగా మీ పార్టీ నేతలే చెబుతారన్నారు. అలాంటి మీరు మా పాలన గురించి మాట్లాడుతారా అంటూ విమర్శించారు. మా ఇంటి వద్దకు ఎవరొచ్చినా.. మంచిగా మాట్లాడే పద్ధతి మాకుందని.. మీలాగా మీ గెలుపు కోసం కృషి చేసిన వారినే పట్టించుకోకుండా అవమానించే సంస్కృతి మాది కాదన్నారు. నియోజకవర్గంలో ఎవరేం చేశారో.. ప్రజలకు ఎవరు ఎంత మంచి చేశారో వచ్చే ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారని సునీత అన్నారు.

# కైలే అనిల్ అరాచకాన్ని ఓడించి తీరుతాం!



**- పామర్రు ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 30 కుటుంబాలు**

**పామర్రు (చైతన్యరథం):** ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక ప్రజల్ని గాలికొదిలిసేన నియోజకవర్గ అధికార పార్టీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అరాచకాన్ని అనగదొక్కి తీరుతామని టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా వెల్లడించారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి ప్రజల బాధలు పట్టించుకోవడం లేదని, స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కి ప్రజల సమస్యలు పట్టడం లేదని, ఇలాంటి ఎమ్మెల్యే మాకు వద్దు అంటూ.. పామర్రు టౌన్ కుర్మాపురంకు చెందిన 30 కుటుంబాలు శనివారం వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. జగన్ అనే అరాచకాన్ని రాష్ట్రం నుండి తరిమెందుకు శక్తివంచన లేకుండా పని చేస్తామని వారు ఈ సందర్భంగా కుమార్ రాజాకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దారం.రామాంజనేయులు, సూదులుగంటి వాసు, సూదులుగంటి లక్ష్మణరావు, లంకపల్లి శ్రీనివాస రావు, కొలుసు బాలాజి, దేవదత్తం, రుద్రుపాటి ప్రసాద్, పిన్నిబోయిన శ్రీను, కోలుసు గోపాలకృష్ణ, గొట్టిపాటి లక్ష్మీదాస్, కెదరాసిపల్లి శ్రీను, సందీప్, చాట్ల, రమేష్, దాడి పవన్, దోవ వేణు, దాలిపర్థి ప్రసాద్, గంటయ్య, గొరుముచి రాము, కాకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి

# వైసీపీ ప్రభుత్వం కూలటం ఖాయం!

**- బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**



బాపట్ల (చైతన్యరథం): రాబోయే ఎన్నికలలో ప్రజా ఆగ్రహానికి వైసిపీ ప్రభుత్వం కులాటం ఖాయమని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యమని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే – నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని 6వ వార్డ్‌లో నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు ఇస్తు వారికీ చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వేగేశన వివరించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ.. రాష్ట్రములో వైసిపీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కోక్క ఏడాదికి 15వేల రూపాయలు అందజేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18ఏళ్లు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు 1500 ఇస్తామన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి 3గ్యాస్ సిలెండర్ లు ఉచితంగా అందజేస్తామన్నారు. మరలా చంద్రబాబుని గెలిపించుకొని ముఖ్యమంత్రి ని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

# బీసీల వెన్ను విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం



- బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి, బీసీల సంక్షేమం పట్టదా..?
- గిద్దలూరు నియోజకవర్గంలో బీసీ భవనాలు ఎందుకు పూర్తి చేయలేకపోయారు
- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

**గిద్దలూరు (చైతన్యరథం):** నాడు ఎన్నికల ప్రచారంలో బీసి సోదరులకు అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసిలను వెన్నుపోటు పొడిచాడని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి, జగన్ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైసీపీ పాలనలో బీసీల పై జరుగుతున్న దాడులను అన్యాయాలను ఖండిస్తూ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాడు బీసీ కార్పొరేషన్ లను ఏర్పాటు చేస్తామని మాయ మాటలు చెప్పి నామమాత్రపు పదవులను మాత్రమే బీసిలకు కేటాయించారని, ఈ నాలుగున్నర ఏళ్ళలో బీసీ సోదరులకు ఒక్క సబ్సిడీ ఋణం కూడా మంజూరు చేయలేదని, నాడు తెలుగుదేశం హయాంలో ఆదరణ పథకం ప్రవేశపెడితే జగన్ రెడ్డి రద్దు చేశాడని, గిద్దలూరు పట్టణంలో బీసీ భవనం నిర్మాణం కొరకు తెలుగుదేశం హయాంలో రూ. 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తే ఈ వైసీపీ పాలకులు ఆ నిధులను పక్కదారి పట్టించి బీసీల పై కపట ప్రేమ చూపించారన్నారు. బీసిలకు 34%శాతం ఉన్న రిజర్వేషన్లను 24% శాతానికి తగ్గించి రాజ్యాంగ పదవులకు దూరం చేశారని, బీసిలను తెలుగుదేశం పార్టీ అన్నీ రంగాల్లో ముందు ఉంచితే, జగన్ రెడ్డి అన్నీ రంగాల్లో నట్టేట ముంచాడని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీసిల పై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టటమే పనిగా పెట్టుకున్నారని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో బీసిలంతా ఏకమై జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, 2వ వర్డ్ కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, కొంగలవీడు సర్పంచ్ భూపాల్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బయలడుగు బాలయ్య యాదవ్, జిల్లా బీసీ సాధికార సభ్యులు పసుపుల ప్రసాద్, రాజు మరియు నియోజకవర్గ బీసీ నాయకులు పాల్గొన్నారు...



**పల్నాడు జిల్లా,వినుకొండ నియోజకవర్గం,శావల్యాపురం మండలం, కారుమంచి గ్రామంలో బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఇంటింటికీ తిరిగి వివరిస్తున్న పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.**

# బీజేపీ హామీ ఇచ్చిందంటే నిలబెట్టుకుంటుంది: మోదీ

- బీజేపీ అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని పునరుద్ఘాటన
- మాదిగ సామాజిక వర్గానికి తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ



కామారెడ్డి: మోదీ గ్యారెంటీ అంటే గ్యారెంటీకే గ్యారెంటీ అని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే బీసీని సీఎం చేస్తామని మాటఇచ్చామని దానిని నిలబెట్టుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. శనివారం తెలంగాణలోని కామారెడ్డిలో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పలు మార్లు నా కుటుంబ సభ్యులారా అంటూ ప్రసంగించారు. కేంద్రంలో తనలాంటి ఓ బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీదే అన్నారు. బీజేపీ మాట ఇచ్చిందంటే నెరవేరుస్తుందన్నారు. కేంద్ర కేబినెట్లో అత్యధికమంది బీసీలకు ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. కానీ దళితుడిని సీఎంగా చేస్తానని చెప్పిన కేసీఆర్... ఆ హామీని నెరవేర్చలేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు.

తెలంగాణ వచ్చినప్పుడల్లా ఇక్కడి ప్రజల్లో ఆశలు కనిపిస్తున్నాయని, ఇది మార్పుకు నిదర్శనమన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా తమ మేనిఫెస్టో ఉందని తెలిపారు. బీజేపీ చెప్పింది చేసి తీరుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, రైతులకు గిట్టుబాటు ధర, సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్, రామమందిర నిర్మాణం... ఇలా ప్రతి హామీని నిలబెట్టుకున్నామన్నారు. తెలంగాణలో పసుపు బోర్డు, గిరిజనులకు యూనివర్సిటీ వంటి తదితర హామీని కూడా నిలబెట్టుకున్నామన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ నుంచి విముక్తి కలిగించాలని పిలుపునిచ్చారు.

ఎవరికైనా డబ్బులు అవసరమైతే ఏటీఎం వద్దకు వెళ్తారని, కానీ బీఆర్ఎస్ మాత్రం కొత్త నీటి పారుదల ప్రాజెక్టులు చేపడుతుందని విమర్శించారు. బీఆర్ఎస్‌కు డబ్బులు అవసరమైతే కొత్త పథకాలు వస్తాయని ఎద్దేవా చేశారు. అవినీతి డబ్బు బీఆర్ఎస్ నేతల జేబుల్లోకి వెళ్తోందన్నారు. బీసీలకు,దళితులకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై యువత చాలాకోపంతో ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ తీరుతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని ధ్వజమెత్తారు. ఆ రెండు పార్టీలు బీసీలకు, దళితులకు ఏమీ చేయ లేవన్నారు.

టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా పేరు మార్చుకున్నంత మాత్రాన వారు చేసిన అవినీతి రూపుమాసిపోదన్నారు. అలాగే యూపీఏ నుంచి 'ఇండియా' అని మార్చుకున్నంత మాత్రానవారి తీరు మారదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో ఉన్న కామన్ పాయింట్ అవినీతి అని ధ్వజమెత్తారు. తెలంగాణ రైతుల నుంచి బాయిల్డ్ రైస్ కొనుగోలు చేస్తామని చెప్పారు. కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, వీరిద్దరూ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ప్రజలు వారికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. రెండుచోట్ల పోటీ చేస్తున్నారంటే వారిలోని నిరాశ మనకు అర్థమవుతోందన్నారు. పేదల కోసం పని చేసే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. బీజేపీకి ఒక సమయంలో దేశంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని, ఆ సమయంలో తమను విపక్షాలు ఎగతాళి చేశాయన్నారు. ఇద్దరు ఎంపీలు ఉన్నప్పుడు అందులో తెలుగు ప్రజలు ఇచ్చిన సీటు ఒకటి అని గుర్తు చేశారు. ఇప్పుడు మీ దయవల్ల 300కు పైగా ఎంపీ స్థానాలు సాధించామన్నారు.

**మాదిగ సామాజిక వర్గానికి మరోసారి హామీ**

ఈ తెలంగాణ అభివృద్ధి యాత్రలో మాదిగ సమాజ వర్గానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. వారికి న్యాయం చేసే బాధ్యతను బీజేపీ తీసుకుందని చెప్పారు. మాదిగల సాధికారతకు కోసం మేం కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నామని హామీ ఇచ్చారు. మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన అంశం సుప్రీంకోర్టులో ఉందని, అక్కడ మీకు న్యాయం జరిగేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి నిన్న తాను అధికారులతో మాట్లాడానన్నారు. ఇప్పటికే కమిటీ ప్రకటించామని, వారికి న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ చెబుతున్న మార్పు ఆరు నెలలకో సీఎంను మార్చడమే: కేటీఆర్

కామారెడ్డి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి కొనుగోళ్లు చేయడం అలవాటేనని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం ఆయన కామారెడ్డి జిల్లా బిక్క నూరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... రైతులకు మూడు గంటల విద్యుత్‌చాలని కాంగ్రెస్‌పార్టీ చెబుతోందని, అలాంటి పార్టీని గెలిపిస్తే అంతేసంగతులు అన్నారు. కాంగ్రెస్ మార్పు అని అంటోందని..అంటే ఆమార్పు ఆరునెలలకు ఓసారి ముఖ్యమంత్రిని మార్చడమేనని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్ కౌంటర్లు, అరాచకాల పాలన తీసుకు వస్తారా? అని మండిపడ్డారు.

మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత కొత్త రేషన్‌కార్డులు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణను సాధించారని చెప్పారు. మనందరి కోసం పద్నాలు గేళ్ల పాటు ఢిల్లీ రాక్షసులతో పోరాడారన్నారు. 65ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని పనులు ఈ తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కొంతమంది లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తున్నారని,అసైన్డ్ భూములు ఉన్న వారికే పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మళ్లీ గెలిచాక పెన్షన్ పెంచుతామన్నారు. ఏ రాష్ట్రంలోను బీడీ కార్మికులకు పెన్షన్‌ఇవ్వరని, కేసీఆర్ ఇస్తున్నారన్నారు.

**పీవీకి కాంగ్రెస్ చేసిన అవమానం ప్రియాంకకు తెలియదా?**

దివంగత పీవీ నరసింహారావు అంటే సోనియాగాంధీకి అభిమానమని ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్‌ఇచ్చారు. పీవీ నరసింహారావుకు కాం గ్రెస్‌పార్టీ చేసిన అన్యాయం గురించి ఆమెకు తెలియకపోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. పీవీకి కాంగ్రెస్ తీవ్ర అన్యాయంచేసిందని, అవమానించిందని మండిపడ్డారు. మన మంతా అభిమానించే వ్యక్తి పీవీ...భూమి పుత్రుడు...తన జీవితమంతా కాంగ్రెస్‌పార్టీ కోసం సేవచేసిన అలాంటి మానవతామూర్తి, అలాంటి వ్యక్తిని కాంగ్రెస్‌పార్టీ దారుణంగా అవమానించిందన్నారు.

1996లో సిట్టింగ్ ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావుకు ఎంపీ టికెట్ నిరాకరించి...కాంగ్రెస్ ఘోరంగా అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీవీ మరణించినప్పుడు కనీసం దేశ రాజధాని ఢిల్లీలో 24అక్బర్ రోడ్డులోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలోకి ఆయన భౌతికకాయాన్ని అనుమతించకుండా అవమానించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ చరిత్ర గురించి ప్రియాంకాగాంధీకి అవగాహన లేకపోవడం దారుణమన్నారు. పీవీ కుటుంబానికి రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం: రాహుల్

నిజామాబాద్: ఈ రోజు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణను పరిపాలిస్తున్నారంటే అందుకు కారణం సోనియాగాంధీయేనని, ఆమె దయ వల్ల, రాజ్యాంగం దయవల్ల, పార్లమెంటరీ సిస్టం వల్ల రాష్ట్రం వచ్చిందని గుర్తుంచుకోవాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా బోధన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. పేదల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ రోజు అక్రమాలు చేసి సంపాదిస్తున్న డబ్బు అంతా కేసీఆర్ ఇంటికి చేరుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, నేతల వద్ద కూడా ఈ అక్రమార్జన ఉందన్నారు.తెలంగాణ ఇచ్చేటప్పుడు ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించలేదన్నారు. ఇక్కడి యువత కలలను, ఆశయాలను బీఆర్ఎస్ నాశనం చేసిందన్నారు.

కుటుంబ పాలన, అవినీతి పాలన వల్ల తెలంగాణ ఎంతో నష్టపోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కనిపించడంలేదని ఆరోపించారు. తెలంగాణలో ల్యాండ్,శాండ్, వైన్స్ మాఫియా పెరిగిందని, ఆ డబ్బంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికే చేరిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా దోచుకున్నారని ఆరోపించారు. దొరల పాలనను అంతం చేసి ప్రజాపాలనను తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పాలనలో గ్యాస్ సిలిండర్ ధర రూ.1,200కు పెరిగిందని మండిపడ్డారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఆ వర్గానికి ఖర్చు చేయడం లేదన్నారు.

యాభై ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేయలేదని కేసీఆర్ చెబుతున్నారని, కానీ ఆయన చదువుకున్న స్కూల్, కాలేజీ అదే పార్టీ కట్టిందని గుర్తుంచుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఐటీ నగరంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ అన్నారు. దళితబంధు పథకంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రూ.3లక్షల కమీషన్లు



తీసుకున్నారని ఆరోపించారు. పేదల భూములు లాక్కోవడానికే కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకు వచ్చిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలను హామీలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ మళ్లీ గెలిచాక 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు.

## తెలంగాణ యువతకు ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ గెలవాలి: ప్రియాంక

ఖమ్మం: తెలంగాణ యువతకు ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ రోడ్ షో శనివారం విజయవంతంగా జరిగింది. అశేష ప్రజానీకం ప్రియాంకకు ఘనస్వాగతం పలికింది. పాలేరు నియోజకవర్గం పెద్దతండా వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రియాంక పలు మార్లు తెలుగులో మాట్లాడారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి అంటూ పదే పదే తెలుగులో ప్రసంగించారు. జై తెలంగాణ అంటూ తెలుగులో నినదించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అశేషజనవాహిని హర్షధ్వానాల నడుమ ప్రియాంకా గాంధీ ప్రసంగం కొనసాగింది. ప్రియాంక గాంధీ ప్రసంగాన్ని భట్టి విక్రమార్క తెలుగులో వివరించారు.



మీరు చూపించిన అభిమానానికి ధన్యవాదాలు. కేసీఆర్ మీకుఉద్యోగాలు ఇచ్చారా..ఆయన కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. మీకు ఉద్యోగాలు కావాలా?. బీఆర్ఎస్‌ను తప్పించండి. మీకు ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి. తెలంగాణ రాష్ట్ర రైతులు, ఆడబిడ్డలు, యువత ఈ రాష్ట్రాన్ని తెచ్చుకుంది. మీ అందరికీ ఒక కల ఉంది ఆ కల నెరవేరాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి. 10 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను భ్రష్టు పట్టించింది. ఎక్కడెక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందో అక్కడ ఉద్యోగాలు వచ్చాయి... ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. మీరందరూ ఎలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటే అందరికీ ఉద్యోగాలు, ఇళ్ళు, వచ్చే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలి. అలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే రైతుల రుణాలు మాఫీ అవుతాయి. శక్తివంతమైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మిమ్మల్ని కోరుతున్నా. భారీ మెజారిటీతో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలి. మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలి. పొంగులేటి శ్రీనివాస రెడ్డిని, తుమ్మల నాగేశ్వరరావును, భట్టి విక్రమార్కను భారీ మెజారిటీతో గెలిపించండి" అని ప్రజలను ప్రియాంక కోరారు.

## ఎన్నికల సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకే అనుకూలం

- పదేళ్ల పాటు మోదీ, కేసీఆర్ ఆస్తులు పంచుకున్నారు
- మాజీ ఐఏఎస్ ఏకే గోయల్ ఇంటి నుంచి వెయ్యి కోట్ల పంపిణీ జరిగింది
- కోమటిరెడ్డి ఫోన్ నుంచి వంద సార్లు ఫోన్ చేసినా వికాస్ రాజ్ ఎత్తలేదు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: మాజీ ఐఏఎస్ అధికారి ఏకే గోయల్ ఇంట్లో బీఆర్ఎస్ కు చెందిన కోట్లాది రూపాయలను ఉంచారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే గోయల్ ఇంటి నుంచి రూ. 1,000 కోట్లు పంపిణీ జరిగిందని చెప్పారు. ఆయన ఇంట్లో ఇంకా రూ. 300 కోట్లు ఉన్నాయని అన్నారు. ఈ విషయం గురించి చెప్పడానికి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫోన్ నుంచి వంద సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదని మండిపడ్డారు. వికాస్ రాజ్ తో మాట్లాడేందుకు ఇద్దరు ఎంపీలం ప్రయత్నించినా అందుబాటులోకి రాలేదని చెప్పారు. ఏకే గోయల్ ఇంట్లో ఏమీ లేదని చెప్పేందుకు



ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

వైన్ షాపులు, బెల్ట్ షాపులు పెట్టి ఉద్యోగాలు ఇచ్చామని చెపుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ జేసీబీ, క్రేన్ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేవదని అన్నారు. పదేళ్ల పాటు మోదీ, కేసీఆర్ ఆస్తులు పంచుకున్నారని చెప్పారు. కేసీఆర్ కోరిక మేరకే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిని చేశారని అన్నారు. ఎన్నికల సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. ఓటుకు రూ.10 వేల పంచేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు ఇదే చివరి రైతు బంధు అని చెప్పారు.

## తేజస్ యుద్ధవిమానంలో

# విహరించిన ప్రధాని మోడీ

**బెంగళూరు :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్ణాటక లో పర్యటిస్తున్నారు. శనివారం ఆయన బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ లో విహరించారు. ఆ ఫొటోలను ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. "తేజస్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేశాను. ఈ అనుభవం చాలా అద్భుతంగా ఉంది. ఈ ప్రయాణంతో మన స్వదేశీ సామర్థ్యంపై నా విశ్వాసం మరింత పెరిగింది. మన దేశ శక్తి సామర్థ్యాల పట్ల నాకు గర్వంగా ఉంది. ఇది మన శాస్త్రవేత్తల కృషి అంకితభావానికి నిదర్శనం. స్వావలంబనలో మనం ప్రపంచంలో ఎవరి కంటే తక్కువ కాబోమని నేను గర్వంగా చెప్పగలను. భారత వాయుసేన, డీఆర్‌డీవో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ హాల్‌కు హృదయపూర్వక అభినందనలు" అని మోదీ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తయారీ యూనిట్‌ను ప్రధాని పరిశీలించారు.

ఎయిర్‌ఫోర్స్, భారత నేవీ వినియోగిస్తున్న తేజస్ ట్విన్ సీట్ ట్రైనర్ వేరియంట్‌లో ప్రధాని నేడు విహరించారు. ఈ తేలికపాటి యుద్ధ విమానాన్ని తొలుత వాయుసేన కోసం హాల్ రూపొందించింది. ఆ



తర్వాత గ్రౌండ్ మారిటైమ్ ఆపరేషన్స్ కోసం నావెల్ వేరియంట్‌ను కూడా పరీక్షిస్తున్నారు. ఇక్క ఈ ఏడాది జూన్‌లో ప్రధాని మోదీ వాషింగ్టన్ పర్యటన సందర్భంగా... హాల్ అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) మధ్య కీలక ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. జీఈ ఏరోస్పేస్‌కు చెందిన ఎఫ్414 ఇంజిన్లను హెచ్‌ఏఎల్‌తో కలిసి భారత్‌లో తయారు చేసేందుకు ఒప్పందం కుదిరింది. ఈ ఇంజిన్లను తేజస్ మార్క్-2 యుద్ధవిమానాల్లో అమర్చనున్నారు.

## రాజస్థాన్‌లో 68 శాతంపైగా పోలింగ్



**జైపూర్:** రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ స్థానాలకు గాను 199 అసెంబ్లీ స్థానాలకు శనివారం ప్రశాంత వాతావరణం మధ్య పోలింగ్ జరిగింది. సాయంత్రం ఐదు గంటల ప్రాంతానికి దాదాపు 68 శాతం దాకా పోలింగ్ నమోదైంది. మరో గంటపాటు అంటే సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. కాబట్టి దాదాపు 70 శాతానికిపైగా పోలింగ్ నమోదయ్యే అవకాశముంది. కరన్‌పూర్‌లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కూనర్ చనిపోవడంతో ఆ స్థానంలో మాత్రం ఎన్నికలను వాయిదా వేశారు. ఈ ఎన్నికల్లో 1862 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 5.25 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.71 కోట్ల మంది 18 నుండి 30 ఏళ్ల వయస్సులోపువారు ఉన్నారు.

1993 నుండి రాజస్థాన్‌లో ప్రతి ఐదేళ్లకొకసారి ప్రభుత్వం మారడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి మాత్రం మెజీషియన్‌గా పేరుగాంచిన అశోక్ గెహ్లాట్ చరిత్రను మారుస్తాడని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కాగా అన్నీ తానై ప్రధాని మోదీ నిర్వహించిన ఎన్నికల ప్రచారం తమను గెలుపు తీరాలకు చేరుస్తుందని బీజేపీ నమ్ముతోంది. వచ్చే నెల 3వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## ఉత్తరకాశీ టెన్నెల్ వద్ద నిలిచిపోయిన రెస్క్యూ పనులు



**- నేటి నుండి మాన్యువల్ డ్రిల్లింగ్**

**ఉత్తర్‌కాశీ:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీ సిల్క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను కాపాడేందుకు చేపట్టిన సహాయక చర్యలకు మరోసారి అవాంతరం ఏర్పడింది. ఇక్కడ డ్రిల్లింగ్ చేపట్టిన ఆగర్ మెషిన్‌కు శుక్రవారం రాత్రి శిథిలాల్లోని ఇనుపపట్టీ అడ్డుపడింది. దీంతో ఆగర్ యంత్రం బ్లేడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ప్రస్తుతం అది పనికిరాకుండా మారడంతో ప్రత్యామ్నాయ మార్గంలో మాన్యువల్ డ్రిల్లింగ్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. గత కొద్ది రోజులుగా సొరంగం వద్దే తాత్కాలిక అధికార కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం పుష్కర్ సింగ్ ధామి.. శనివారం సొరంగం లోపలికి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "సిల్క్యారా సొరంగంలో ఇరుక్కుపోయిన ఆగర్ మెషిన్ బ్లేడ్లను కట్ చేసేందుకు ప్లాస్మా కట్టర్‌ను వినియోగించాలి. దాన్ని హైదరాబాద్ నుంచి విమాన మార్గంలో తీసుకొస్తున్నాం. ఈ రాత్రికి అది డేహ్రాడూన్ చేరుకుంటుంది. రేపు ఉదయం మాన్యువల్ డ్రిల్లింగ్‌ను ప్రారంభించే అవకాశాలున్నాయి" అని సీఎం పుష్కర్ సింగ్ ధామి మీడియాకు వెల్లడించారు. గత 18 రోజులుగా కార్మికులు సొరంగంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. మొత్తం మీద ఇప్పటి వరకూ 48.6 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరగ్గా, 48.8 మీటర్ల వరకూ కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 800 ఎంఎం వ్యాసం గల స్టీలు పైపుల ఏర్పాటు పూర్తయింది. కార్మికులను చేరుకునేందుకు మరో 18 మీటర్ల పైపును అమర్చాల్సి ఉందని ఎన్‌హెచ్ఐడీసీఎల్ ఎండీ మహమూద్ అహ్మద్, రాష్ట్ర నోడల్ నీరజ్ ఖైర్వాల్ వెల్లడించారు. అయితే, మాన్యువల్ డ్రిల్లింగ్‌తో ఈ రెస్క్యూ కాస్త ఆలస్యంగా కానున్నట్లు తెలుస్తోంది.

## మెట్రోలో భిక్షాటన...

**- యువకుడికి జరిమానా**

**బెంగళూరు:** బెంగళూరు మెట్రో రైలులో భిక్షాటన చేస్తున్న ఓ యువకుడిని బీఎంఆర్‌సీఎల్ భద్రతా సిబ్బంది పట్టుకుని రూ.500 జరిమానా విధించారు. మెట్రోలో భిక్షాటనపై నిషేధం అమల్లో ఉంది. కొప్పళకు చెందిన మల్లికార్జున (20) అనే యువకుడు మెడలో నేను చెవిటి, మూగ అనే బోర్డు తగిలించుకుని భిక్షాటన చేసేవాడు. కొందరు ప్రయాణికుల ఫిర్యాదుతో మెట్రో భద్రతా సిబ్బంది యశ్వంతపుర స్టేషన్‌లో అదుపులోకి తీసుకుంది. నిజంగానే చెవిటి, మూగవాడని నిర్ధారించుకున్నా మరోసారి ఇలా చేయవద్దని హెచ్చరించి వదిలేశారు. జరిమానాగా రూ.500 వసూలు చేశారు.

## మహదేవ్ యాప్ కేసులో ఊహించని మలుపు

**- ఛత్తీస్‌గఢ్ సీఎంకు డబ్బులు ఇవ్వలేదన్న క్యాష్ కొరియర్**

**ఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల వేళ తీవ్ర కలకలం సృష్టించిన మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసు ఊహించని మలుపు తిరిగింది. ఈ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్‌కు రూ.508 కోట్ల మేర ఇచ్చినట్లు ఈడీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన ఓ 'కొరియర్' తన వాంగ్మూలంలో ఈ విషయాన్ని చెప్పినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. అయితే, ఇప్పుడా కొరియర్ మాట మార్చాడు. తాను ఏ రాజకీయ నేతకు డబ్బులు డెలివరీ చేయలేదని తెలిపాడు. ఈ కేసులో తనను కావాలనే ఇరికించారని ఆరోపిస్తూ జైలు నుంచే ఈడీ డైరెక్టర్‌కు లేఖ రాశాడు. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు రోజుల ముందు నవంబరు 3న మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు 'క్యాష్ కొరియర్' అసిమ్ దాస్‌ను అరెస్టు చేశారు. అనంతరం అతడి ఇళ్లు, కారులో సోదాలు జరిపి దాదాపు రూ.5 కోట్లకుపైగా నగదును సీజ్ చేశారు. ఈ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి బఘేల్‌కు రూ.508 కోట్ల మేర ఇచ్చారని అసిమ్ దాస్ విచారణలో వెల్లడించినట్లు ఈడీ తెలిపింది. సీజ్ చేసిన డబ్బును ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న ఎన్నికల ఖర్చు కోసం యాప్ ప్రమోటర్లు ఒక రాజకీయ నేతకు డెలివరీ చేసేందుకు పంపించినట్లు అసిమ్ దాస్ అంగీకరించాడని దర్యాప్తు సంస్థ తెలిపింది. దీంతో ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. అయితే, ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ ఆసిమ్ దాస్ తాజాగా ఈడీ డైరెక్టర్‌కు లేఖ రాశాడు. అధికారులు తన వాంగ్మూలాన్ని ఇంగ్లీష్‌లో రాశారని, ఆ భాష తనకు అర్థం కాలేదని పేర్కొన్నాడు. ఆ వాంగ్మూలంపై తనతో బలవంతంగా సంతకం చేయించారని ఆరోపించాడు. ఈ కేసులో తనను కావాలనే ఇరికిస్తున్నారని పేర్కొన్నాడు. "బెట్టింగ్ యాప్ ప్రమోటర్లలో ఒకడైన శుభమ్ సోని నా చిన్ననాటి స్నేహితుడు. అతడి బలవంతం మేరకు అక్టోబరులో రెండు సార్లు దుబాయికి వెళ్లా. ఛత్తీస్‌గఢ్‌లో నిర్మాణ



వ్యాపారం మొదలు పెడతానని సోని చెప్పాడు. అందుకు నన్ను సాయం చేయమన్నాడు. బిజినెస్‌కు డబ్బు కూడా తనే పంపిస్తానన్నాడు. ఒక రోజు నేను రాయ్‌పుర్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన తర్వాత కారు తీసుకుని ఓ హోటల్‌కు వెళ్లమని సోని చెప్పాడు. అతడు చెప్పిన ప్రాంతంలో కారు ఆపిన తర్వాత ఓ వ్యక్తి వాహనంలోనికి వచ్చి డబ్బుల బ్యాగులు పెట్టి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కాసేపటికే నేను ఉంటున్న హోటల్ గదికి ఈడీ అధికారులు వచ్చి అరెస్టు చేశారు. అప్పుడే నన్ను ఇరికించారని అర్థమైంది. అంతేగానీ, నేను ఏ రాజకీయ నేతకు డబ్బులు డెలివరీ చేయలేదు" అని దాస్ తన లేఖలో పేర్కొన్నాడు. మహదేవ్ బెట్టింగ్ యాప్‌పై ఇటీవల ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సౌరభ్ చంద్రశేఖర్, రవి ఉప్పల్ దుబాయ్ కేంద్రంగా ఈ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో మనీలాండరింగ్ కార్యకలాపాలను ఇటీవల ఈడీ గుర్తించింది. ఈ కేసులో పలువురు బాలీవుడ్ ప్రముఖులను కూడా దర్యాప్తు సంస్థ విచారించింది.

## ప్రధాని పర్యటనలో భద్రతా లోపం...

**- బఠిండా ఎస్‌పి సస్పెండ్**

**చండీఘఢ్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2022 జనవరి 5న పంజాబ్ లో జరిపిన పర్యటనలో భద్రతా లోపం పై బఠిండా ఎస్‌పీ గుర్బిందర్ సింగ్ సంఘాను సస్పెండ్ చేశారు. పంజాబ్ హోం మంత్రిత్వ శాఖ శనివారంనాడు ఈ విషయం తెలిపింది. ఫెరోజ్‌పూర్‌లో ఎస్‌పీ ఆపరేషన్స్ కోసం నియమించిన గుర్బిందర్ సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్టు పేర్కొంది. ప్రధానమంత్రి 2022 జనవరి 5న ఫెరోజ్‌పూర్ నుంచి హుస్సైనివాలా వెళ్తుండగా భద్రతా లోపం తలెత్తింది. ఉదయం 5 గంటలకు బఠిండా చేరిన ప్రధాని అక్కడి నుంచి హుస్సైనివాలాలోని జాతీయ అమరవీరుల స్మారకం వద్దకు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో మోదీ ప్రయాణించారు. అమరవీరుల స్మారకానికి 30 కిలోమీటర్ల దూరంలో ఒక ఫ్లై ఓవర్ దగ్గరకు ఆయన కాన్వాయ్ వచ్చేసరికి కొందరు ఆందోళనకారులు రోడ్లను దిగ్బంధం చేశారు. దీంతో ఫ్లై ఓవర్ పైనే ప్రధాని 15 నుంచి 20 నిమిషాల పాటు ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆయన ముందుగా అనుకున్న కార్యక్రమానికి, ర్యాలీకి హాజరుకాకుండానే పంజాబ్ నుంచి వెనక్కి తిరిగి వచ్చేశారు. 2022 జనవరిలో కాంగ్రెస్ నేత చరణ్ జిత్ సింగ్ చన్నీ పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో జరిగిన భద్రతా వైఫల్యంపై పలువురు రాష్ట్ర అధికారులను సుప్రీంకోర్టు నియామక కమిటీ తప్పుపట్టింది. 22 నెలల అనంతరం దీనిపై పంజాబ్ సర్కార్ చర్య తీసుకుంటూ బఠిండా ఎస్‌పీని సస్పెండ్ చేసింది.



## ఇటలీలో పెలినా చెందిన మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం



ఇటలీలోని సిసిలీ తూర్పు తీరంలో ఉన్న 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం.. ప్రపంచంలోని అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటి. ఏడాదికి ఒకసారైనా విస్ఫోటం చెందుతుందని స్థానికులు చెబుతారు

ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. యూరప్‌లో అత్యంత ఎత్తైన అగ్నిపర్వతం ఇది. దీని నుంచి లావా బయటకొస్తోంది. అక్కడి ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



ఈ అగ్నిపర్వతానికి ప్రధానంగా ఐదు బిలాలు ఉన్నాయి. 1669లో సంభవించిన భారీ విస్ఫోటం కారణంగా 20 వేల మంది మృతి చెందినట్లు నివేదికలు చెబుతున్నాయి



ఈ అగ్నిపర్వతం యునెస్కో వారసత్వ జాబితాలో చోటుదక్కించుకోవడం విశేషం. 2013లోనే దీన్ని ఈ జాబితాలో చేర్చారు

# ఉక్రెయిన్‌పై 75 డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా

ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకు పడింది. ఏకంగా 75 డ్రోన్లు ప్రయోగించింది. దేశ రాజధాని 'కీవ్‌లో ప్రధాన లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు శనివారం ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకోలా ఒలేషచుక్ తెలిపారు. మొత్తం 75 ఆత్మాహుతి డ్రోన్లలో 71 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసినట్లు చెప్పారు. కీవ్ తోపాటు సుమీ, ద్నిప్రోపెట్రోవ్స్, జపోరిజియా, మైకోలైవ్ తదితర ప్రాంతాల పైనా రష్యా సేనలు డ్రోన్ దాడులు జరిపాయన్నారు.

కీవ్‌పైకి ప్రయోగించిన 60కిపైగా డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చేసినట్లు నగర పాలనాయంత్రాంగం తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 10 వరకు ఈ డ్రోన్లు వెల్లువెత్తినట్లు అధికారులు చెప్పారు. ఫలితంగా 77 నివాస భవనాలు, 120 కార్యాలయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. దాదాపు 200 భవనాలు, 77 నివాస భవనాలు, దాడి కారణంగా విద్యుత్ సరఫరా లేకుండా పోయిందని ఉక్రెయిన్ ఇంధన మంత్రిత్వ శాఖ తెలిపింది.

డ్రోన్ల ద్వారా కీవ్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదేనని పేర్కొన్నారు. ఈ దాడుల్లో దాదాపు ఐదుగురు పౌరులు గాయపడినట్లు కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో చెప్పారు. బాధితుల్లో 11 ఏళ్ల బాలికతో సహా ఐదుగురు గాయపడ్డారని తెలిపారు. 1932- 33లో ఉక్రెయిన్లో



లక్షలాది మంది మరణానికి కారణమైన కరవు విషాదాన్ని గుర్తుచేసుకునే 'హొలోదోమోర్ సంస్మరణ దినం' రోజునే ఈ దాడి జరిగింది. 'మన సైనికులు చాలావరకు డ్రోన్లను కూల్చివేశారు. కానీ, కొన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి' అని అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. గగనతల రక్షణను మరింత పటిష్ఠం చేసి, మరిన్ని లక్ష్యాలను నేలకూల్చుతామని చెప్పారు. అంతకుముందు రష్యా ఆక్రమిత క్రిమియా ద్వీపకల్పంపై ఉక్రెయిన్ సైతం డ్రోన్లతో దాడి చేసింది. గత 21 నెలల్లో ఉక్రెయిన్ చేపట్టిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇదొకటని మాస్కో తెలిపింది.

# నిజ్జర్ కేసులో కెనడాపై భారత్ ఆగ్రహం




ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ కేసు విషయంలో కెనడా తీరుపై భారత దౌత్యవేత్త సంజయ్ కుమార్ వర్మ ఫైర్ అయ్యారు. దర్యాప్తు కొలిక్కిరాకముందే భారత్‌ను దోషిని చేశారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఓ మీడియా ఛానల్కు ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ సందర్భంగా ట్రూడో చేసిన ఆరోపణలు గురించి ప్రశ్నించగా.. 'ఇక్కడ కొన్ని విషయాలను గమనించాలి. హత్యకేసులో దర్యాప్తు ఒక కొలిక్కి రాకముందే భారత్‌ను దోషిగా నిర్ధారణ చేశారు. ఇదేనా చట్ట పాలనా..?' అని సంజయ్ కుమార్ వర్మ అన్నారు. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని ఇప్పటికే తాము పలుమార్లు కెనడాను అడిగామని గుర్తు చేశారు. వాటిని పరిశీలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

ఇదివరకు కూడా సంజయ్ వర్మ కెనడా ఉన్నతాధికారులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూన్లో నిజ్జర్ హత్య తర్వాత కెనడా పోలీసులు చేపట్టిన దర్యాప్తును ప్రభావితం చేసేలా ఆ దేశ అత్యున్నత స్థాయిలో అధికారులు బహిరంగ ప్రకటనలు చేశారని ఆరోపించారు. 'కేసు దర్యాప్తు మొత్తాన్ని తారుమారు చేశారు. ఈ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారుల నుంచి సూచనలు జారీ అయ్యాయి' అని ఘాటుగా స్పందించారు.

# చైనాలో పేరుగుతున్న ఇన్‌ఫ్లుయెంజా కేసులు



చైనాలో పెరుగుతున్న ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా కేసులతో పాటు, శ్వాసకోశ వ్యాధుల సమూహాల నుండి భారతదేశానికి ముప్పు తక్కువగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది కాకుండా, దీని కారణంగా తలెత్తే ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఆ దేశం నుంచి వచ్చిన కరోనా మహమ్మారి సృష్టించిన విలయాన్ని మరిచిపోతున్న తరుణంలో, ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్న సమయంలో మరో వైరస్ ఆ దేశాన్ని అతలాకుతలం చేయడం ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురి చేస్తోంది. చైనాలో అంతుచిక్కని న్యుమోనియా కేసులు రోజురోజుకు పెరుగుతుండటంతో భారత్ అప్రమత్తమైంది.

అయితే ఈ న్యుమోనియా కేసుల వల్ల భారతీయులకు తక్కువ ప్రమాదం ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అయినా ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, గత కొన్ని వారాలుగా చైనాలో శ్వాసకోశ సమస్యల కేసులు పెరుగుతున్నట్లు గుర్తించామని పేర్కొంది.

మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ చైనాలో న్యుమోనియా కేసులపై ఆందోళన వ్యక్తం చేసింది. కేసులకు సంబంధించిన సమాచారం అందించాలని ఆ దేశాన్ని కోరింది. అలాగే వ్యాప్తి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని చైనా అధికారులను కోరింది.

# భారత్ సంతతి బాలుడికి యోగాలో బంగారు పతకం

స్వీడన్‌లో జరిగిన యూరోపియన్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో ఇంగ్లండ్‌కు చెందిన 13 ఏళ్ల భారతీయ సంతతికి చెందిన యోగా చిచ్చర పిడుగు ఈశ్వర్ శర్మ బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. కెంట్‌లోని సెవెనోక్స్‌కు చెందిన ఈశ్వర్ శర్మ, తన తండ్రి రోజూ ప్రాక్టీస్ చేయడం చూసి తాను కూడా మూడు సంవత్సరాల వయస్సులో యోగా ప్రారంభించాడు. తరువాతి కాలంలో అనేక ప్రపంచ యోగా చాంపియన్‌షిప్‌లను గెలుచుకున్నాడు.

గత వారం, అతను మాల్మో స్వీడిష్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్, ఇంటర్నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ కలిసి నిర్వహించిన యూరోపియన్ పోటీల్లో బాలుర 12-14 వయస్సు విభాగంలో యూరప్ కప్ 2023ని కైవసం చేసుకున్నాడు.



కరోనావైరస్ లాక్‌డౌన్ సమయంలో 14 దేశాలలో పిల్లలకు రోజువారీ యోగా తరగతులకు నాయకత్వం వహించిన శర్మను అప్పటి బ్రిటిష్ ప్రధాని బోరిస్ జాన్సన్ సత్కరించారు. లాక్‌డౌన్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది పిల్లలకు యోగా ఆనందాన్ని అందించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు యోగాలో రాణించేందుకు మీరు ఎలా సహాయం చేశారో చెప్పేందుకు మాటలు చాలవని జూన్ 2021లో శర్మకు రాసిన వ్యక్తిగత లేఖలో జాన్సన్ చెప్పారు. అతను యోగాకు చేసిన కృషికి హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో ఐదు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు, బ్రిటిష్ సిటిజన్ యూత్ అవార్డును గెలుచుకున్నాడు.




# కరాచీలో భారీ అగ్నిప్రమాదం.. 11 మంది సజీవదహనం

పాకిస్థాన్‌లోని కరాచీలో ఉన్న రషీద్ మిన్హాస్ రోడ్‌లో ఉన్న ఆర్జే మాల్‌లో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 11మంది సజీవదహనం అయ్యారు. ఈ మృతదేహాలను ఆసుపత్రులకు తరలించినట్లు కరాచీలోని స్థానిక ఆసుపత్రుల అధికారులు, పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదికను కరాచీ ముఖ్యమంత్రికి సమర్పించారు. అగ్నిప్రమాదం తర్వాత మాల్ నుండి 22 మందిని రక్షించి జిన్నా పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ సెంటర్‌కి తరలించారని, వారిలో ఒకరు మార్గమధ్యంలో మరణించారని జిల్లా డిప్యూటీ కమిషనర్ అల్తాఫ్ షేక్ తెలిపారు. దీనిపై డీసీ మాట్లాడుతూ భవనాన్ని నాలుగో అంతస్థు వరకు ఖాళీ చేయగా, ఐదు, ఆరో అంతస్తులను ఖాళీ చేసే పనులు కొనసాగుతున్నాయన్నారు. శనివారం ఉదయం 6:30 గంటలకు సమయంలో తమకు సమాచారం అందిందని, ఆ తర్వాత వారు 8 ఫైర్ టెండర్లు, రెండు స్నార్కెల్స్, రెండు బౌజర్లను సంఘటనా స్థలానికి పంపించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు అగ్నిమాపక, రెస్క్యూ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మాల్‌లో షాపింగ్ సెంటర్స్, కాల్ సెంటర్స్ ఉన్నాయి. భారీ ఎత్తున అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని అదుపులోకి తీసుకొచ్చింది. ఈ షాపింగ్ మాల్‌కి వచ్చే రూట్‌ని క్లియర్ చేశారు. ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. సింధ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి మక్బూల్ బకర్ ఈ ఘటనపై ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని చెప్పారు. గత వారమే కొంత మంది ఎక్స్‌పర్ట్‌లో కరాచీలోని పలు బిల్డింగ్‌లని పరిశీలించారు. వీటిలో 90% మేర బిల్డింగ్‌లలో భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని తేల్చారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సరైన ఎగ్జిట్ కూడా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లోగా ఈ ప్రమాదం జరిగింది.

# బహ్రెయిన్‌లో ఘోర ప్రమాదం

## ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మృతి

వాడి అల్ సెయిల్ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఓ బహ్రెయిన్ కుటుంబం ముగ్గురు పిల్లలను కోల్పోయింది. హృదయ విదారకమైన సంఘటనలో 12 ఏళ్ల బాలిక, ఆమె ఆరేళ్ల సోదరి మరియు వారి ఐదేళ్ల సోదరుడు ప్రాణాలు కోల్పోయారు. అయితే, అధికారులు వేగంగా స్పందించి వారి మరో ముగ్గురు తోబుట్టువులను విజయవంతంగా రక్షించారు. అగ్నిప్రమాదానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు, దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. ఘటన జరిగిన సమయంలో పిల్లల తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. నివేదిక అందిన వెంటనే, సివిల్ డిఫెన్స్ వాహనాలు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ కార్యకలాపాలను ప్రారంభించాయి. కానీ అప్పటికే ముగ్గురు పిల్లలు శ్వాస ఆడక అపస్మారక స్థితికి చేరుకున్నారు. ఆస్పత్రికి తరలించేలోపే వారు ప్రాణాలు వదిలారు.


అరాచక జగన్ సర్కారు అంతానికి ..
.. మళ్ళీ అడుగులు మొదలవుతున్నాయి..
ఈసారి మరింత కసిగా..